Registered No. 1118

ఆంధ్రపత్రిక

విదిపత్రిక అ

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 13-5-41 మంగళవారము MADRAS, TUESDAY MAY 13, 1941 ★ No. 42

కావలెను

కర్నూలుజిల్లాబోర్డు హైస్కూళ్లయందు కమిస్ట్రీ స్యాసుఅయిన యల్. టి. టీచర్లు కావలసియున్నది. నాన్ బ్రాహ్మిన్ క్రిస్టియన్ కమ్యూనిటివారలు వుండవలయును. జీతము రు. 65-5/2-100 దరఖాస్తులు ఈ నెల 20-వ తారీకున గాని దానిలోగా గాని మా ఆఫీసుకు అందవలయును.

జిల్లాబోర్డు ఆఫీసు, కర్నూలు, తేదీ 10-5-41. } (Sd.) పి. లక్ష్మీరెడ్డి, వైస్ ప్రసిడెంటు.

దేశీయ వైద్య వేసంగిపాఠశాల

వీరాల(గుంటూరుజిల్లా)లో మే నెల 15 వ తేదీనుండి 2 నెలలు జరుగును. ప్రవేశ రుసుము రు 10/- మనియార్డరుచేయుచూ, దరఖాస్తును, మే 15 లోపల సూపరింటెండెంటుపేర పంపవలెను.

ఆపరేషను పరిశీలన, స్టెథాస్కోపుల ప్రయోగము, ఇంజక్షనుచేయుట, మూత్రపు కట్టీనివేయుట స్వయముగా విద్యార్థులచే చేయించుటకై ఒక స్వంత ఆసుపత్రిని పాఠశాల కనుబంధముగా నుంచబడును.

ప్రారంభోత్సవమును మే నెల 15 వ తేదీన గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరిగారు చేయుదురు.

ప్రా॥ డి. రంగాచార్యులు, డైరెక్టరు. డా॥ టి. జియ్యరుదాసు, సూపరింటెండెంటు

వేలం ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా అఫిషియల్ రిశీవరుకోర్టులో ఏలూరు

I. P. No. 8 of 37 and 5 of 38, 4 of 39.

పశ్చిమ గోదావరిజిల్లా కోర్టు ఫైలు I. P. No. 2 of 1941.

Between:—

ఇన్‌సాల్వెంటు:—శ్రీ రాజా బొమ్మదేవర నాగన్ననాయుడు బహద్దర్ జమీందారుగారు.

and

క్రెడిటర్లు:—శ్రీ రాజాసాహెబు of బొబ్బిలి వగైరా.

వేలం వాయిదా ది 14-వ జూన్ 1941-వ సం॥రం

ఈదినమున షెడ్యూలుదాఖలా ఇన్‌సాల్వెంటుతాలూకు స్థిరాస్తులు, భూములు, కమతములు, లంకలు, పాటిస్థలములు, యిండ్లు వగయిరాలు ది 14-6-41 తేదీ పగలు 11 గంటలు లగాయతు మావలన ఏలూరులో ఈకోర్టులో వేలం వేయబడును. గాన, కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. మిగతా వివరములు మా ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

స్థిరాస్తి షెడ్యూలు

కృష్ణాజిల్లా బెజవాడతాలూకా తోట్లవల్లూరుగ్రామంతాలూకు స్వంత కమతం పల్లపుభూముల వివరం:—

I. రీసర్వే నెం. 287/A యం. 36.21 సెంట్లు సర్కారుపాట రు 19,500 లు.

II. రీసర్వే నెం. 287/G యం. 0.72 సెంట్లు సర్కారుపాట రు. 500.

III. రీసర్వే నెం. 289 లో యం. 35.62 ట్లు సర్కారుపాట రు 18,300 లు.

డిటో గ్రామంతాలూకు కృష్ణలంకలు, రివరు బెడ్డులంకలు వివరం:—

(1) బూరుగుదిబ్బ యం 60.0 లు సర్కారుపాట రు. 11,000.
(2) బూరుగదిబ్బగాడి యం 5.0 లు సర్కారుపాట రు. 200.
(3) కాలిందిబ్బ, కశిందిబ్బ లంక యం. 74.84 ట్లు సర్కారుపాట రు. 9,500.
(4) కాలిందిబ్బ, కశిందిబ్బలంక యం. 43.23 ట్లు సర్కారుపాట రు. 5,000.
(5) కాలిందిబ్బ, కశిందిబ్బ, నక్కదిబ్బలంక యం. 57.01 ట్లు సర్కారుపాట రు. 6,500
(6) కాలిందిబ్బ పచ్చిక యం 25.0 లు సర్కారుపాట రు. 4,000.
(7) కాలిందిబ్బ పచ్చికక్రింద, క్రొత్తపచ్చిక యం 16.06 ట్లు సర్కారుపాట రు. 1,500.
(8) కాలిందిబ్బ పచ్చిక యం 3.87 ట్లు సర్కారుపాట రు. 400
(9) కాలిందిబ్బ పచ్చిక యం 26.37 ట్లు సర్కారుపాట రు. 2,500.
(10) కాలిందిబ్బ, కశింధలదిబ్బలంక యం 11.0 లు సర్కారుపాట రు. 1,500.
(11) కాలిందిబ్బ, కందలదిబ్బ పచ్చిక యం 22.0 లు సర్కారుపాట రు. 2,500.
(12) వల్లూరుపాలెం రివరు బెడ్డులంక యం 6.50 ట్లు సర్కారుపాట రు. 700.
(13) వల్లూరు మూలపల్లి వద్దనున్న రివరు బెడ్డులంక యం. 13.0 సర్కారుపాట రు. 1,500.

వెరసి యం 360.88 ట్లు.

డిటో గ్రామంలోని నివేశనస్థలముల వివరము

I. పాత బందెలదొడ్డి స్థలమునకు హద్దులు:—

తూర్పు:—ఆకుల రామస్వామితాలూకు గోడ, యిల్లు. దక్షిణం:—వీరంకి పిచ్చెన్న తాలూకు ఖాళీస్థలం. పడమర:—కురాల గురునాథం, వీరంకి కృష్ణమ్మతాలూకు గోడ హద్దు. ఉత్తరం:—పువ్వుల నాగరత్నం పల్లీకుగల్లీ. ఈ హద్దులకు మధ్య సుమారు చ॥ గ॥ 300 లు సర్కారుపాట రు. 100.

II. డిటో గ్రామంతాలూకు చిగురుపాటివారిబజారులో తూర్పువైపు స్థలమునకు హద్దులు:—

తూర్పు:—వోమరవల్లి శరభలింగంతాలూకు యింటిగోడ హద్దు. దక్షిణం:—రాజవీధి. పడమర:—పల్లీకుసందు. ఉత్తరం:—గన్నె యెర్రెయ్యతాలూకు స్థలం. ఈ హద్దులమధ్య సుమారు చ॥ గ॥ 300 లు నివేశనస్థలము సర్కారుపాట రు. 120.

III. డిటో గ్రామంలోని గానుగులబజారులోని స్థలమునకు హద్దులు:—

తూర్పు:—రాజవీధి. దక్షిణం:—యూనియన్ స్థలం. పడమర:—పల్లీకు వీధి. ఉత్తరం:—రాములవారి గుడిస్థలం హద్దు. ఈ హద్దులమధ్య సుమారు చ॥ గ॥ 80 లు సర్కారుపాట రు. 20.

IV. డిటో గ్రామంలో యీస్టుబ్యాంకు కెనాల్‌కు ఆనుకునియున్నస్థలమునకు హద్దులు:—

తూర్పు:—పల్లీకుబజారు. దక్షిణం:—పల్లీకుసందు. పడమర:—యూనియన్ వారి స్థలం. ఉత్తరం:—జంపన అంజాయితాలూకు స్థలం చ॥ గ॥ 70 లు సర్కారుపాట రు. 12.

(1) 87-వ నెంబరుగా డిమార్కేటుకాబడిన నార్తు వల్లూరుగ్రామం సుమారు యం. 824.92 ట్లు "శేరీగ్రామం", సర్కారుపాట రు. 25,000.

(2) డిటో గ్రామంలో యిన్‌సాల్వెంటు తాలూకు యం 18.0 లు విస్తీర్ణంగల "ఖోట" అందులోని భవంతులు, యావద్వాశిష్టమయిన సామానులు సహా సర్కారుపాట రు. 25,000.

(3) ఏలూరుతాలూకా "మలకచెర్ల" గ్రామంతాలూకు పల్లం సుమారు యం. 108.17 ట్లు మెరక సుమారు యం. 698.85 ట్లు వెరసి యం. 807.02 ట్లు సర్కారుపాట రు. 15,000.

(4) "సింధ్రాబాదు" బస్తీలో సోమసుందరంబజారులో నాగన్ననాయుడు దేవిడీ అనే పేరుగల ప్రదేశము, అందులోని యిండ్లు, సర్కారుపాట రు. 10,000.

(5) "మద్రాసు" రాయపేటలో "Wood Ford" అనే పేరుగల పీటర్సు రోడ్డులోని "బంగాళా", "మేడ", "కాంపౌండు" నానావిధ ఫలవృక్షములు సర్కారుపాట రు. 15,000.

N.B.:—సదరు యావదాస్తులపైన ఉన్నటువంటి మనోవర్తి హామీలకు లోబడి వేలం వేయబడును.

ఏలూరు, 9—5—41. } (Sd.) పాకల రామారావు, అఫిషియల్ రిశీవరు, పశ్చిమ గోదావరిజిల్లా.

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారంతులము 1-కి రు. 2/-

ఎవరైనా నరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చావ్లాగారు పఠాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్సిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 18. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది.

AMERICAN TRADING CO., (A. P. M.) JULLUNDUR CITY.

బదరీనాథ యాత్ర

రామమోహన శ్రీ బాలసంజీవ బదరీనాథ యాత్ర స్పెషల్ ట్రెయిను యాత్రీకులు 10-వ తేదిన బదరీనాథను సురక్షితముగాచేరి శ్రీ బదరీనారాయణ (జ్యోతి) విశాలదర్శన భాగ్యమును వైశాఖ శు 1 సోమవారమునందు పొందిరి.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొదలగువాటినివాగించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తు॥డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0.

పి. శి. ఏ. అండు కంపెని, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 2

అమ్మకానికి పుస్తకములు

శతకమంజరి ప్రాచీన తెలుగు శతకముల వెల రూ. 1-0-0. భక్తిసంపుటము. ప్రాచీనశతకముల క్రోడీకరణము.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

ప్రకటన

నర్సరావుపేట మున్సిపల్ పరిహద్దులలోనున్న మున్సిపల్ పల్లికు బండ్లదొడ్లలోను, బస్సుస్టాండులోను 1-6-41 వ తేది నుండి 31-3-42 వ తేదివరకు ఫీజు వసూలు చేసుకొను హక్కును నర్సరావుపేట మునిసిపలు ఆఫీసులో కమీషనరుగారివలన 20 5-41 వ తేది మంగళవారం వుదయం 8 గంటలకు బహిరంగముగా వేలం చేయబడునని ఎల్లరకు తెలియపరచనదమైనది. యేలం మరత్తులకు 17-5-41 వ తేది గల గుంటూరు జిల్లా యెక్స్ట్రాడ్రి నరి గజెట్టును చూడవచ్చును.

నర్సరావుపేట మున్సిపాలిటి ది 12-5-41 } కె. కృష్ణమాచార్లు, కమీషనరు.

గవర్నమెంటులో రిజిస్టరైనది.

రు. 550/- బహుమతి

సంతానసనిరోధము

సంతానసనిరోధమున కిది అమోఘమైన మందు. మందు వాడుట నిలిపివేసిన, మీకు పిల్లలు పుట్టుదురు. నెలలో రెండు మూడు దినములు ఈ మందు వాడవలసియుండును. సంవత్సరమునకు వినియోగపడుమందు ఖరీదు రు 2/-; అసలే పుట్టకుండా చేయునట్టి శాశ్వత మందు ఖరీదు రు 2/- ఇది ఆరోగ్యమునకు హాని కలుగజేయదు.

నిగ్రహమాత్ర

సాయంకాలము ఒకమాత్ర సేవించిన చిరకాల సౌఖ్యముండును. వీర్యవృద్ధికి తోడ్పడును. ఇంద్రియనిగ్రహశక్తి వెంటనే ఏర్పడును. ఒకసారి వాడిన దీని అద్భుతగుణమును మీరు మరువరు. 16 మాత్రల ఖరీదు రు. 1/-

నెరసిన వెంట్రుకలు

రంగులను వాడవద్దు! మా నూనె వాడి, 60 సంవత్సరములవరకు నల్లగా నుండు వెంట్రుకలను పొందుడు. కొంచెము నెరసిన రు 2/- సీసాను ఎక్కువ నెరసిన రు 3/8/- సీసాను, ఇంచుమించు అంతా నెరసిన రు 5/- సీసా కొనుడు. గుణము లేకుండిన చెట్టింపు ఖరీదు వాపసు చేయబడును.

SHRI ARYA AUSHDHALAYA, No. 300, P. O. KATRISARAI (GAYA.)

ఏలం నోటీసు

మహబూబ్‌నగర్ తాలూకా (హైదరాబాదు డొమినియన్సు) బాడేపల్లి (జాడ్చర్లవద్ద) లో సర్వే నెం. 256 ఆవరణలో నిర్మింపబడిన ఒక రైస్‌మిల్లు, ఒక ఆయిల్ మిల్లు వాటిని నడుపుటకు ఒకహార్టుబల్ స్టీం ఇంజనున్నూ, రెండుషెల్లర్లు, మూడుహల్లర్లు ఒక డికార్టికేటర్, ఫిల్టర్ పంపులు ఆయిల్ ఎక్స్‌పెల్లర్, తో, ప్లాంటు, మెషినరీ మరియు పరికరములున్నూ సర్వే నెం. 256 ఆవరణ, అందులో నిర్మింపబడినభవనమువగైరా యావత్తు సదరు స్థలమువద్ద ది 1941 సం॥ మే 16 వ తేదీసరియైన 1350 ఫసలీ తీర్ 11వ తారీఖున బహిరంగముగ ఏలముచేయబడును. యీపై ఆస్తులు ఇప్రైక్ నరసింహులుగంగా రాఘవులు ఫరమునకు చెందివున్నవి. యీకంపెనీ భాగస్వాములగు ఇప్రైక్ నరసింహులు, గంగారాఘవులు, కొత్తూరు శాయన్నగారలచే సదరు ఆస్తులు సికింద్రాబాదు సబ్ రిజిస్ట్రారుఆఫీసులో ది 1940 సం॥ ఆగస్టు 19 వ తేదీన, రిజిస్టర్డు సీరియల్ నెం. 680 ఆఫ్ 1940 గా రిజిస్టరు చేయబడిన డాక్యుమెంటు ప్రకారమున్నూ, మరియు 1849 వ ఫసలీ 20 వ మెహర్, తేదీ-కలిగి హైదరాబాదు రిజిస్ట్రార్ ఆఫీసునందు సీరియల్ నెం. 3077 గా 1349 వ ఫసలీ 23 వ మెహర్, తేదీ రిజిష్టరు చేయబడిన ట్రస్టుడీడ్ ప్రకారమున్నూ నియమింపబడిన ట్రస్టీలగు (1) బెజవాడ కాపురస్తుడు దేసు వీరభద్రయ్య (2) సికింద్రాబాదు కాపురస్తుడు దుండిగల్ల జగదీశ్వరయ్య (3) సికింద్రాబాదు కాపురస్తుడు తేలుకుంట కాశయ్య (4) బెజవాడ కాపురస్తుడు రావుసాహెబ్ ఆలపాటి కుటుంబరావు గార్లకు ట్రాన్సఫరుచేసి, యివ్వబడియున్నవి. సదరు చెప్పినపత్రములు దిగువ సంతకము చేసినవారి ఆఫీసులో, ఆఫీసుపని చేయుకాలమున, పరీక్షించుకొనవచ్చును. (జంపెడ్ హాల్ వెనుక, మార్కెట్ వీధి, సికింద్రాబాదు.)

అమ్మకము ఉదయం 9 గంటలకు ప్రారంభమగును. రూ. 20,000/-లకు తక్కువ (బ్రిటిష్ గవర్నమెంటు కరెన్సీ) పాట తీసుకొనబడదు. యీ అమ్మకపు మరతుల మిగతా వివరములకు యీ క్రింద సంతకముదారునకు వ్రాసి తెలిసికొనుడు.

యన్. యస్. రాఘవన్,
బి. ఎ. యల్. యల్. బి.
ట్రస్టీలతరఫు వకీలు.

యశస్సు సంపాదించునంతటి జీవితము చెడిపోవునంతటి స్థితివరకూ వచ్చెను



జబ్బుగా నున్నప్పుడు, తేర్పడ కాలమునందు, ఎల్లప్పుడు అలసట చెందిన, మనశ్శాంతి లేక పోయిన

హార్లిక్స్ సేవించుడు

మిమ్మలను "ఉదయాది అశక్తత" నుండి రక్షించును. మీరు సుఖనిద్రి చెందెదరు, ఉత్సాహముతో లేచెదరు, కోల్పోయిన చైతన్యమును త్వరలో సంపాదింతురు

ఆరూఢ ప్రశ్నోత్తరములు

—: ప్రశంస :—

గౌరవనీయులైన మధ్యపరగణాల మంత్రిగారు 1934

"కొన్ని నా ముఖ్యప్రశ్నలకు జవాబులు పంపియున్నారు. అవి సరిగ్గా యున్నవి."

మీ భవిష్యత్తును గురించి 5 ప్రశ్నలను వ్రాసి జాతకచక్రముతోగాని ప్రశ్నవ్రాయు కాలముతోగాని పంపుడు. నెంటనే శాస్త్రసమ్మతమైన, సరియైన, సంతృప్తికరమైన, యథార్థమైన జవాబులను వ్రాసి పంపగలము.

ఉచితము

జవాబులతో పాటు వృషసంవత్సరమునకు మీ ధనము, ఆరోగ్యము, కుటుంబము, వ్యాపారము, సంతానము, లాభనష్టములు తెలుపు గోచారఫలములు ఉచితముగా పంపబడును. ఛార్జీ రు. 1-4-0, వి. పి. పోస్టేజి 0-6-0 ప్రత్యేకము.

ప్రొఫెసరు సేఖరుగారు,
ది గ్రేటు మెస్మరిస్టు, వేపేరి, మద్రాసు.

ఆంధ్రదేశ వార్తలు

—(**)—

జొన్నపాడు

గుడివాడ, మే 11:—

జొన్నపాడు యువజన సంఘంయొక్క యెన్నికలు జరుపబడెను. మల్లి రెడిమన్మథా రెడ్డిగారు అధ్యక్షుడుగను కొండపల్లి మాధవ దాసుగారు కార్యదర్శిగను యెన్నకోబడిరి. ఈ యువజనసంఘం ఆగ్వర్యముక్రింద వయోజన విద్యాశిబిరము నొకటి సాగింపబడుచున్నది. (స్వ. వి.)

బరంపురం

మే 10:—

గతదినము బ్యారక్సులో సాయంత్రము 6 గంటలకు మహమ్మదీయ ప్రవక్త దినోత్సవము జరుపబడెను. మాజీ కలకత్తా మేయరు అయిన మిస్టరు అబ్దుల్‌రహిమాన్ సిద్దికి గారు ఉపన్యసించిరి. (స్వ. వి.)

తుని

మే 10:—బాలబాలికా విద్యార్థుల తల్లి దండ్రుల ప్రథమ సమావేశము నిన్నటిరోజున పాయకరావుపేట బోర్డు స్కూల్ నందు, జయప్రదముగా జరుపబడెను. సభకు, తుని సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి కె. లక్ష్మీనరసమ్మ బి. యో. ఎల్. టి. గారు అధ్యక్షత వహించిరి. విద్యార్థులు కృష్ణలీల నాటకములోని, కొన్నిదృశ్యములు ప్రదర్శించిరి. (స్వ. వి.)

ఆదవాని

మే 10:—ఈనెలాఖరులోగా ఆదవాని, ఆలూరు, తాలూకాలలో నాల్గు గ్రామాదులయందు రాట్నపారిశ్రామిక సంఘములను స్థాపించుటకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుత కం. ల. సోమయాజులు గారు తీవ్రప్రచారము చేయుచున్నారు.

రాట్నపారిశ్రామిక సంఘముల ప్రారంభోత్సవమునకుగాను శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారిని, కొండిపర్తి పున్నయ్య (బందరు) గారిని ఆహ్వానింపనైయున్నారు. (స్వ. వి.)

ధర్మవరము

మే 10:-ఇదివరకే క్రొత్తగా ట్రాన్స్ఫరు చేయబడియున్న శ్రీమాన్ డి. రాజగోపాచార్యులుగారు డిప్యూటి ఇన్స్పెక్టరు చార్జి తీసికొనుటకై వేడిచటికి వచ్చిరి. వీరు కీర్తిశేషులగుఆంధ్రనాటక పితామహ బిరుదాంకితులగు ధర్మవరము కృష్ణమాచార్యులవారి సోదరపుత్రులు వీరి స్థానమున నుండిన శ్రీకామయ్యపంతులుగారు కర్నూలు జిల్లా నందికొట్కూరికి మార్చబడిరి. ఇచట సిరస్తదారు గానుండిన శ్రీచంద్రశేఖరఅయ్యగారు పెనుగొండకు మార్పుచేయబడి వారి స్థానమున శ్రీశామ్యూలుగారు (హరిజన క్రైస్తవుడు) నియమింపబడి పనిలోచేరి, యున్నారు. (స్వ. వి.)

శ్రీకాకుళం

మే 10:—రంగూన్‌నుండి యీ మధ్యనే గొట్టగ్రామం తిరిగివచ్చిన హరిజనుడు గైడి అప్పడు అనువాని యింట్లో 800 రూపాయి నోట్లు 100 రూపాయలు. 5 తులములు బంగారము బట్టలు మొదలైనవి రంగూన్ పెట్టెతో సహా ఎవరో ప్రక్కనున్న వంశధారనదిలోనికి గొంపోయి పెట్టెలోని సామానులు తీసుకొని పెట్టెని యిసుకలో పాతిపెట్టిరి. దొంగలు యెవరో తెలియదు. గాని పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు. ఈ సందర్భమున వంగపల్లి తవిటన్న కొత్తపల్లి తవిటయ్య అను యిద్దరను అరెస్టుచేసిరి. వారిని బెయిలుపైని విడిచిపెట్టిరి.

శ్రీకాకుళం సబుకలక్టరు శ్రీ యస్. ఎ. అయ్యంగార్ ఐ. సి. యస్. గారికి బదులుగావచ్చిన (కాపి దొరగారు) నిన్నను చార్జీ తీసుకొనిరి. వీరు రేపటినుండి జమాబందీ చూతురు. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

మే 7:—

ది 6-5-41 ఉదయము శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనమందు తాలూకా హిందీ ప్రచారకమండలి వార్షికోత్సవము జరిగెను. ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారకమండలి కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారు అధ్యక్షత వహించిరి.

హిందీ ప్రేమిమండలి ప్రథమ వార్షికోత్సవము ది 6-5-41 సాయంత్రము యం. యల్. సి. యం. రీడింగురూములో జరిగెను. సభ్యులకు అల్పాహారవిందు జరిగెను. శ్రీ ప్రొఫెసర్ లకోరాగారు అధ్యక్షత వహించిరి. స్వాగతగీతం ఐనతరువాత కార్యదర్శి నివేదిక చదివి వినిపించిరి. ప్రొఫెసర్ లకోరాగారికి రాంచీ బదలీ అయినందున వారికి కీర్తిపత్రము సమర్పింపబడెను. (స్వ. వి)

* * *

శ్రీ రాజమహేంద్రవరము తాలూకా ఈపాధ్యాయసంఘ ప్రథమ సమావేశము 3-5-41 తేదీ శనివారము తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి అయిన మహారాజ

నెల్లూరు గోరక్షణ సంఘ వార్షికోత్సవము

ఛేర్మెనుగారు నూతన గోశాలలకు శంకుస్థాపన మొనర్చుట

నెల్లూరు, మే 11:—

తే 10-5-41 ది సాయంకాలము స్టోన్ హౌసుపేటకు జెందిన ఉదయగిరి వారితోటలోని సంఘావరణమున నెల్లూరు మండల గోరక్షణసంఘ ప్రథమ, ద్వితీయ వార్షికోత్సవము మండలవైశ్య ప్రముఖులగు శ్రీయుత కాకుమాని వీరబ్రహ్మయ్య శ్రేష్ఠిగారి యాజమాన్యమున జయప్రదముగ జరుపబడెను.

గోపూజానంతరం మంగళవాద్యములు చెలరేగ పురపాలకసంఘ తాత్కాలికాధ్యక్షులగు శ్రీ సంకు వెంగల్వరాయ శ్రేష్ఠిగారు నూతన గోశాలలకు శంకుస్థాపన గావించిరి.

పిదప సంఘ ఉపాధ్యక్షులగు రావు సాహెబు చుంచూరు సుబ్బయ్యశ్రేష్ఠిగారి యాజమాన్యమున సంఘసభ్యుల సమావేశము జరుపబడెను. సంఘ ప్రధానకార్యదర్శియగు శ్రీ సుబ్బం వేంకటసుబ్బరామయ్య ఎం. ఏ గారు ప్రతిపాదించిన వార్షికనివేదిక అంగీకరింపబడినది. పిమ్మట శ్రీ కాకుమాని వీరబ్రహ్మయ్యశ్రేష్ఠిగారి యాజమాన్యమున మహాజనసభ ప్రారంభమయ్యెను.

సంఘోన్నత్యమును గూర్చియు, గోరక్షణ సంఘ తత్త్వప్రచారావశ్యకములను గూర్చి శ్రీ ఇంగర శ్రీ కృష్ణయ్యపంతులు బి. ఏ. బి. యల్. నాళం లక్ష్మీనృసింహంశ్రేష్ఠి, వేగూరు వెంకటప్పయ్య (మునిసిపల్ కౌన్సిలర్) చుంచూరు కన్నయ్యశ్రేష్ఠి, కేసరి సుందరరామశర్మ, ఢిల్లీవాస్తవ్యులగుఆనంత్ గారు మొదలగువారు గంభీరోపన్యాసముల గావించిరి.

కోడూరులో గంగమ్మ జాతర

పార్టీలు ఏర్పడడంవల్ల విగ్రహం దొంగలింపబడుట

కోడూరు, మే 8:—

కడపజిల్లా కోడూరు గ్రామంలో గంగమ్మ జాతర విషయమై రెండుపార్టీలు ఏర్పడినవి. అధికసంఖ్యాకులు ఈ సంవత్సరం ఈ జాతర అక్కరలేదని ఒకపార్టీగ ఏర్పడిరి. ఏమైనను సరే జాతర జరుపవలెనని పట్టుబట్టిన అల్పసంఖ్యాకులు మరియొకపార్టిగ ఏర్పడిరి. అల్పసంఖ్యాకులపార్టీవారు 7 వ తేదిన పోలీసువారి సహాయంతో గంగమ్మను నెలకొల్పిరి. 8 వ తేది మధ్యాహ్నం గడిచేరచి చూచుసరికి విగ్రహం లేకుండెను. పోలీసు కాపలయున్నను విగ్రహం మాయమైపోయింది. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది. (ఒ. వి)

తిరుచూరు ప్రదర్శనంలో ఆంధ్రులవ్యాయామ ప్రదర్శనం

తిరుచూరు, మే 8:—

తిరుచూరులో ఇటీవల జరిగినఅఖిలభారత స్వదేశీ ప్రదర్శనమున ఆంధ్రభీమ ప్రొఫెసరు కొల్లిరంగదాసు చౌదరిగారు వారిశిష్యులు వ్యాయామ సింహ దంతమూడి రాజగోపాల రావుగారు ఈ వారంలో ప్రత్యేకముగ నిర్మింపబడిన స్టేడియంలో తమ బలప్రదర్శనములు జరిపిరి. వీరికి సువర్ణపతకము లివ్వబడెను. మధురలో జరుగనున్న అఖిలభారతస్వదేశి ప్రదర్శనమునందు కూడ పాల్గొనెదరు. (ఒ. వి.)

గుడివాడలో శంకరజయంతి

గుడివాడ, మే 11:—

గుడివాడయందున్న ప్రణవాశ్రమమునందు 15 దినములనుండి శ్రీ శంకరజయంతి అతివైభవముగ స్వామి ప్రణవానందజీగారి ఆధ్వర్యముక్రింద జరుపబడుచున్నది. దైనిక వేదాంతోపన్యాసములతోపాటు ఆంధ్రదేశమంతటా ప్రఖ్యాతివహించిన గాయకులైన శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యగారు, హరణాసి బ్రహ్మయ్య ఘంటయ్య సోదరులు కొవ్విసత్యనారాయణ, సుసర్ల గంగాధరశాస్త్రి, లక్ష్మీనరసింహశాస్త్రి, కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారలయొక్క పాటకచేరీలు, సుప్రసిద్ధ హరిదాసులైన సంగమేశ్వరశాస్త్రి నెల్లూరి రామదాసు మొదలగువారి హరికథలు జరిగినవి.

గుడివాడ పురలధికార అనధికార ప్రముఖులేకాకుండా నూజివీడు జమీందారిణులైన వుయ్యూరు, మీర్జాపురం జమీందారిణులు శంకరజయంత్యుత్సవములకు విచ్చేసిరి. ప్రతినిత్యమూ భగవద్గీతపారాయణ వేదపారాయణ జరుపబడెను. (స్వ. వి.)

శ్రీ ఎ. పద్మనాభరెడ్డిగారిచే ప్రారంభింపబడెను. శ్రీ మహంకాళి సుబ్రహ్మణ్యంపంతులు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖాధికారి ఈ సభకు అధ్యక్షత వహించిరి. సభలో విద్యావిషయక ప్రదర్శనములు చేతిపనుల ప్రదర్శనములు జరుపబడెను.

ఆంధ్రదేశంలో సభలు ఉత్సవాలు

—(**)—

రాష్ట్రవిద్యామహాసభ 32వ సమావేశము

ఋషివాలిలో మే 15వ తేది జరుగును

రాష్ట్రవిద్య మహాసభ 32వ సమావేశము ఋషివాలీలో తిరుచినాపల్లి నేమనలుకాలేజి ప్రిన్సిపాలు ఎ. రామయ్యరుగారి యాజమాన్యమున మే 15, 16, 17 తేదులలో జరుగును.

గుడివాడమండల యువకకూటం

గుడివాడమండల యువకకూటం ఈనెల 20వ తేదిన గుడివాడలోని దివ్యజ్ఞానభవనంలో బెజవాడ కళాశాల ప్రిన్సిపాలు పుటపర్తి శ్రీనివాసాచారిగారి అధ్యక్షతను జరుగును. ఉప్పులూరి గోపాలకృష్ణమూర్తిగారు ఉపన్యసించెదరు.

పెనుకొండతాలూకా గ్రామోద్యోగుల సభ

పెనుకొండతాలూకా గ్రామోద్యోగుల సభ ఈ నెల 15వ తేదిన పెనుకొండలోని రాయలసీమ గ్రామోద్యోగుల సంఘకార్యాలయమున జరుగును.

శ్రీశైవమహాపీఠ వర్ధంతి

శ్రీ శైవమహాపీఠపు 24 వ వర్ధంతి ఉత్సవము గుంటూరులో శ్రీ చలమయ్య శ్రేష్ఠిగారి సత్రమున జూన్ 5 మొదలు 8 వ తేదీ వరకు జరుపబడునని ఆహ్వానసంఘాధ్యక్షులు ఆత్తపూరు వెంకటసుబ్బారావుగారువ్రాయుచున్నారు.

గుంటూరుతాలూకా రైతుసంఘం

పై సంఘపు ఎన్నికల సందర్భమున ఈ 25 వ తేది నామినేషనులు జరుగుననియు, జూను 4 మొదలు 7 వ తేదివరకు ఎన్నికలు జరుగుననియు 11 వ తేదిన ఫలితములు ప్రకటింపబడునని ఎన్నికోద్యోగి ప్రకటించుచున్నాడు.

ఆదవానిలో ఈతపోటీలు

ఆదవాని వెంకన్నబావి యందు ఈనెల 25 వ తేది నుండి ఈతపోటీలు శ్రీ జి. శ్రీనివాసమూర్తిగారి యాజమాన్యమున జరుగును. వెండికప్పు మెడలు బహుమతు లివ్వబడును.

యం. యస్. యం. రైల్వేపనివారల సంఘం

బిట్రగుంటలోని యం. యస్. యం. రయిల్వేపనివారల సంఘం మూడవ వార్షిక సమావేశం కాప్రేడు యం. నారాయణస్వామిగారి అధ్యక్షతను ఈనెల 25 వ తేదీ సంఘం కార్యాలయములో జరుగును.

పబ్లిక్ వ్యవసాయకూలీల సంఘం

పై సంఘం కార్యవర్గ సమావేశం నర్సాపురం తాలూకా గోరుమిల్లిలో 16 వ తేదిన జరుగును.

కాళహస్తి ద్రౌపదిగుడి బ్రహ్మోత్సవములు

శ్రీ కాళహస్తిలోని ద్రౌపది దేవాలయమున బ్రహ్మోత్సవములు జూన్ 27 మొదలు జులై 8 వ తేదివరకు జరుపబడును.

అన్నసత్రానికి విరాళాలు

ప్రజలను మోసగించి వసూలుచేసిన వానిపై కేసు

పెనుకొండ, మే 10:—

శ్రీధరణి,సీతారామయ్య (బైనేపల్లి వాస్తవ్యుడు) అను నతడు తాను అహోబిలము జేవాలయపు ఏజెంటుననియు, అన్నసత్రము కట్టించు నిమిత్తమై చందాలు వసూలు చేయుటకు పంపబడిన వాడనియు చెప్పకొనుచు, ఆంధ్రదేశమున ఇప్పటి వరకు సుమారు 6000 రూపాయలు చేసినారు. గడచిన డిసెంబరు నెలలో ఇండివిజన్ కదిరి గ్రామములో, కదిరి పోలీసు సబు ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. అనంతయ్యశెట్టిగారు సదరి సీతారామయ్యను, అనుమానముపై అరెస్టుచేసి రిమాండునందుంచిరి.

ఈ ముద్దాయి ప్రజలను మోసముచేసి, ధనమార్జించుచున్నాడని సబు ఇన్‌స్పెక్టరు గారు ముద్దాయిపై సెక్షన్ 110 సి. పి. సి. క్రింద ఛార్జిపెట్టి యీ యూరి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో కేసు దాఖలుచేసిరి. నేటికి ప్రాసిక్యూషన్ పక్షమున 8 మంది యు. డిఫెన్సు పక్షమున 4 గురును విచారించబడిరి. నేటితో విచారణ పూర్తియైనది తీర్పుకు వాయిదాపేయబడిరి. (స్వ. వి.)

తెనాలి పురపాలకసంఘ సమావేశము

జైళ్లకు వెళ్లిన సభ్యుని సభ్యత్వం పోదని రూలింగు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మే 12:—

తెనాలి పురపాలక సంఘ సమావేశము జనాబ్ అబ్దులువాసూబుసాహెబుగారి అధ్యక్షతను జరిగినది. ప్రథమమున కవున్సిలువారి పరిపాలనను గురించిన 50 ప్రశ్నలకు సమాధానమొసంగబడెను. తరువాత శ్రీ బలిజేపల్లి సీతారామశాస్త్రి (కాంగ్రెసుపార్టీ సభ్యులు) గారు ఈక్రింది ఆక్షేపణను తెలియజేసిరి. వరుసగా మూడు మీటింగులకు హాజరులేని సభ్యులు జిల్లా మునిసిపల్ ఆక్టు సెక్షన్ 50 (1) (ఐ) క్రింద వారి సభ్యత్వపుహక్కులు కోలుపోవుదురు. గనుక అట్టి సభ్యులు ప్రత్యేకించి శ్రీ నీలం రాఘవయ్యనాయుడుగారు యీ మీటింగులలోను దరిమిలానున్న మీటింగులలోను హాజరగుట ప్రస్తుత మనులలో నున్న రూల్సుకు విరుద్ధమనియు, అక్రమమనియు నేను ఆక్షేపించుచున్నానని. అంతట శ్రీ నీలం రాఘవయ్యనాయుడుగారు మాట్లాడుచు ప్రస్తుతం ప్రభుత్వంవారే అమలులోనున్న చట్టమునకు పరియస అర్థమును చెప్పలేక సభ్యులను కోర్టుల కెక్కనట్లు చేయుచున్నారనియు, లేకున్న కాంగ్రెసు జైలునకు వెళ్లినవారి సభ్యత్వములు రద్దుపరచుచున్నామని ప్రకటించెడి వారేననియు అట్టి సందర్భంలో ఈసభ్యత్వములకై లేనిపోని కలతలు పెట్టుకొనుట అసందర్భమనియు నుడివిరి. అంతట జనాబ్ అబ్దుల్ వాహాబు సాహెబుగారు వైస్ ఛైర్మన్ శ్రీ సీతారామశాస్త్రిగారి ఆక్షేపణను జిల్లా మునిసిపల్ ఆక్టుసెక్షన్ 33క్రింద (మీటింగు నోటీసులు సక్రమముగా అందజేయబడలేదను నిర్వచనము) త్రోసివైచుచు శ్రీరాఘవయ్యనాయుడుగారి సభ్యత్వము పోలేదని నిబంధించిరి. తరువాత పవర్ అండ్ లైటు కంపెనీ వారివద్ద నుండి వీధి లైటింగు తీసికొను విషయమును పోస్టుపోను జేసిరి.

దా॥ భా॥ వైశ్యసంఘసభ్యుల పుత్తూరు విహారయాత్ర

పుత్తూరు, మే 11:—

పుత్తూరు సమీపమునందు కైలాసనాథ జలపాతమునకు విహారార్థముగా మదరాసునుండి "దక్షిణ భారత వైశ్యసంఘ సభ్యులు సుమారు 90 మంది యీనెల 9 తేది రాత్రి బయలుదేరి 10 తేది వుదయము కైలాసనాథ జలపాతము చేరిరి." ఆదినము వుదయము వారు సదరు జలపాతములో స్నానములు సల్పుకొని ఫలహారానంతరము పుత్తూరు పంచాయతిబోర్డు వైసు ప్రెసిడెంటు శ్రీ కె. రాధాకృష్ణయ్యశెట్టివారి ఆహ్వానముపై పతాకోత్సవమున పాల్గొనిరి. మరునాడువుదయము అల్పాహారానంతరము బయలుదేరి నారాయణవర గ్రామమునకు విచ్చేసిరి. అచ్చట శ్రీ సి. వి. రంగంశ్రేష్ఠిగారి సహాయముతో వారి హనుమద్ గ్రంథాలయ వుచిత పఠనమందిరమున వారి మధ్యాన్న భోజనములుచేసిరి. ఆదినము సాయంత్రము అచ్చట అచ్చట "శ్రీ కల్యాణ వెంకటేశ్వస్వామి ఆలయ" శ్రీ ఆంజనేయస్వామి ఆలయము శ్రీ పారకా స్వాములవారి ఆలయములు దర్శించి సాయంత్రము 5 గంటలకు బయలుదేరి. అచ్చట నుండి మదరాసుకు సమీప మార్గముగా నాగలాపురము మీదుగా మదరాసువెళ్లిరి. (స్వ. వి.)

నీరుత్రాగబోయిన వ్రయాణికుడు బావిలోపడి మరణించుట

ఆదవాని, మే 10:—

ఆదవాని కాతాళంబస్సు కాతాళం మధ్యాహ్నం 2 గంటలకువిడిచి ఆదవాని 3½ గంటలకుచేరును. ఆబస్‌లో ప్రయాణం చేయుచున్న కొందరు ప్రయాణికులు ఎండవేడిమికి దాళలేక దాహము తీర్చుకొనుటకై ఆదవానికి 9 మైళ్ల దూరమునగల కుప్‌గల్ సమీపమున నొకబావియొద్ద బస్‌నిలపమని చెప్పిరి. నలుగురు మాత్రము బావిలోదిగి నీళ్లుత్రాగి ఒడ్డునకొచ్చిరి. తర్వాత మరొక ప్రయాణికుడు నీళ్లత్రాగుటకై బావిలో దిగెను. మెట్లు పాచిపట్టినందున కాలుజారి బావిలోపడెను. ఎవ్వరికిని ఈతరానందున వానిని బ్రతికింపజాలరైరి. నిన్న శవము తేలినది. కాలుజారి బావిలోపడెనని శవపంచాయితీజేసిరి. చనిపోయినవాడు కంప్లి గ్రామ కాపురస్థుడు వైశ్యుడు. (స్వ. వి.)

మా హైదరాబాదులేఖ

హిందు ప్రజామండలి తీర్మానాలు

—(*)—

ప్రభుత్వనిర్ణయం తెలుపబడెనని మండలి కార్యదర్శి లేఖ

రైతునాయకునిపై నిర్బంధపు టుత్తరువు

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, మే 10:—

1940 సంవత్సరం జూలై 26, 27, 28 తేదీలలో ప్రథమ హైదరాబాదు హిందూ మహాసభ సమావేశమై గావించిన తీర్మానము లన్నింటిని సభ ముగిసిన వెంటనే ప్రభుత్వము వారికి పంపితి మనియు, వాటిపై నిజాంప్రభుత్వమువారు చేసినచర్య తమకు తెలియలేదనియు, తెలుసవలసినదనియు హిందూ ప్రజామండలి కార్యదర్శిగారు నిజాంప్రభుత్వ ప్రధాన మంత్రులైన సర్ అక్బర్ హైదరీగారికి వ్రాసిరి. ముఖ్యముగ ఈ క్రింది తీర్మానాల విషయమున ప్రభుత్వ దృక్పథము మండలికి తెలుపవలెనని కూడ కోరబడినది.

విద్య

రాష్ట్రములో విద్య ఆయాప్రాంత బాలురకు వారి మాతృభాషలైన తెలుగు, మరాఠీ, కన్నడభాషలలో చెప్పవలెను.

1. ప్రయివేటు పాఠశాలల నెలకొల్పుటలో గల నిర్బంధముల తొలగింపవలెను.
2. బాలికలకు ఉరుదూనుగాని, హిందీనిగాని నిర్బంధము గావింపకూడదు.
3. నిర్బంధ ప్రారంభోచితవిద్య విద్యార్థుల మాతృభాషలద్వారా నేర్పవలెను.
4. హిందూధర్మమును గురించి విద్యార్థులకు శిక్షణ నొసంగుటను ఏర్పాటుగావింపవలెను.
5. హిందూ ధర్మవిరుద్ధములైన సంగతులేమియు పఠనీయగ్రంథములందు- అందులో ముఖ్యముగా చరిత్రగ్రంథములందుండకుండ చూచుటకై మండలికి పాఠ్యపుస్తక నిర్ణయ సంఘమునందు తగినంత ప్రాతినిధ్య ముండవలెను.

ఉద్యోగములలో ప్రాతినిధ్యము

1. ప్రభుత్వోద్యోగములలో హిందువులకు వారి జనసంఖ్యకు తగిన ప్రాతినిధ్యముండవలెను.
2. పౌరుల సౌకర్యముకొరకు సూచనలలో సూచనాభాషలలోనే ప్రభుత్వకార్యకలాపమంతయు జరుపవలెను.
3. హిందూ ముసల్మాను కొట్లాటలలో శిక్షలుపొందినవారిని, నిందితుల దేశములో శాంతిసద్భావముల నెలకొల్పుటకై విడుదల చేయవలెను.

నగరాలపేర్లు

4. గత యాభై ఏండ్లలో హిందూపేరుల తీసివేసి క్రొత్తపేరులపెట్టిన పట్టణములను గ్రామములను వాటి పురాతనపేరుల తిరిగి అమలులోనికి తీసుకురావలెను.

పౌరసత్వహక్కులు

పూర్తియైన పౌరసత్వ హక్కులుండవలెను.

6. పటేలు పట్వారీల ఈనాముల వదల్పకూడదు.
7. వ్యవసాయదారులపై గల అధికమగు పన్నులభారము తగ్గింపవలెను.
8. పూర్తియైన పౌరసత్వములతోపాటు రాజకీయ సంస్కరణముల ఆచరణలోనికి తీసుకురావలెను.

రైతునాయకునిపై నిర్బంధపు టుత్తరువు

ఖమ్మంమెట్టు తాలూకాలోని రాయనపాలెం గ్రామ కాపురస్థులు, రైతు సంఘ స్థాపకులు, ఆంధ్రోద్యమాభిలాషులగు శ్రీ. పి. హనుమయ్యచౌదరిగారిని హైదరాబాదు రక్షణ రూల్సు క్రింద వారి గ్రామమగు రాయనపాలెమును వదలగూడదని, సభలు చేయగూడదని, ఉపన్యసించగూడదని, దగ్గరబంధువులతోతప్ప తదితరు లెవ్వరితో నుత్తర ప్రత్యుత్తరములు జరుపగూడదని నిజాంప్రభుత్వమువారు శాసించినట్లు తెలియుచున్నది.

నిజాంరాష్ట్ర అష్టమాంధ్రమహాసభ

రాజమాత మరణించిన నలుబది రోజులలో జరుపగూడదన్న కారణముచే ఆగిపోయిన ఆంధ్రమహాసభలో నల్లగొండజిల్లా చిలుకూరులో జూను నెల 3, 4, 5 తేదీలలో జరుగునని కార్యదర్శిగారు ప్రకటించిరి.

బిదరు వర్తకుల మొర

గత బిదరు అల్లరులలో సర్వస్వము గోల్పోయినట్టియు, అమితనష్టమునకుపాలైనట్టి వర్తకులు నిజాంప్రభుత్వ రెవిన్యూ పోలీసు శాఖ తుమ్మల రైటి గుకేసు

మరికొన్ని అరెస్టులు

పెనుకొండ, మే 10:—

30-4-41 వ తేదీ తుమ్మల రైటింగులో శ్రీ పాముడుర్తి బయపరెడ్డి పార్టీకి చెందిన పార్టివారిలో 16 మందికిని తుమ్మలరెడ్డి శ్రీ వెంకటరంగారెడ్డి పార్టీవానిలోని 12 మందికి తీవ్రమైన గాయములు తగిలినవి. ఇప్పటివరకు సదరి రెండుపార్టీలకు చెందినవారు 58 మంది అరెస్టుచేయబడి కదిరి సబ్‌జైలునందుంచబడినారు. (స్వ. వి.)

బరంపురం మునిసిపాలిటి

యుద్ధనిధికి విరాళము

బరంపురం, మే 10:—

గత 31-3-41 వ తేదీని సమావేశమైన మ్యునిసిపల్ కౌన్సిల్‌నందు రాష్ట్రీయ యుద్ధనిధికిగాను రు 500- లు విరాళము నిచ్చుటకు తీర్మానించిరి. ఒరిస్సా ప్రభుత్వమువారు కౌన్సిల్ తీర్మానము నామోదింపరట. (స్వ. వి.)

పర్లాకిమిడిలో కలరా

శ్రీకాకుళం, మే 10:—

పర్లాకిమిడి టవున్‌లోను, తాలూకాలో వివిధ గ్రామాలలోను, పొతపట్నం తాలూకా సార్వకోట అల్లు కుమ్మరిసుంట, గొర్రెబంద మొదలగు గ్రామాలలోను కలరావ్యాధి యింకను వేధించుచున్నది. ఆదివారం 30 మంది 40 మంది వంతున ఆప్రాంతాలలో కలరాకు గురియగుచున్నారు. సార్వకోటలో చాలామందికి ఇనాక్యులేషన్ చేశారు. (స్వ. వి.)





ఒకాసా ఏమిచేయునగా :-
ఒకాసా, నరములు, కండరములు మున్నగువానికి బలముకల్గించి, నీరసమును క్రుంగిపోవుటను తగ్గించి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును. వృద్ధాప్యమును తొలగించి యౌవనమును, ఆరోగ్యమును ప్రసాదించును.

ప్రపంచమంతటా ప్రఖ్యాతిగాంచిన టానిక్కు
ఒకానా 3వారములు వాడి చూడుడు
పెద్దసీసా రు 12-8/- చిన్నది రు 4-8/- అందరివద్ద దొరకును.
ఒకాసా డిపో, 145 బ్రాడ్వే, పో. బాక్స్ 295, మద్రాస్.

ఆంధ్ర సత్యాగ్రహము

శ్రీయుత మాడభూషి వేదాంత నరసింహాచారిగారిని అరెస్టుచేయకుండుట

గుంటూరు, మే 12:—

ఈదినము ప్రొద్దున 8-45 నిముషములకు బ్రాడిపేట గ్రామ సౌభాగ్య సంఘము వద్ద గుంటూరు న్యాయవాది సంఘాధ్యక్షుడు, ఋణ పరిష్కారము బోర్డు సభ్యుడును సుప్రసిద్ధ ఆంధ్రనాయకుడునగు శ్రీయుత మాడభూషి వేదాంత నరసింహాచార్లుగారు, గాంధీ మహాత్ముని ఆజ్ఞానుసారము "యుద్ధప్రతికూల వాక్యములు" చెప్పి సత్యాగ్రహమొనరించిరి.

సత్యాగ్రహ మొనరించు సమయమునకు దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు గారు శ్రీయుత మద్ది వెంకటరంగయ్యగారు శ్రీ గార్లపాటి సుబ్రహ్మణ్యముగారు, ప్లీడరులు, తదితరులు హాజరైయుండిరి. మాడభూషి నరసింహాచార్లుగారు "యుద్ధ ప్రతికూల వాక్యములు" బల్కిరి. ఎన్నిమార్లు శ్రీయుత నరసింహాచార్లుగారు "యుద్ధప్రతికూల వాక్యములు" చెప్పినను పోలీసువారు వారిని అరెస్టు చేయలేదు. (ఒ. వి.)

చిత్తూరుజిల్లా సత్యాగ్రహి శ్రీ యం. జయరామనెట్టిగారి విడుదల

తిరుత్తని, మే 11:—

తిరుత్తని తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యులును, తిరుత్తని నాస్తవ్యులును నగు శ్రీయుతులు యం. జయరామనెట్టిగారు తమ శిక్షాకాలము పూర్తి అయిన తరువాత వెల్లూరు సెంట్రలు జైలునుండి విడుదల కాబడి నిన్నటిదిన మీయూరికి విచ్చేసిరి. బంధు మిత్రులనేకులు శ్రీనెట్టిగారి నెదుర్కొని ఘనమగు స్వాగత మొసగిరి.

శ్రీ యస్. చిక్కిరెడ్డి గారి విడుదల

పెనుకొండ, మే 11:—

గడచిన జనవరినెల 22 వ తేదీ, యీ తాలూకా సోమందేపల్లిలో సత్యాగ్రహము చేసి, 4 నెలలు కఠినశిక్ష పొందిన యీ తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ యస్. చిక్కిరెడ్డిగారు, శిక్షాకాలము పూర్తియగుటచే నిన్నటిదినం రాత్రి మెయిలునందు యిచటికి విచ్చేసిరి. ఈ యూరి కాంగ్రెసు ప్రముఖులచే శ్రీ రెడ్డిగారు గౌరవముతో సన్మానించబడిరి.

పిమ్మట వారు ఈ క్రింది విధముగ స్టేటుమెంటు యిచ్చిరి:—

ప్రస్తుతము అలిపూరు జైలునందు సుమారు 730 మంది 'సి' క్లాసు రాజకీయ ఖైదీలున్నారు. వీరికి యివ్వబడు ఆహారమునందు విశేషముగ రాళ్లుయుండును. యీ ఆహారము తినుటవలన, చాలమంది అజీర్ణ భేదులతో పడుచున్నారు. వీరు తమ ఆహారమును, వంటగదినుండి వారు స్వయముగ తెచ్చుకొనవలెను. అయితే ఆహారవిషయమున సెంట్రల్ జైలుకంటె కొంచము నయమని చెప్పవచ్చును. బళ్లారిజైలునందు, ఇచ్చుచుండిన ఆహారమునందు యినుపముక్కలు యుండినవి. ఖైదీలు, తమ స్వంతఖర్చులతో పేకఆట, ఆడుకొనుటకు అనుమతి యివ్వబడుచున్నది.

ఒక 'బి' క్లాసు ఖైదీని 'ఏ' క్లాసుకు మార్చవలయునని ఉత్తర్వు వచ్చియుండియు, అతని 25 రోజులవరకు సదరీ వుత్తర్వును తెలుపకుండా 'బి' క్లాసులో నే యుంచియుండిరి.

శ్రీ చిక్కిరెడ్డిగారు, 19 పౌండ్లు బరువు తగ్గియున్నారు. (స్వ. వి.)

ఇండియా రక్షణచట్టం క్రింద ఛార్జి

తాడేపల్లిగూడెం, మే 12:—

నేడిచట సబుడివిజనల్ మేజస్ట్రేటు దర్బా సుబ్బరాయ శాస్త్రిగారు గుప్త ఆంజనేయులు చౌదరి (హిందీ ఉపాధ్యాయుడు, జిల్లాబోర్డు హైస్కూలు, ఉండి) గారిని రూలు 39 (6), రూలు 39 (1 బి), రూలు 121 ఇండియా రక్షణచట్టముక్రింద ఛార్జి చేసిరి.

ఆంజనేయులుగారు తాము నేరము చేయలేదనిరి. ఈ కేసు పునర్విచారణలు మే 20 తేదీన వీరవాసరములో జరుగును.

ఏప్రిల్ 15 తేదీన ఆంజనేయులు గారిని ఉండి గ్రామమున స్పేషలు బ్రాంచి పోలీసు సబిన్‌స్పెక్టరు ఇమ్మానేని వెంకటసుబ్బారావుగారు అరెస్టు చేసినట్లు, ఆంజనేయులు గారివద్ద నుంచీ, వారి గృహాన్నుంచీ కమ్యునిస్టు కరపత్రాదులు స్వాధీనపర్చుకున్నట్లు పోలీసువారి ఛార్జి పీటువలన తెలియుచున్నది.

ప్రాసిక్యూషను తరపు సాక్షులు తడబడుగుముగా సాక్ష్యమిచ్చిరి.

ఆంజనేయులుగారు తాను నిర్దోషి. నను మన్నారు. (స్వ. వి.)

చిత్తూరు జిల్లాలో సత్యాగ్రహోద్యమము

వివరములు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, మే 12:—

చిత్తూరుజిల్లా కాంగ్రెసుసంఘ ఏజెంటు, శ్రీ టి. కె. టి. ఎస్. ఆర్. దాదాచారిగారు జిల్లాలో 6-1-41 నుంచి 5-5-41 వరకు జరిగిన సత్యాగ్రహమునుంగూర్చి యిట్లు తెలుపుచున్నారు.—

మహాత్మా, గాంధిగారీజిల్లాలో 181, సత్యాగ్రహులపేర్లు వంగీకరించిరి. వీరిలో 105, నురు సత్యాగ్రహమొనర్చిరి. వీరిలో 62, నురు జైళ్లలో పెట్టబడిరి. ప్రస్తుతము రిమాండులో నెవ్వరునులేరు. 18, నురుమాత్రము దిదివరలో రిమాండులో పెట్టబడి వదలివేయబడిరి. 25 నురు అరెస్టు కాబడలేదు. 40, నురు ఒకతూరి సత్యాగ్రహమొనర్చి జిల్లాలో పనిచేయుచున్నారు. ఇద్దరు యొక దఫా సత్యాగ్రహముచేసి శిక్ష ననుభవించి జైళ్లనుంచి విడుదలకాబడి మరల రెండవ దఫా సత్యాగ్రహముచేసి జైళ్లలోనున్నారు. 26, నురు జైళ్లనుంచి విడుదలకాబడి రెండవ తూరి సత్యాగ్రహ మింకను చేయలేదు.

జిల్లాయందంతట విధించబడినజరిమానాల మొత్తము రూపాయలు 2,921.

ప్రచారకులు సుమారు 400, గ్రామములలో ప్రచారముచేసిరి.

అరెస్టు కాబడినవారిలో 12 నురు డిల్లీకి పయనమై యనేక జిల్లాలలో సంచారముచేసి సరల రాష్ట్రసంఘమువారు యుత్తరువు మేరకు తిరిగివచ్చి ఈ జిల్లాలో ప్రచారము చేయుచున్నారు. వీరిలో నిద్దరు మరల అరెస్టుచేయబడి జైళ్లకుపంపబడియున్నారు.

సత్యాగ్రహుల విడుదల

రాజమహేంద్రవరం, మే 12:—

ఈద్వుగంటి లింగయ్యగారు, నందివాడ, (కృష్ణాజిల్లా) ఆచంట సముద్రయ్యగారు, బందరు, కామినేని పున్నయ్యగారు, జంపని సుబ్బయ్యగారు వ్యాసులుగారు, చిలుమూరు, కాయమాను వెంకట్రామయ్యగారు మంగూరు, తుమ్మ అప్పిరెడ్డిగారు వలివేళు, (గుంటూరుజిల్లా సత్యాగ్రహులు) లూవెళ్ళ బాపయ్యగారు కూచిపూడి, తెనాలి తాలూకా, వేమూరి అచ్యుత రామరాజుగారు, పాలకోడేరు, కృష్ణాజిల్లా, డాక్టరు సత్యనారాయణ రాజుగారు, తూర్పుగోదావరిజిల్లా, రెడ్డిపోలవరం. అందరు రాజకీయ సత్యాగ్రహివైదీలు, 9-5-41 తేదీ ఉదయం 10 గంటలకు రాజమండ్రి సెంట్రలు జైలునుండి విడుదలైరి.

రామచంద్రపురం తాలూకా, ద్రాక్షారామ కాపురస్థులు సాక్షి సత్యనారాయణ మూర్తిగారు, క్రిందటి జనవరినెలలో ద్రాక్షారామమందు సత్యాగ్రహము చేసినందుకు 'సి' క్లాసు 4 నెలలు కఠినశిక్ష అనుభవించి వెల్లూరి జైలునుండి 8 వ తారీఖున విడుదలై నిన్న రాజమండ్రిచేరిరి. వారు కడు బలహీన స్థితిలో నున్నారు.

మరల సత్యాగ్రహము

బాపట్ల, మే 12:—

ఈమధ్యనే రాజమండ్రి జైలునుంచి విడుదలైన శ్రీ మల్లాది గౌరీనాథశాస్త్రిగారు పదిరోజుల విరామముతర్వాత తిరిగి మొన్న బిరోజున గాంధిచౌకులో సత్యాగ్రహము చేసిరి. శ్రీ నక్కలగడ్డ సత్యనారాయణగారు గాంధిచౌకులో సత్యాగ్రహము చేసిరి. (స్వ. వి.)

సత్యాగ్రహులు అరెసు కాకుండుట

హిందూపురము, మే 12:—

శ్రీ రాళ్లపల్లి ఆర్. కె. రామరావుగారు జంబులబండలో 5-5-41 తేదీ సుమారు నెయ్యిమందియెదుట యుద్ధవ్యతిరేక కేకలు వేసి సత్యాగ్రహమొనర్చిరి అరెస్టుకాలేదు.

శ్రీ మడకశిరా బి. గంగప్పగారు 8-5-41 తేదీన మైనగానపల్లెలో సుమారు ఐదువందల మందియెదుట యుద్ధవ్యతిరేకోపన్యాసము చేసి సత్యాగ్రహమొనర్చిరి అరెస్టుకాలేదు.

* * *

హిందూపురం సత్యాగ్రహి విడుదల

శ్రీ డి. యన్. నారాయణరావుగారు హిందూపురం తాలూకా చౌళూరు గ్రామములో 23-1-41 లో సత్యాగ్రహమొనర్చి అరెస్టుకాబడి నాలుగునెలల కఠినశిక్ష నుభవించి 10-5-41 లో విడుదలై నిన్నరాత్రి మెయిలులో హిందూపురం విచ్చేసిరి.

* * *

హిందూపురం తాలూకా మాసెంపల్లిలో సత్యాగ్రహం జరిపి 4 నెలలు కఠినశిక్ష అనుభవించి శ్రీ యం. తిమ్మారెడ్డిగారు తారీఖు 9-5-41 విడుదలై హిందూపురం చేరినారు. (స్వ. వి.)

శ్రీ పెన్నెత్న వెంకట్రాజుగారి విడుదల

భీమవరం, మే 12:—

జనవరి 23 వ తేదీన శివరావుపేటలో సత్యాగ్రహం చేయగా అరెస్టుకాబడి 4 మాసాలు కఠినశిక్ష విధించబడిన శ్రీ పెన్నెత్న వెంకట్రాజుగారు యీనెల 10 వ తేదీన బళ్లారి సెంట్రల్ జైలునుంచి నారి శిక్షాసంవత్సరం, విడుదలై వచ్చినారు. ప్రజలు అత్యుత్సాహంతో స్వాగత మొసగినారు. (స్వ. వి)

పోలీసు కాన్స్టేబిలు హత్య

మరియొకకానిస్టేబిలు తుపాకి కాల్చినట్లారోపణ

రాజమహేంద్రవరం

పోలీసుస్టేషనువద్ద సంఘటనము

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరం, మే 12—

11 వ తేదీ ఆదివారము తెల్లవారుజామున ఇన్నీసుపేట వాస్తవ్యులందరు సుఖనిద్రకాల్పల చప్పుడువలన తమనిద్రనుండి మేల్కొనిరి.

నెం. 2 టవును పోలీసుస్టేషను కానిస్టేబిల్ ఎస్. యాకూబ్ రైఫిల్ దెబ్బతగిలి తక్షణమే మరణించెను. సైయ్యద్ మీర్ అను కాన్‌స్టేబిలు ఆరాత్రి జైయిల్ సెంట్రిగా నున్నట్లును యాకూబ్‌ను రైఫిలుతో కాల్చినట్లు అచ్చటనున్న అబ్దుల్ ఖాదర్, నరయ్య అను మరిద్దరు కాన్‌స్టేబిల్సును కూడ కాల్చిచంప, నుద్దేశించి తెరుమగా నారిద్దరు వీధులవెంబడి కేకలిడుచు పరుగెత్తినట్లును సైయ్యద్‌మీర్ తుపాకిని చేగొనినారని తరుముచు, రెండుసార్లు తుపాకిని కాల్చినట్లును గురితప్పుటచే వారిద్దరు ప్రమాదములేకుండ దాటినట్లును తెలియుచున్నది. సైయ్యద్‌మీర్ అప్పటినుండియు పరారియై పోయెను. హత్యజరిగిన కొలదిసేపటికే ఆస్టెంటు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు కొరవారు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టరు, జాయింటు మేజస్ట్రేటుగారు తదితర ఆఫీసర్లు ప్రజలవద్దకు చేరిరి. సివిల్ సర్జనుగారు వచ్చి చనిపోయినకానిస్టేబిల్ శవమును పరీక్షించిరి. మధ్యాహ్నము డిస్ట్రిక్టు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసువారు కాకినాడనుండి విచ్చేసిరి. పోలీసువారు హత్య యొక్క కారణము, జరిగినవిధానము కనుగొనుటకు తీవ్రముగా ప్రయత్నించుచున్నారు. సయ్యద్‌మీరుకొరకై రాజమండ్రిలోను, చుట్టుప్రక్కల గ్రామములలోను వెదకుచున్నారు.

బడేటి వెంకటస్వామిగారికి భార్యావియోగం

తాడేపల్లిగూడెం, మే 11:—

ఆంధ్రరాష్ట్ర పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంస్థల్లో సభ్యుడును తాలూకాకాంగ్రెసు సంఘాధ్యక్షులును, అత్తిలిగ్రామ కాంగ్రెసు ప్రచారమునకు ఆయువుపుట్టయిన బడేటి వెంకటస్వామిగారి భార్య సూతికాజ్వరమున బాధపడి నిన్న అత్తిలి వైద్యాలయంలో మరణించెను. (స్వ. వి.)

డక్కాలో అల్లరులు తగ్గుట

డక్కా, మే 12:—

డక్కాలో నిన్న అల్లరులు జరగలేదు. అందువల్ల కొన్ని వీధులలో సైనికులు కావలిగా వుండనక్కరలేదని అధికారులు నిశ్చయించి వారిని పంపేశారు. బెంగాలు రివిన్యూమంత్రి సర్ విజయప్రసాదుసింగరాయి గవర్నమెంటు ఛీఫువిప్ కేమహబుద్దీను గారు యీ వాళరాత్రి కలకత్తా నుంచి డక్కాకు బయలుదేరారు. వారు ఎల్లుండి డక్కానుంచి నారాయణగంజి సబుడివిజనుకు వెళతారు. నరసింఘడి, శివపూరు, రాయిపూరు మొదలగు స్థలాలలో నష్టపడిన వారికి జరుగుతూవున్న సహాయమును వారు పరిశీలించి 16 వ తేదీకి డక్కా వస్తారు. 17 వ తేదీకి కలకత్తా వస్తారు. నారాయణగంజి సబుడివిజనులోని గ్రామాలలో అరెస్టు చేయబడిన మరి 58 మందిని యీ వాళ డక్కా తీసుకొని వచ్చారు. (అ. ప్రె.)

బీహారులో అల్లరులు

సావర్కరుగారి ప్రకటన

బొంబాయి, మే 12:—

బీహారులో ముస్లిముల జనసంఖ్యకంటే హిందువుల జనసంఖ్య చాల హెచ్చుగా వున్నందున హిందువులు శాంతిస్థాపన విషయంలో యెక్కువ బాధ్యతను వహించవలెనని రాజేంద్రప్రసాదుగారు చెప్పారు. బెంగాలులో హిందువులజనసంఖ్యకంటే ముస్లిముల జనసంఖ్య చాలా హెచ్చుగావున్నందున బెంగాలు ముస్లిములకుకూడా రాజేంద్రప్రసాదుగా నీలాను సలహాచెప్పవక్కరలేదా? డక్కాలో జరిగిన అల్లరులను రాజేంద్రప్రసాదుగారెందుకు నిరసించలేదు? హిందువులు ముస్లిములు కూడా తమ బాధ్యతలను గుర్తించి కలసిమెలసివుంటే దేశంలో శాంతి స్థిరంగా వుంటుంది. ముస్లిములు దౌర్జన్యపద్ధతులను మానకపోయినట్లయితే హిందువులకు మొదట నష్టం కలిగినా చివరకు ముస్లిములకే అధికమైన నష్టంకలుగుతుంది అని సావర్కరుగారు ప్రకటించారు. (అ. ప్రె.)

సత్యాగ్రహ నోటీసు

అందజేసినమాత్రాన నేరంకాదు

లాహోరు హైకోర్టు నిర్ణయం

లాహోరు, మే 12:—

జిల్లామేజిస్ట్రేటుకు సత్యాగ్రహ నోటీసు అందజేసినంత మాత్రాన అట్టి కార్యం నేరక్రింద రాదని భారిస్టరు న్యా. కంపుగారు లాహోరు హైకోర్టు న్యాయవాద సంఘము స్వంత బాధ్యతమీద ముస్లిం కాంగ్రెసు అధ్యక్షుడు డా. పురుషోత్తమ లాలుగారికి విషయమై వ్రాయలు చేసిన దరఖాస్తును విచారణ జేసి యీ వాళ ముద్దయి నిని విడుదలచేసిరి. డా॥ పురుషోత్తంలాలుగారికి 1 చలి కఠినశిక్ష రూ 500 జరిమానా విధింపబడియుండెను.

ఈవిధముగా సత్యాగ్రహిని వదలివేయుటకు యీవారసులో యిది రెండో కేసు. తాను యుద్ధప్రతికూలకేకలు వేయు ఉద్దేశ్యము కలిగియున్నట్లు జిల్లామేజిస్ట్రేటుకు నోటీసు ఇచ్చిన అందజేసినంతమాత్రాన అట్టిచర్య నేరరక్షణ నిబంధనలు 121 నిబంధనక్రింద నేరమనిపించుకోదని హైకోర్టువారు ముద్దాయిలను వదలివేసిరి.

న్యా. కంపుగారు ఉభయపక్షవాదనలు విన్నతరువాత తీర్పులో ఇట్లు తెలియపరచిరి. నేరకార్యము పూర్తికావడానికి ముందుగా 4 అవస్థలు దాటవలసియున్నది. ఉద్దేశ్యము, కార్యసన్నాహము, ప్రయత్నము, తరువాత అసలు నేరకార్య నిర్వాహణం జరుగుట సహజము. న్యాయశాస్త్రప్రకారం అసలు నేరకార్యనిర్వాహణం ఎల్లప్పుడు శిక్షింపతగ్గదే నేరంజేయు యత్నము కూడా సామాన్యముగా శిక్షింపబడవచ్చును. అందులై సన్నాహము జేయుట సకృతుగా శిక్షింపబడదు. అయితే నేరంజేయు ఉద్దేశ్యం కలిగియున్నంత మాత్రాన సామాన్యంగా శిక్షించుటలేదు. యీ కేసులోని ముద్దాయి నేరం జేయుటకు ఏవిధమైన యత్నం గావించినట్లు నిరూపించు సాక్షములేదు కావున ముద్దాయిని నిర్బంధమునుండి వదలుచున్నట్లు తీర్పు చెప్పిరి. (అ. ప్రె.)

బొంజాయి రెడుక్రాసు సైనిక సౌకర్యాలనిధి

బొంబాయి, మే 12:—

బొంబాయి రెడుక్రాసు సైనికసౌకర్యాల నిధికి యిప్పటివరకు రు 6,63,781-10-3 లభించాయి. (అ. ప్రె.)

మహమ్మదు ప్రవక్త జన్మదినోత్సవం

బరంపురం (గంజాం), మే 12:—

ఈనెల 9 వ తేదీని యిక్కడ మహమ్మదు ప్రవక్త జన్మదినం సందర్భమున బారకుల మైదానంలో బహిరంగసభ జరిగింది. కలకత్తా కార్పొరేషను మేయరుగావుండిన ఏ. ఆర్. సిద్దికిగారి సభలో యీలాగు చెప్పారు.

"మహమ్మదు ప్రవక్త ఉపదేశాల నిజాభిప్రాయమును సరిగా తెలుసుకొని ప్రజలరీతిగా నడుచుకుంటే యుద్ధాలు మొదలైన దౌర్జన్య కార్యాలు జరుగనే జరగవు. ఇప్పుడు యూరపులో జరుగుతూవున్న యుద్ధంలో ముస్లిందేశాలు చేరగూడదు. ఇప్పుడు ముస్లిములలో చాలా లెగలేర్పడ్డాయి. ముస్లిములలో మిక్కిలి హెచ్చుమంది మహమ్మదు ప్రవక్త ఉపదేశాలను పూర్తిగా తిరస్కరిస్తున్నారు. ఇస్లాం మతం పూర్తిగా ప్రజాప్రభుత్వ విధానంమీదనే ఆధారపడివుంది. ధనవంతులు పేదవారు తెల్లవారు నల్లవారు అనే భేదం యిస్లాం మతములో లేవు. (అ, ప్రె.)

మైసూరు దివాను

సర్ మీర్జాగారే వుండవలెనని విజ్ఞప్తి

బెంగుళూరు, మే 12:—

1941 జూను నెలలో మైసూరు సంస్థానంలో కొత్త రాజకీయ సంస్కరణములు అమలులోకి వస్తాయి గనక ప్రస్తుతం సర్ మీర్జాయిస్మాయిలుగారే దివానుగావుండవలెను అని మహారాజుగారికి విజ్ఞప్తిని పంపడంగురించి కొంతమంది ఆలోచిస్తున్నారు. (అ. ప్రె.)

పంజాబు పంటవస్తువుల అమ్మకంచట్టం

సర్ సికిందరు ప్రకటన

లాహోరు, మే 12:—

"పంజాబులో పంటవస్తువుల అమ్మకం చట్టమును చేయడంలో వర్తకులకు నష్టమును కలిగించెడి ఉద్దేశం దొరతనంవారికి లేదు. ఇప్పుడు మండీలలో చాలా రక్షణలుజరుగుతున్నాయి. వాటిని తొలగించడమే యీ చట్టంయొక్క ముఖ్యోద్దేశం. దీనివల్ల వ్యవసాయదారులకు న్యాయబుద్ధిగల వర్తకులకు కూడా లాభం కలుగుతుంది. వర్తకులలో మోసగాండ్రందరు శిక్షింపబడతప్పరు." అని ప్రధానమంత్రి సర్ సికందరు సయుక్తుఖాను గారు ప్రకటించారు. (అ. ప్రె.)

విజయపజీలు నెం. 2.

(ESTD. MARCH 1941. GOVT. REGD.)

కడప.

మా అచ్చు కూపన్లమీద నే వ్రాయాలి.

చూడండి అవకాశమును వదలివెట్టకండి

నిఘంటువులో లేని పదములు మా కీ సొల్యూషన్‌లో వున్నయెడల డబ్బు వాపసు యివ్వబడును.

గెలవండి రు. 1500 గెలవండి

స్త్రీలుకూడ సులభముగా వేయగలుగు అతితేలిక్కైన సమస్యలు — 2 కూపనులకు తక్కువ పంపకూడదు.

ముగింపు తేది 22-5-41 ఫలితములు 1-6-41 శాంతిపత్రికలో

మొదటి బహుమానం	రు. 800
రెండవ బహుమానం	రు. 300
మూడవ బహుమానం	రు. 200
మెరిట్ బహుమానం	రు. 100
ఉచిత బహుమానాలు	రు. 100

ప్రవేశరుసుము కూపను 1-కి రు 0—4—0

5 కూపనులకు రు. 1-0-0 మాత్రం



నిఘంటువు:— శబ్దార్థచంద్రిక.

(ఆధారములు అడ్డము)

1. చింతవున్నవాళ్లకు రాత్రిపూట యిదిపట్టదు, 5. ఈకాలములో యిది చెప్పేవారు అరుదు, 7. ముక్కుపోయినవాడు, 8. పొట్టి, 14 మునలకు కోపమువస్తే దీన్ని పెట్టుతారు, 15. నపుంసకుడు, 16. నీళ్లు, 17. మగని తోడబుట్టినది, 21. పిల్లల్ని యిందులోవుంచి వూచుతారు, 23. పుష్పము, 24 లోపలు సర్వసామాన్యంగా యిట్టి వస్తువులనే కొంటారు.

N. B. మా పజిలు పదబంధబోధిని వలయువారికి రు 0-1-3 తపాలబిళ్ల పంపిన పంపబడును.

ఈపజిలు తాలూకు కీ సొల్యూషన్ కడప కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్టు చేయబడినది.

పోటీదార్ల డబ్బుకూడా సెంట్రల్ బ్యాంకునందే డిపాజిట్ చేయబడుచున్నది.

(ఆధారములు నిలువు)

1. దీర్ఘము, 2. సుతుడు, 3. వేళకు సరిగా యిది లేక పోతే ప్రాణము తల్లడిల్లుతుంది, 4. అమంగళము, 5. మంత్రి. 6. ఇట్టినడ్డలను ధరించుమనియే కాంగ్రెసువారు మొరబెట్టేది, 9. రుద్రాక్షము, 10. జబ్బువచ్చినవారు దీన్ని సేవిస్తారు, 11, కృపించు, 12. స్నేహము, 13. గర్వము, 17. ఖండించు, 18, తలచు, 19. ధ్వని, 20. భూనీలకు యిదియే మూలకారణము. 21 ఎలుపు, 22, ఒక విధమైన పిండివంట.

వివరములకు, కూపనులకు మేనేజరు:

విజయ పజిల్సు, కడప.

పజిలు నెం. 1 కీ సొల్యూషన్.

అడ్డము:— 1. విజయపజిల్సు, 3. లంగము, 7. జోగము, 8. దోరము, 11. గణము, 12. బాల, 16. నయము, 17. మధుర, 20. నిలుపు, 21. ముద్దురాలు, 22. పాటకము.

నిలువు:— 1. విఫలము, 2. జిరా, 4. ముట్టణము, 5. భగము, 6. క్షీరము, 9. ద్రుణము, 10. భాలము, 13. తీయము, 14. శిధువు, 15. మంచిపాము, 18. న్యక్కారము, 19. ఔలు.

కేంద్ర శాసన సభ ఉపఎన్నిక

(ఆ)

హిందూ మహాసభ నాయకుడు పోటీలేక ఎన్నుకోబడుట

షిలాంగ్, మే 11:—

కేంద్ర శాసనసభకు సుర్మావ్యాలీ షిలాంగ్ మహమ్మదీయేతరనియోజకవర్గము నుండి ఆసాము హిందూ మహాసభ నాయకుడు శ్రీఅనంగమోహన్ ధామగారు పోటీలేక రాజీనామా నొసగిన శ్రీ బ్రజేంద్ర నారాయణచౌదరీ (కాంగ్రెసు)గారి స్థానానికి ఎన్నుకోబడిరి. (అ. ప్రె.)

కొల్హాపూరు పురపాలకసంఘం

అధ్యక్షుడు ఎన్నుకోబడుట

కొల్హాపూరు, మే 12:—

నిన్నసాయంత్రం కొల్హాపూరు పురపాలక సంఘసభలో శ్రీవసంతరావు ఖండేరావు బాగల్‌గారు మునిసిపాలిటీ అధ్యక్షుడుగా రాబోవు మూడేండ్లకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి. ఎన్నిక జరుగకపూర్వం 12 నురు నామినేటెడు సభ్యులు సభ వదలివెడలిపోయిరి. (అ. ప్రె.)

హైదరాబాదు నైజాంగారి సర్వాధికారం

ముస్లిము యిత్తిహాదులు ముసల్మాను సంఘంవారి ప్రకటన

హైదరాబాదు, దక్కను, మే12—

ఈనెల 7 వ తేదీని నైజాం ప్రభువుగారి సర్వాధికారమును గురించి అధికారులు వక ఎక్‌స్ట్రాగెజెటు ప్రకటన చేశారు. ఈ సంస్థానంమీద సర్వాధికారం యీ సంస్థానంలో వున్న 15 లక్షలమందిముస్లిములదేకాని నైజాము గారిది కాదనే వుద్దేశం మా సంఘం వారి కెంత మాత్రంలేదు. ఈ సంస్థానం ముస్లిం సంస్థానమని చెప్పడమే మా ముఖ్యోద్దేశంఅని మజలిసుఅధ్యక్షుడు ప్రకటించాడు.

నైజాముగారే సర్వాధికారి గాని యితరులు కారు అని చాలామంది సంతకాలు చేసి వక ప్రకటనచేశారు. (అ. ప్రె.)

హిందీ జాతీయ ఐక్యతను పెంపొందించును

శ్రీ కాకా కలేల్కరు ఉద్బోధ

బరంపురం (గంజాము) మే 11:—

జాతీయ ఐక్యత వృద్ధియగుటకు హిందీ నేర్పుట అవశ్యమని వర్ధా వాస్తవ్యులు శ్రీ కాకా కలేల్కరుగారు నిన్న సాయంత్రం ఏ. బి. వి. సమాజపు హాలులో ఉపన్యసిస్తూ చెప్పిరి.

హిందీ నేర్పుటవల్ల రాష్ట్రీయభాషలు మరుగుపడిపోవునను భావము నిరాధారమైనదనియు, రాష్ట్రభాషలకుగల ప్రాముఖ్యమును అందరు గుర్తించినదే యనియు హిందీ వాటికి ప్రతికూలమైన్నదూ కాజాలదనియు శ్రీ కలేల్కరుగారు నుడివిరి. అన్ని దేశభాషలకు ఏకలిపి యుండుట చాలాఅవసరమనికూడా వారనిరి. (అ. ప్రె)

దక్షిణఇండియా పాకిస్థాన్ ప్రతికూల మహాసభ

కుంభకోణం, మే 12:—

పై మహాసభ జూను 12 వ తేదీని కుంభకోణంలో జరుపుటకు నిశ్చయింపబడినట్లును, మధ్యరాష్ట్ర ప్రభుత్వ మాజీమంత్రి యం. సి. మరీక్ అడ్వొకేటుగారు అధ్యక్షత వహించుటకును, బొంబాయి క్రానికలు సంపాదకుడు సయ్యద్ అబ్దుల్లా బ్రెల్వీగారు సమావేశ ప్రారంభోత్సవము జరుపుటకును దయతో అంగీకరించినారనియు ప్రతినిధులు వచ్చుటకూర్చి వారి దలుపుటకు వ్యవధి మే 25 వ తేదీవరకు పొడిగింపబడినదనియు ఆహ్వాన సంఘాధ్యక్షుడు దెలుపుచున్నాడు.

దియోలీలో రాజకీయ నిర్బంధితులు

లక్నో, మే 12:—

దియోలీలోగల రాజకీయ నిర్బంధితులయిబ్బందులు తొలగించివారి కోర్కెలను పరిష్కరింపవలెనని కోరుచూ ఫార్వర్డు బ్లాకు కాంగ్రెసు సోషలిస్టు పార్టి విద్యార్థుల సంఘముల యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో తీర్మానము గావింపబడెను. (అ. ప్రె)

బోసుబంధువులమీద కేసు

సి. ఐ. డి. కావలివానిని అక్రమంగానిర్బంధించారనుఆరోపణ

కలకత్తా, మే 12:—

ఒక సి. ఐ. డి. కావలివానిని అక్రమముగా నిర్బంధించారని సుభాష్‌బోసు జ్యేష్ఠ సోదరుడు శ్రీ సతీశచంద్రబోసు (కార్పొరేషను సభ్యుడు) గారి పైనను, మొదటి ముద్దాయి కొడుకు శ్రీ గణేశచంద్రబోసు, ఆతని మేనల్లుడు శ్రీ రంజిత్ బోసుగార్లపైనను యీవాళ అలిపూరు అడిషనలు జిల్లామేజిస్ట్రేటు శ్రీ హెచ్. కే. సుప్తాగారు నేరారోపణజేసిరి. రెండు మూడు ముద్దాయిలు కావలివానిని కొట్టెరని కూడా ఆరోపింపబడెను.

ముద్దాయిలందరు తాము నిర్దోషులమని వాదించిరి. కేసు విచారణ మే 26 వ తేదీ వరకు వాయిదా వేయబడెను. (అ. ప్రె.)

చెన్నరాష్ట్రీయ హిందూ మహాసభ సమావేశము

జూన్‌లో తిరువణ్ణామలైయందు జరుగును

తిరువణ్ణామలై, మే 12:—

డా॥ పి. వరదరాజులునాయుడుగారి అధ్యక్షతను అనేకులు హిందూమహాసభ నాయకులు సమావేశమై చెన్నరాష్ట్రీయ హిందూమహాసభ సమావేశానికి, శ్రీరాజా మాణిక్యంపిళ్లగారు అధ్యక్షులుగను, శ్రీమన్నుపిళ్లగారు జనరలు సెక్రిటరీ, శ్రీ అణ్ణామలైపిళ్లై, శ్రీ గోవిందస్వామిశెట్టియార్ గార్లు కార్యదర్శులుగను గల ఒక ఆహ్వానసంఘమును ఎన్నుకొనిరి. రాష్ట్రీయ సమావేశం జూన్ 28, 29 తేదీలలో తిరువణ్ణామలైయందు జరుగును. శ్రీ వి. డి. సవర్కరు, డా॥ బి. యస్. మూంజే, డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గార్లు సమావేశమున పాల్గొందురు.

జూన్ 27 వ తేదీని పవిత్రతీర్థములతో అధ్యక్షుని ఊరేగింపు జరుపుటకు ఆహ్వాన సంఘము ఏర్పాటుచేయుచున్నది. డా॥ వరదరాజులునాయుడుగారు అనకపురికి వెళ్లిరి. (అ. ప్రె.)

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ వైశాఖ బ॥ చతుర్థి
1941 సం॥ మే 14 బుధవారం
బ॥ వ ఇం 2-9 మూల సా 5-2 వర్జ్యం సా 3-30 మొ 5-2 కు.
బ॥ పంచమి మే 15 గురువారం
బ॥ పం రా 12-42 పూర్వా సా 4-41 వర్జ్యం రా 11-12 మొ 12-46 కు.



ఆంధ్రపత్రిక
1941 సం॥ మే 13-వ తేది
మంగళవారము

విమానదాడి రక్షణ

శత్రువిమానదాడులనుండి ప్రజల కాపాడు విషయమున అధికారు లిపుడిపుడు శ్రద్ధనైకొనుచుండుట సంతోషదాయకము. మదరాసు గవర్నరు గారు నిన్న ప్రభుత్వభవనమున జరిగిన బహిరంగసభ కధ్యక్షత వహించుచు, అధికారులును, అధికారేతరులునుగూడ, ఈవిషయమున కలసి పనిచేయవలసిన దని హెచ్చరించిరి. చెన్ననగరమునకు విమానదాడులు సంభవించునని చెప్పుటకు వీలు లేకున్నను, అట్టిదాడులుసంభవింపవని నిశ్చయముగ చెప్పుటకును వీలులేదు. భారత మహాసముద్రమున శత్రుయుద్ధనౌకలు తిరుగుచున్న విషయమును ఇటీవలనే అధికారులు గూడ ప్రకటించిరి. విమానములుగల నౌకతలచుకొనినచో, ఏ సమయమునైనను, బొంబయి కలకత్తా నగరముల మీదను చెన్ననగరము మీద నుగూడదాడి సలుపవచ్చును. దాని వలన శత్రువులకు గలుగు విజయము శూన్యమే మైనను, ఇచటిప్రజలను నష్టపరచుటకును, భీతావహమును కలిగించుటకునుగూడ ఉపకరించును.

అందుచే, ప్రభుత్వమువారు, ఇదివరకే, విమానదాడిరక్షణపద్ధతులయందు ప్రజలకు శిక్షణ మొసగి యుండవలసినది. తూర్పు దిశయందును, పశ్చిమముననుగూడ, సంగ్రామరంగము ఇంత సమీపించువరకును వేచియుండవలసినది గాదు. నిజముగ ప్రజల నీ విషయమున పూర్తిగ సిద్ధపరచవలె ననినయెడల, చాలరోజుల శిక్షణ మవసరము. శత్రుభాంబులనుండి ఆత్మరక్షణ మొనర్చుటకు సరియగు "గుహ"లను నిర్మించుకొనుటకు గూడ తగినంత వ్యవధి యవసరము. నగరములయందైనను ప్రతివారికిని విమానదాడులగురించియు, ప్రథమచికిత్సల గురించియు శిక్షణమొసగవలెనన్న, తలచిన వెంటనే సిద్ధించుకార్యము గాదు. ఇంతవరకును, ఈ విషయము నువేక్షించుటకు ఈ ప్రాంతమునకు అపాయమును శంకించి యుండలేదనుట, సరియగు సమాధానము గాజాలదు. అపాయము రాకపోయినను, ఈ విషయములయందు ప్రజలకు శిక్షణ మొసగుటవలన లాభమేగాని, నష్టమెద్దియు గలిగి యుండెడిది గాదు.

ప్రభుత్వము సకాలమున శ్రద్ధ వహించియుండకపోవుటవలన గల్గిన ఫలితములు, చాలెక్కువగా రొసగిన లెక్కలవలన దెలియనగును. చెన్ననగరమునకు కనీసము 3000 ఎ. ఆర్. పి. వార్డను లైనను గావలెనని అతడు దెలిపెను. ఇంతవరకు శిక్షణ మందినవారు 248 కంటె యెక్కువ మంది లేరు. 259 మంది ఇపుడు శిక్షణ మందుచున్నారు. 404 మంది శిక్షణతరగతులలో నిపుడే చేరిరి. వీరందరును శిక్షణమంది వచ్చినను, కావలసిన సంఖ్యలో నూజవవంతైన కారు.

అది యటులుండ, బాంబులనుండి ప్రజల కాపాడుటకు "గుహ"ల నిర్మించు విషయమున ప్రభుత్వ వైఖరి మరింత ఆశాభంగకరముగ నున్నది. చెన్ననగరమున, బాంబులకు దుర్భేద్యమగు "గుహ" ఇంతవర కొకటైన నిర్మింపబడియున్నటుల గనుపింపదు. ఆంగ్లదేశమున ప్రతిపట్టణమందును స్థానిక సంస్థలును ప్రభుత్వమును గలసి, ప్రజల అందరి యుపయోగార్థమును, పలుప్రాంతములలో భూగర్భమున పల్లికు స్మెట్టరుల నిర్మించి యుంచిరి. ఈ నగరమున కార్పొరేషనువారుగాని ప్రభుత్వమువారుగాని అట్టి 'రక్షణగుహ'లను యేలనిర్మించి యుండ లేదు? ఇది వరకు వీని ని ఉపేక్షించినను, ఇపుడైన నిర్మించుటకు అధికారు లాలోచించెదరా, లేనిచో ఆవేళకు వీధులయందు నడచుచుండు ప్రజలసంగతియేమిగావలెను? స్వంతముగ నిట్టిగుహలను నిర్మించుకొనజాలని కుటుంబము లీ నగరమున వేలకొలది గలవు. వారికి సహాయమొనర్చుటకు మార్గాంతరముల గురించి అధికారు లేమైన నాలోచించియుండిరా?

ప్రభుత్వమువారు యుద్ధసహాయనిధులను వసూలు చేయుచున్నారు. దానిలో కొంతభాగమును ఆంగ్లదేశమున బాధితులగువారి సహాయార్థము పంపుట కెవరును ఆక్షేపింపరు. కాని ముందుగ నిచటి ప్రజలకు అవసరమగురక్షణలనన్నిటి నొసగవలెను. పిమ్మట ఇతరులకు సాయమొనర్చుటయందు తప్పులేదు. కాని యుద్ధనిధి నిరాశము ఆంగ్లదేశమున విమానములకొనుటకే ఉపయోగించుట తన్నుమాలిన ధర్మమగును. అందుచే ఇచటి ప్రజలకు రక్షణమొసగుటకు గూడ ఈ నిధినుండి తగినంత మొత్తమును ప్రభుత్వమువారు వెచ్చించెదరని ఆశించెదము.

బెంగాలు, పంజాబు ప్రధానుల ప్రయత్నములు

ముస్లింలీగు అధ్యక్షులగు జిన్నాగారు, 'తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళ'ని నానాటికింకను బిర్రబిగియుచుండుట ముస్లింలీగు నాయకులలోగూడ చాలమందికి విసుపెత్తించుచున్నది. వ్యక్తిగతమగు జిన్నాగారి అహంభావ సంతృప్తికొరకు భారతజాతియంతటి యభివృద్ధిని అడ్డగించుటకంటె, దేశము నెడల మహాపరాధ మింకొకటి యుండదను భావము వ్యాపించుచున్నది. జిన్నాగారు కల్పించుచున్న ఆటంకముల వలన చెడిపోవునది ఒక్క హిందువులేగాదు. హిందువులతో బాటు మహమ్మదీయులును ఇతరులును గూడ నష్టపడుదురు. హిందువులవలెనే మహమ్మదీయులు గూడ, ఈ యవకాశమును వదలుకొని చిరకాలమింకను పారతంత్ర్యమున బడియుండవలసివచ్చును.

పంజాబు ప్రధాని యగు సర్ సికందర్ హయత్ ఖాన్ గారును, బెంగాలు ప్రధానియగు ఫజుల్ హక్కుగారును ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభమును తొలగించుటకొనర్చుచున్న కృషిని హర్షింపని వారుండరు. జిన్నాగారి బెదరింపులకు జడియక, వారు తమ యభిప్రాయముల ననేకసమయములయందు వెల్లడించియుండిరి. దేశమునగల రాష్ట్రీయ ప్రభుత్వములను కేంద్ర ప్రభుత్వమునుగూడ పునర్నిర్మాణ మొనర్చుట అవసరమని సికందర్ హయత్ గారు మొన్ననే హెచ్చరించిరి. వీరుభయులును, నిన్న రాజప్రతినిధిని కలసినపుడీవిషయమై తమ యభిప్రాయముల దృఢముగ దెలిపి యుందురు. ప్రస్తుత రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు ఫజుల్ హక్కుగారు కొన్ని సూచనలను గావించినట్లును దెలియుచున్నది.

అయినను ఈ సంప్రదింపులవలన రాజప్రతినిధి వైఖరియం దెక్కువ మార్పు గలుగునని తలంచుట కవకాశము గనుపింపదు. హిందూముహమ్మదీయ వివాదములను వారు కేవలమొక పాకుగ నుపయోగించుకొనుచున్నారే గాని, నిజముగ వారికి ప్రభుత్వాధికారమును భారతీయుల పరమొనర్చు నుద్దేశములేనని ఇటీవల అమెరీగారి ప్రసంగమువలన మరింతస్పష్టమైనది. అధికారమును భారతీయుల కొసగు నుద్దేశమున్నచో, రాజ్యాంగ ప్రతిష్టంభనమును తొలగించుటకు యెన్నియో మార్గాంతరములు బ్రిటిషు ప్రభుత్వమువారికే గోచరించియుండెడివి. ఇట్టి పరిస్థితులలో ఫజుల్ హక్కు, సికందరు హయత్ ఖాన్ గార్ల ప్రయత్నముల వలన, రాజప్రతినిధి వైఖరియం దేవిధమగు మార్పుగాని వుండునని గాని, వీరు సూచించెడి రౌండుటేబిలు సభలతో ప్రయోజన ముండునని గాని తలంచుటకు అవకాశముగ నుపింపదు. అయినను వీరొనర్చు ప్రయత్నములవలన భారత రాజ్యాంగ సమస్యా పరిష్కారమునకు మహమ్మదీయులు అడ్డు దగులుచుండి రను అపవాదు కొంతవరకు తొలగవచ్చును.

నాగార్జునకొండ స్తూపములు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గము గుంటూరులో కిందటివారము సమావేశమై పల్నాడు తాలూకాలోని నాగార్జునకొండ బౌద్ధవిగ్రహములను స్తూపములను కలకత్తా మ్యూజియమునకు మార్చు నాలోచనను ఖండించుచు తీర్మానించెను. అటుల జేయుట యుక్తముగనున్నది. భారత ప్రభుత్వము ప్రాచీన చారిత్రక ప్రాముఖ్యము గల విగ్రహములను స్తూపములను భద్రముగ నొక కేంద్రప్రదర్శనాలయమునం దుంచవలెనని యుద్దేశించియుండవచ్చును. కాని కొంతకాలముక్రింద వీని ని దూరస్థలములకుదీసికొనిపోవుటవలన ప్రమాదవశమున శిథిలము గావచ్చుననియు, అక్కడనే యొక మ్యూజియమును నిర్మించినయెడల యుక్తముగ నుండుననియు నొక ఆలోచన యుండెను. గుంటూరులో మ్యూజియమును నిర్మించి వాని నక్కడకు మార్చుటకు గూడ అవి శిథిలమగునేమో యనియే భయపడిరి. అట్టి పరిస్థితిలో నిపుడు ఆంధ్రదేశమున చారిత్రకప్రసిద్ధి గాంచిన యీ బౌద్ధస్తూపములను కలకత్తా మ్యూజియమునకు మార్పుజేయు నాలోచన యేల కల్గెనో యూహింపజాలకున్నాము. పురావస్తు పరిశోధన శాఖవారును వీనిని భద్రముగనుంచు నుద్దేశముతో నుందురు గావున నాగార్జునకొండవద్దనే యొక మ్యూజియమును నిర్మించి అందు వీటినెయడల ఆ మండలములందలి చారిత్రకవస్తుజాలము నంతను సమకూర్చవలె నని ప్రభుత్వమునకు సలహా నీయదగును. ప్రభుత్వమువారు యీ సందర్భమున దమ విధానోద్దేశములను వివరించుచు ప్రకటించుట భావ్యము. ఆంధ్రదేశమునందలి మండలము లన్నియును చారిత్రక ప్రసిద్ధిని గాంచినవి. అందుకు నిదర్శనములుగనుండు వస్తుజాలమునంతను ప్రదర్శించుటకు పురావస్తు పరిశోధనాలయమును ప్రతి మండలమునందును నిర్మించు విషయమును భారత ప్రభుత్వమువా రాలోచింపదగును. ఈ విషయమున రాష్ట్రీయప్రభుత్వమును ఆలోచింపదగియున్నది.

యుద్ధానంతర ప్రపంచనిర్మాణము

మిత్రమండలి విజయంతో గట్టు మార్పులు

స్మట్సు సేనాని అభిప్రాయములు

ప్రెటోరియా, మే 13:—

"భవిష్యత్స్వరూపము"నుగురించి సోమవారం రాత్రి రేడియోలో ఉపన్యసించుచూ దక్షిణాఫ్రికా ప్రధాని స్మట్సు సేనాని "యుద్ధానంతర ప్రపంచ నిర్మాణమున యునైటెడు స్టేట్సు పాల్గొనుట చాలా ముఖ్యావసరమ"ని చెప్పెను.

యుద్ధం మూడువిధాల ముగియవచ్చును. 1. సైనికంగా అటుఇటు తేలక ప్రతిష్టంభన మేర్పడుట (2) జర్మను విజయము; (3) మిత్రమండలి విజయము.

మూడవది, అనగా మిత్రమండలి విజయం సంభవించినప్పుడు, నూతన ప్రపంచ స్వరూపం గురించి స్మట్సు సేనాని మాట్లాడుచూ, పూర్వకాలంలో శ్రీసనగర రాజ్యము ఎట్లు అంతమొందెనో, ఆవిధంగానే చిన్నచిన్న స్వతంత్ర రాజ్యాలుండే కాలం పోయిందని

అన్నారు. యావజ్జీవమును, చరిత్రను, ప్రధానంగా ఏకకీతిగ నడిపించుపరిణామము వలెనే, ఎక్కువమంది జనం ఒకటిగా ఒకటిగా చేరగలరు. జీవిత నీతిసూత్రాలు, రాజకీయతత్వము ఒకటేరీతిగ కలిగి, భాషా సారస్వత సంబంధము గట్టిగా గలిగినబ్రిటిషు కామన్వెల్తు, యునైటెడుస్టేటు కేంద్రబృందముగా నుండును. వాటి తర్వాత, హిట్లరుకు బలియైన ప్రజాస్వామికములు, తుల్యస్వభావము గల మరికొన్ని రాజ్యములు వచ్చును. ఈ ప్రపంచసంఘము నిర్మాణాత్మక మైనవిధానముల ననుసరించును. పాతశత్రువుల పట్ల కసిపట్టదు. కసితో ఏచర్యకు పూనుకొనదు. ఈ నిర్మాణమునందు ముందంజవేసే విషయం యునైటెడు స్టేట్సు వైఖరిపై ఆధారపడి యుండును. ఒక ప్రపంచసంస్థ ఎంత అవసరమో, అందులో యునైటెడు స్టేట్సు చేరియుండడం అంత అవసరం. దీనం చెవి యునైటెడు స్టేట్సు అధీనంలో ఉన్నది. ప్రపంచం కల్లోలము, బాధనుండి తప్పించుకొనగలుగుద్వారమును యునైటెడు స్టేట్సు తెరుచుగాక, యని స్మట్సు సేనాని అన్నారు.

ఇరాకు స్వాతంత్ర్యము

రషియావాగ్దానము చేయలేదు

ఇరాకు రషియాల క్రొత్త సంబంధముయొక్క వివరణము

మాస్కో, మే 13:—

రషియాప్రభుత్వ వార్తాసంఘమిట్లు ప్రకటించినది.

రాయబారి నొకరిని నియమించి రషియా తనతో సంబంధము పెట్టుకొనవలెనని ఇరాకు 1940 లో కోరెను. కాని అరబు దేశముల స్వాతంత్ర్యమును రషియా గుర్తించినగాని ఇట్టి సంబంధ మేర్పడుటకు వీలులేదని ఒకమరతు పెట్టెను. సంబంధ మేర్పరచుకొనుట తనకిష్టమేగాని మరతు కంగీకరించవలెనని కోరుచో తానంగీకరింపజాలనని రషియా స్పష్టముగా తెలియజేసెను. అందువల్ల అప్పుడీవిషయమై జరుగుచుండిన రాయబారములు ఆగిపోయెను. ఈ తేప ఇరాకు అట్టి మరతు పెట్టక పోవుటవల్ల ఈవిషయమై అంగీకారము కుదిరినది.

అట్లాంటిక్ యుద్ధములో జయించుచో

విజయము నిశ్చయము

హాలిఫాక్సు ప్రభువు ప్రసంగము

ఇంగ్లండు విమానబలము హెచ్చుచున్నది

కన్సా, మే 13—

అమెరికా సంయుక్త రాష్ట్రములలో బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సు ప్రభువుగారిట్లు ప్రసంగించిరి:—

"అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి బయలుదేరి ఇంగ్లండుకు యుద్ధసామగ్రి బాగావుచున్నది. ఇది ఇంగ్లండు చేరకుండ నడిసముద్రములో ముంచుటకు శత్రువు ప్రయత్నించుచున్నాడు. ఈవిధముగా సాగుచున్న అట్లాంటిక్ యుద్ధములో ఇంగ్లండు విజయము కాంచుచో, అమెరికా సంయుక్త రాష్ట్రములు పంపుచున్న విమానముల మూలముగా నానాటికి అధికమగుచున్న తన విమాన బలముతో ఈ ప్రపంచ యుద్ధములో విజయము గాంచగలదు. అట్లాంటిక్‌లో విజయముతో ఈ యుద్ధము మనకనుకూలముగామగుచున్నది.

ఇంగ్లండు విమానబల నౌకాబలములకు ఇంగ్లండు అమెరికా సంయుక్తరాష్ట్రముల సమష్టి ఆయుధోత్పత్తి తోడగుచో, యుద్ధములో విజయము చేకూరదగుట వట్టిమాట. ప్రపంచములో నాగరికతను నియంతలు నాశనము చేయకుండ కాపాడుటకే మేము యుద్ధము చేయుచున్నాము. నియంతలుచేయుచున్న కృత్యములు రాక్షసములు యుద్ధము చాలించి మేము జర్మనీతో సంధి చేసికొనుట అసంభవము.

యుద్ధము ఎట్లు ముగిసిన మాకేమని అమెరికా సంయుక్తరాష్ట్రవాసు లూరకుండుటకు వీలులేదు. యుద్ధఫలితము ఇంగ్లండులోని స్త్రీ పురుషుల కెంత ముఖ్యమో అమెరికా సంయుక్త రాష్ట్రవాసులకు గూడ అంత ముఖ్యము. ఇంగ్లండులో జర్మనుల పరిపాలన యేర్పడి, ఆ దేశపు నౌకాబలము నాశనమైనను అమెరికా సంయుక్తరాష్ట్రములకు ముప్పుకలుగదనుట, యూరోపు దేశములను హిట్లరు జయించిన తనకేమని ఇంగ్లండుభావించి ఊరకుండియుండిన యెంత వివేకముగా నుండునో, అంత వివేకముగా నుండును."

జపానును ఓడించుటకు చైనా చాలును

చైనాకు ఆయుధములు పంపవలెను

చియాంగుకేషేక్‌గారి విజ్ఞప్తి

లండను, మే 12:—

మిత్రరాజ్యములను చైనా అధిపతి యగు చియాంగుకేషేక్‌గారిట్లు విజ్ఞప్తిచేసిరి:—

"ఇంగ్లండు అమెరికా సంయుక్తరాష్ట్రములబోటి మిత్రరాజ్యములు చైనాకు ఆర్థిక సహాయము ఆయుధసహాయము చేయుచో, జపానును చైనా ఓడించగలదును. తమశక్తి వలన జపానును ఓడించుటకు ఆదేశములు తమ సైన్యములను పంపనవసరములేదు."

చైనాకు క్రొత్తబ్రిటిషురాయబారి వచ్చుచున్నాడు. ప్రాతరాయబారికి ఫీడ్కోలొసగుసందర్భమున చియాంగుకేషేక్‌గారీ ఉపన్యాసము గావించిరి.

షాంఘేలో దురంతము

షాంఘే, మే 12:—

షాంఘే అంతర్జాతీయ ప్రదేశములో చియాంగుకేషేక్‌గారి కనుకూలముగా నడుచుచున్న కోర్టులో ఉద్యోగులపై ఆరాచకులు దాడి జేసిరి. ఒక న్యాయమూర్తిని మరియొక న్యాయమూర్తియొక్క భార్యను బిడ్డలను ఎత్తుకొని పోయిరి.

భారతపత్రికాధిపతుల స్థాయిసంఘసభ

సిమ్లా, మే 12:—

"భారతపత్రికాధిపతుల స్థాయిసంఘ సభయీనెల 30 వ తేదీని సిమ్లాలో జరుగుతుంది. చాలాపత్రికల సంపాదకు లిపుడు మలయాలో వున్నారు. వారు యీనెల 30 తేదీలోగా యిండియాకు రాజాలరు గనుక 30 వ తేదీని స్థాయిసంఘ సభను జరుపుటకు యేర్పాటు చేయబడెను. సిమ్లాలో బసలు దొరకడం చాలాకష్టం గనక యీసభకు రాగోరేవారు తామే తేదిని యెంచెయినులో సిమ్లాకువచ్చేదిన్నీ వారికి కావలసిన యేర్పాటులను నాకుగాని సిమ్లాలో హైదరాలేలోవున్న బి. శివరావుగారికి గాని వెంటనే తెలియజేయవలెను. సభ్యులందరికి విడివిడిగా నోటీసులు పంపబడెను. అవిక్రమంగా వారికి చేరుతాయి. ఈసభలో చాలా ముఖ్యవిషయాలను గురించి చర్చ జరుగుతుంది. గనక సభ్యులందరు ముఖ్యముగా రాగోరుదును. అధ్యక్షుడు కె. శ్రీనివాసనుగారు యీనెల 29 వ తేదీని సిమ్లాచేరుతారు" అని కన్వీనరు ప్రకటించాడు. (ఆ. ప్రె.)

* * *

మహాత్ముని వ్యాసాలనుగురించి తకరారు

(మా ప్రత్యేక విలేఖరి)

"గాంధిమహాత్ముని వ్యాసాలను గవర్నమెంటు ఫీపు ప్రెసు అడ్వయిజరు ఆమోదించకపూర్వం పత్రికలలో ప్రకటించగూడదని దొరతనంవారు చెప్పారు. దీనికి పత్రికాధిపతుల సంఘంవా రంగీకరించారు. దీనికి విరుద్ధంగా కొన్ని పత్రికలు మహాత్ముని వ్యాసాలను ముందుగానే ప్రకటించాయి అని అధికారులు సంఘంవారికి వ్రాశారు. ఇది చాలా ముఖ్యమైనవిషయం. దీనినిగురించి స్థాయిసంఘసభలో ముఖ్యంగా చర్చజరుగుతుంది.

గాంధిమహాత్ముని వ్యాసాలమీద పరిశీలన పుచ్చుకూడదని స్థాయిసంఘ సభ్యులలో కొందరంటున్నారు. ఆగ్రా పైకి పత్రిక కేసు నేమనలు హెరాల్డు పత్రికకు నోటీసు మొదలైన విషయాలను గురించి కూడా చర్చజరుగుతుంది.

హిట్లరు - డార్లన్ సమావేశము

సమావేశ స్థలము తెలియదు

బర్లిన్, మే 13:—

విచీప్రభుత్వ మంత్రియగు అడ్మిరలు డార్లనుగారు నేడు హిట్లరును కలిసికొని మాట్లాడిరి. అపుడు రిబ్బెన్‌ట్రాప్‌గారు హాజరైయుండిరి. సమావేశము ఎక్కడ జరిగెనో తెలియదు.

సోమవారంరాత్రి శత్రు విమానదాడులు

లండను, మే 13:—

సోమవారంరాత్రి బ్రిటనుపై జర్మనువిమాన సంచలనము అల్పంగానుండెను. వైరృతి ఇంగ్లాండులో ఈస్టు ఆంగ్లియాలో, ఇతరత్ర కొన్నిచోట్ల కొద్దిబాంబులు వేయబడెను. నష్టం అల్పం. మొత్తం జనహానితక్కువ. ఒక జర్మనువిమానము నాశన మొనర్చబడెను.

సోమవారంరాత్రి బ్రిటిషు విమానములు. మ్యూనిచ్‌పై నుకెట్టి దాడిజరిపినవి.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

గాంధిక వాదానికి పట్టుగొమ్మగా ఉన్న ఆంధ్ర సాహిత్య పరిషత్తు స్థాపకులు జయంతి రామయ్య పంతులుగారు, వ్యావహారిక భాషావాదాన్ని లేవనెత్తి పెంచి నవ్య సాహిత్యాన్ని ఆంధ్రలోకాని కందజేసిన గిడుగు రామమూర్తి పంతులుగారు చనిపోయిం తరువాత వారి వాదాలుగూడా చనిపోకుండానే ఉన్నయి. అయినా డా॥ చిలుకూరి నారాయణరావుగారు ధైర్యంగా యీ రెండు పరిషత్తులను యేకం చేయాలనీ, రెండు వాదాలకు సమన్వయం చేయాలనీ, చెన్నపట్నంలో అందుకొక సమావేశం జరపాలనీ, అక్కడ అందుకు దగ్గ ప్రణాళికను సిద్ధం చేసి తెలుపుకుంటా మనీ తమ ఆంధ్రమహా సభోపన్యాసాన్ని వివరిస్తూ వ్రాసిన లేఖను మేము కిందటి ఆదివారం ప్రకటించాము. వారి ప్రయత్నాలకు తగ్గ ప్రోత్సాహం ఆంధ్రసాహితీ లోకంలోనుంచి బయలుదేరుతుందనే ఆశిస్తాము.

* * *

ఏ దేశంలోను సాహిత్యం ఒక్కవిధంగా నడవలేదు. ఆంగ్ల సారస్వతం ప్రతిశతాబ్దంలోను యేవిధంగా పరివర్తన పొందిందో ఆ చరిత్రను జదివినవారు తెలుసుకొనే ఉంటారు. అక్కడగూడా అనేక రకాలరచనలు బయలుదేరినయి. నవ్యసాహిత్యమే అక్కడగూడా ప్రాధాన్యంలోకి వచ్చింది. కాలాని కెవరున్ను తోడుగనీవలేరు గదా! కాలాన్ని బట్టి భావాలు, ఆశయాలు మారుతూ ఉంటయి. అవి ఆయా వాఙ్మయంలో ప్రతిఫలిస్తూ ఉంటయి. అట్లాంటిదే మన నవ్యసాహిత్యంలో కనబడుతూ ఉంటుంది. ఇక్కడగూడా మంచి సంస్కారం ఉన్నవారు రచించే రచనలే రాణిస్తున్నయి. అటువంటి కవులనే, రచయితలనే లోకం ఆదరిస్తున్నది.

* * *

ఉభయవాదులకు ముఖ్యంగా భేదం వారు వాడే భాషావిషయంలోనే వచ్చింది. ఆ విషయాన్నే డా॥ చిలుకూరి నారాయణరావుగారు విమర్శించారు. నిఘంటువుసంగతి గూడా వారు సూచించారు. అయితే ఉభయత్ర పట్టుదలలు పోవలసి ఉంటుంది. యెవైనా భాషాసేవజేయటమే పరమావధిగా యెంచి పనిచేయాలి. ఎవరివాదాన్ని వారు సమర్థించుకోటానికి యేవో కొన్నిరచనలను ప్రకటించటమే గాకుండా మన ఆంధ్రభాషకు ప్రమాణంగా ఉండే చరిత్ర నిఘంటువు తయారు గావలసిన అవసరం ఉంది. ఈపని సక్రమంగా క్షుణ్ణంగా జరగాలంటే అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఒక్కటే ఉండాలి. అందులో యీ వివిధవాదాలవారికి స్థానముండాలి. అటువంటి పరిషత్తు యేర్పడితేనే ఆంధ్రసాహిత్య పౌరభ్యం నానాటికంతాలకు ప్రసరిస్తుంది. విశాలభావాలు యేర్పడతయి.

* * *

వ్రతాచారిఉద్యమజనకులైన శ్రీజి. ఎస్. దత్తు ఐ. సి. యస్. గారు గత సంవత్సరం అక్టోబరుమాసంలో మద్రాసులోను, తమిళ, ఆంధ్ర దేశాల్లో వివిధపట్టణాల్లోనూ గావించిన ప్రదర్శనాలు ఇంకా ప్రజలు మరచిపోయి ఉండరు.

సత్యం, విజ్ఞానం, కృషి, ఐకమత్యం, ఆనందం ఇవి వ్రతాచారుల పంచ వ్రతాలు. భారతదేశ ప్రజల్లో సమాన సంస్కారాన్ని సాధించాలనీ, వివిధజాతులను, కులములను ఏకం జెయ్యాలనీ వీరి లక్ష్యాలు. ఈ రెండూ తీరని కోర్కెల్లా కనిపిస్తాయి. శ్రీ పుల్లారెడ్డిగారు చెప్పినటుల ఈ ఉద్యమ అధినేతలు ఈ సందర్భంలో తలచినంత విజయం చేకూరకపోయినా, గ్రామీణులకు, బాలబాలికలకు ఈపరిశ్రమ, ఈఉద్యమం, ఈగ్రామీణ పదాలు నూత్న ఉత్సాహాన్ని, నూత్న తేజాన్ని, నూత్న ఆనందాన్ని చేకూరుస్తాయ్యనేందుకు సందేహంలేదు.

* * *

అయితే దక్షిణభారతానికి అనువయినట్లుగ ఈ ఉద్యమాన్ని తీర్చి దిద్దాలి. ఇందుకు పూనమల్లి శిబిర నిర్మాణసంఘమునకు అధ్యక్షులుగ నియమింపబడిన శ్రీ మంత్రిప్రగడ నరసింహంపంతులుగారి ప్రోత్సాహంవల్లా, ఈ ఉద్యమంలో నిరంతర ఉత్సాహాన్ని జూపుతూ, తమ కార్పొరేషనులోని ఒక ఉపాధ్యాయుని కలకత్తా శిబిరానికి పంపి, తర్ఫీదు నిప్పించి, పూనమల్లి శిబిరానికి ఆయనసేవను లభింపజేసి, కార్పొరేషను పాఠశాలల్లోగూడా వ్రతాచారి శిక్షణాన్ని ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నాలు చేస్తున్న శ్రీ పుల్లారెడ్డిగారి పర్యవేక్షణవల్లా జాతీయ గీతాలువ్రాసి, నిద్రాణమై ఉన్న ఆంధ్రజాతిని మేల్కొల్పి, నూత్న జీవాన్ని పోసిన శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణగారి గేయరచనలవల్ల ఈ ఉద్యమం ఆంధ్రదేశంలో వ్యాప్తిచెందడానికి ప్రబలమైన సాధనాలు ఉన్నాయి.

* * *

అయితే ఇందుకు ప్రజలసహకారం, ప్రభుత్వసహాయం అవసరం. శిబిరంలోచేరిన శిష్యులలోనూ, ఆర్గురుమాత్రమే ఆంధ్రజిల్లాలనుంచి వచ్చారంటే ఇంకా ఇంతకన్న మన ప్రజలు ఈఉద్యమంపట్ల ఎక్కువఆదరాన్ని, ఉత్సాహాన్ని, గనపరచాలని చెప్పవలసివస్తుంది. ఎట్లాఅయినా ఈచేరిన ఆర్గురే ప్రారంభకులు చెప్పినట్లు మతప్రచార దీక్షతో ఈఉద్యమ వ్యాప్తికి కృషిచెయ్యవలసి ఉంది. వీరి మెలకువ పైననే చాలవరకు ఈ ఉద్యమ భవిష్యత్తు ఆధారపడిఉంది. ఇదిగాక, ఆంధ్రదేశంలో నడిబొడ్డు అయినచోట ఒక శిబిరాన్ని పెట్టి వ్రతాచారులను తర్ఫీదు చేయడం అవసరం.

* * *

ఈ ఉద్యమం ఖండఖండాంతరాలకు వ్యాపించి వంగరాష్ట్రంలో వేళ్లపాతుకొని వంగరాష్ట్ర ప్రభుత్వంయొక్క స్థానికసంస్థలు ప్రజలయొక్క ఆదరాభిమానాలను చూరగొని యావద్భారతదేశంలో నెలకొనడానికి సూచనలు కొన్ని కనిపిస్తుండగా మద్రాసు ప్రభుత్వంవారు దీన్ని 'పరాయి' దాన్నిగ పరిగణించి నెట్టివేయడం శోచనీయం. తాము హాయం చెయ్యడంలేకపోగా, సహాయం చెయ్యవచ్చే స్థానికసంస్థలను అదలించడం యోగ్యంగా లేదు. ఇది బేడెన్ పవల్ స్కౌటు ఉద్యమానికన్న పరాయిదా?

* * *

అయినా మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షులయిన సర్ మహమ్మదుఉస్మాన్ వంటి విద్యావేత్తలయొక్క, అధికారఅభిమానాలు చూరగొన్న కమిషనరు పుల్లారెడ్డివంటివారి ప్రోత్సాహంతో ప్రభుత్వం ఈఉద్యమం ఎడ తేలకుగల ఉదాసీన భావాన్ని పోగొట్టుకుంటారనీ, ఈఉద్యమం విచ్ఛిన్నాలు లేక ప్రజల, ప్రభుత్వం యొక్క అభిమానానికి పాత్రమై, వ్యాప్తిచెంది విజయవంతం అవుతుందని ఆశిస్తున్నాం.

అమెరికా యుద్ధనావల తైనాతీ

రెండువారాలలో నిర్ణయమగును

ప్రెసిడెంటు రూజువెల్టుగారు ఉపన్యాసం మానుకొనుట

అమెరికా సెనెటుసభలో చర్చింపబడు తైనాతీచట్టము

అమెరికా పత్రికల అభిప్రాయములు

అక్షరాజ్యాలనావలను అమెరికా ఉపయోగించుట

వాషింగటను, మే 12:—

ప్రెసిడెంటు రూజువెల్టుగారు అమెరికను రాజ్యాలసభలో 14 తేదీని ఉపన్యసించరు. కాని, 27-5-41 తేదీని అమెరికాప్రజలను ఉద్దేశించి ఇష్టాగోష్టి ఉపన్యాసం రేడియోలో చెప్పెదరు. బ్రిటిషుసరకుల నావలకు అట్లాంటిక్కు సముద్రంలో అమెరికను యుద్ధనావలు తైనాతీగావెంట పంపబడవచ్చును. అను విషయమై అమెరికా సెనెటుసభలో ఒక చిత్తుచట్టము చర్చింపబడు సందర్భములో నిర్ణయింపబడును. అమెరికను రేవులలోఉన్న అక్షరాజ్యాల నావలను పరాజితరాజ్యాల నావలను అమెరికా ప్రభుత్వం వశపరచుకొని ఉపయోగించిరి. ఆ నావలమీద ఇంగ్లాండుకు సరకులను పంపించువిషయమై ఆ చిత్తుచట్టము ఉద్దేశింపబడినది.

రెండువారాలలో అమెరికను యుద్ధనావలు అట్లాంటిక్కు మహాసముద్రములో పనిసాగించును అని అమెరికా శాసనసభ్యులు తలంచుచున్నారు.

వాషింగ్టన్, మే 13:—

అమెరికా రాజ్యాల సభలో రూజువెల్టుగారు బుధవారంనాడు ఉపన్యసింపరు. వారు ఎందుచేత ఉపన్యసింపజాలరో కారణం తెలియడంలేదు. వారి అనారోగ్యస్థితి కారణంకాదు. రూజువెల్టు ఉపన్యసించే యెడల చాలా ముఖ్యమైన ఉపన్యాసము ఒకటి సంగవలసియుండును. రూజువెల్టు చెప్పబోవు విషయములకు యీవరకే కర్నలు నాక్సుగారు, కాడ్లెలు హల్లుగారు, స్టీంసను గారు యీవరకే వాండీ ప్రస్తావనచేసిరి. కాని యీ పడిమీదుకు యుద్ధపరిస్థితులలో రూజువెల్టుగారు యింత ముఖ్యమైన విషయములను గూర్చి యుపన్యసింపదలంచుకోలేదు. ప్రజలు గంపెడాశతో ఉన్నారు కాని రూజువెల్టు చెప్పబోయేది ప్రజలకు ఆశాభంగకరము కావచ్చును.

బ్రిటిషు నౌకావిఘాతములగూర్చి పత్రికలు గోలపెట్టుచునేయున్నవి. ఇంగ్లాండుకు నావలనుపంపించి వానివెంట కాపలాగా యుద్ధనావలను పంపవలసియుండును. కాని అధమపక్షము మామూలునావలనైన సప్లయి చేయుట కర్తవ్యం. చివరివరకు ఇంగ్లాండు శత్రువునెదిర్చి పోరాడజాలక అలసిపోయిన సందర్భంలో అమెరికా నాజీ కత్తికట్టి పోరాడవలసివచ్చును. కనుక వచ్చేసంవత్సరం అమెరికా యుద్ధరంగంలోకి దిగవలెనంటే అమెరికను యుద్ధనావలను ఇప్పుడప్పుడే వ్యర్థముగా నాశనం చేసికొనజాలము అని అమెరికను పత్రికలలో కొందరు వ్రాస్తున్నారు.

బ్రిటిషు నావలకు సంరక్షణగా వెంటనే అమెరికనుయుద్ధనావలను పంపనియెడల ఇంగ్లాండుకు సరకులసప్లయిలేక స్తంభించి పోవును. ఆంగ్లదేశములోనివారు చాలా దురవస్థలపాలగుదురు. ఇంగ్లాండుకు అమెరికా చేయగల్గినసహాయమంతా చేస్తుందిగాని అసలు యుద్ధంలోమాత్రం దిగకూడదు అనే సిద్ధాంతమునే అమెరికను లింకను ఆశ్రయించుకొని యున్నారు. అమెరికను యుద్ధనావలను బ్రిటిషు నావలవెంట పంపితే అమెరికాకూడా యుద్ధములోనికి దిగినట్లగును.

ఈ సమస్యలవల్ల ప్రెసిడెంటు రూజువెల్టుగారు మనస్సులో కొంత ఆందోళనపడుచున్నారు. ఈ ఆందోళన ఆయన ముఖములో కన్పించుచునే యున్నది.

రూజువెల్టుగారి అస్వస్థతకు కారణము

మనస్సులో వారికి కలిగిన ఆందోళనవల్లనే వారికి జీర్ణకోశము యిటీవల చెడి అస్వస్థత కలిగెను.

14 తేదీని ఎవో పెద్దసంగతులు రూజువెల్టు చెప్పదలంచినాడనుటకూడా పట్టిస్తము. అమెరికాలోని వివిధరాజ్యాలకు సంబంధించిన విషయములను మాత్రము ఆయనమాట్లాడదలంచియుండిరి. ఒకవేళ యీ సభకు వారు రాకపోవడం, ఉపన్యసించకపోవడం బహుశః వారి అస్వస్థతవల్లనే అయియుండగలదు.

అమెరికాయొక్క స్వదేశాంగ వ్యవహారధోరణిని ఏరీతిగా నిర్ణయించవలెనను విషయమై అమెరికాలోని నౌకాపైన్సు కమిటీల ప్రతినిధులు సభచేసి యీ క్రిందిరీతిగా తీర్మానించిరి. యుద్ధంలో మాత్రం దిగకుండా ఇంగ్లాండుకు చేయవలసిన సహాయమునంతను అమెరికా చేయవలెను. అమెరికను యుద్ధనావలను బ్రిటిషునావలతో పంపినయెడల అమెరికా కూడా యుద్ధములో దిగినట్లగును. ఈ కమిటీల ప్రతినిధులసభ అమెరికాలోని ప్రజాభిప్రాయమును నిరూపించుచు నడిపించుచున్నది.

ఇంగ్లాండుకు అమెరికా సమగ్రమైన సహాయము చేయగల్గుటకు యీ క్రింది ఏర్పాట్లు అమెరికాలో చేయబడవలెను.

దేశములో ఉపద్రవకరమైన జరూరుపరిస్థితులు ఏర్పడినవని ప్రభుత్వమువారు ప్రకటించవలెను. అమెరికానుండి ఇంగ్లాండుకు పోవు సముద్రరహదారీమార్గములను విమానరహదారీమార్గములను కాపాడుటకై అమెరికనువిమానదళము నౌకాదళము వినియోగింపబడవలెను. యుద్ధనావలను తైనాతీగా పంపవలెను. తైనాతీ సమర్థమైన సహాయముచేయవలెను. జపానుకు సరకులను అమెరికానుండి రవాణా చేయరాదు. అక్షరాజ్యాల వారికి చేజిక్కిన రాజ్యాల తాలూకు పైకం ఖాతాలలో నిల్వఉన్న యెడల దానిలోనుండి బట్వాడాలు చేయరాదు. అక్షరాజ్యాలవారి తాలూకు రాయబారులు అమెరికాలోచేరి, కొన్నికుట్రలను కుతంత్రములను చేయుచున్నారు. గనుక, ఏవిధముగానైనను వారి తంత్రములు సాగకుండా కట్టుదిట్టము చేయవలెను. అవసరమయితే అక్షరాజ్యాలతో రాయబారుల సంబంధముకూడా విడగొట్టుకోవలెను.

రూజువెల్టుగారు ఆరోగ్యమును పొందుచున్నారు

రూజువెల్టుగారికి వంట్లో ఖులాసాగానే ఉంటున్నది. కాని కొంచెం బలహీనంగా ఉన్నారు. నేడు ఆస్ట్రేలియా ప్రధానియగు మెంజీసుగారితో మాట్లాడగల్గిరి.

మెంజీసుగారు ఒకగంటసేపు రూజువెల్టుగారి పడకవద్దనే కూర్చొండి మాట్లాడిరి. మాట్లాడినమ్మట పత్రికా ప్రతినిధులతో మెంజీసుగారిట్లు చెప్పిరి:—

మా సంభాషణలో ప్రపంచ వ్యవహారాలన్ని మాట్లాడుకొన్నాము. ఏవో కొలది విషయములు మాత్రమే మేముచర్చించలేదు. అమెరికాలోనున్న ఆస్ట్రేలియా రాయబారి కూడ అప్పుడు అక్కడనే మెంజీసుగారితోనే ఉండెను. భూతవర్తమాన భవిష్యద్విషయములను రూజువెల్టుగారున్ను మెంజీసుగారున్ను మాట్లాడిరని కాసీగారు చెప్పిరి. ఇంగ్లాండునుండి అమెరికాకువచ్చిన యీ మెంజీసుగారు చర్చిలుగారి వద్దనుండి ఏవిధమైన సందేశమును తీసికొనిరాలేదు. చర్చిలుగారి అభివందనములను మాత్రము రూజువెల్టుగారి కందజేసెను.

అమెరికా సంకల్పనిర్ణయం

2 వారాలలో బయలుపడును

అట్లాంటిక్కు సముద్రయుద్ధరంగంలో కిదిగును

లండను, మే 12:—

లండనునుండి యీ క్రింది తంతివార్త వచ్చినది:—

ఇంగ్లాండులోని డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రికకు అమెరికాలో న్యూయార్కునగరంలో ఉన్న విలేఖరి యీ క్రిందిరీతిగా మేనెల 10 తేదీని తంతివార్త పంపెను.

అట్లాంటిక్కు మహాసముద్రములో అమెరికనువాగలు రెండువారాలలో జోక్యము కలుగజేసికొనును, అని అమెరికాలోని శాసనసభ్యులు చెప్పుచున్నారు.

త్వరలోనే అమెరికా ప్రభుత్వం చాలా గొప్పవిషయంలో తన సంకల్పనిర్ణయం చేయనున్నది.

ఇంగ్లాండులోని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికకు అమెరికాలోని వాషింగటను నగరమందున్న విలేఖరి యిట్లు తంతివార్త పంపెను:—

ఇంగ్లాండును అమెరికానుండి నావలమీద పంపబడు సరకు క్షేమంగా ఇంగ్లాండును చేరడంలేదు కనుక ఆ బ్రిటిషునావలవెంట అమెరికను యుద్ధనావలు తైనాతీగా పంపబడవలెను అనే సంకల్పం అమెరికాలో హెచ్చుచున్నది. బ్రిటిషు నౌకానష్టవివరములను చాలాతగ్గించి సెనెటరు వాడెంబర్గుగారు చెప్పిరి ఆలాగున తగ్గించి చెప్పినందుకు అతనిని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

అమెరికా నౌకాదళకమిటీ చెయిర్మను అను రియరు అడ్మిరలులాండుగారు సరియైన బ్రిటిషు నౌకానష్టములను సరిగా తెలియజేసియున్నారు.

బ్రిటిషువారికి సహాయంచేస్తే ఇప్పుడే సకాలంలో చెయ్యాలి. పూర్తిగా మునిగిపోతున్నప్పుడు సహాయం చేసినా లాభం లేదు.

ఉపాయంలేదు

అమెరికా నుండి ఇంగ్లాండుకు వచ్చే నావలను మామూలుగా వచ్చే త్రోవతప్పించి మరొక మార్గంమీదుగా తీసికొనిపోయిన యెడల బ్రిటిషునౌకానష్టం చాలా తగ్గగలదు అని లండనులో బ్రిటిషు అధికారులు చెప్పుచున్నారు.

అమెరికా రేవులలోని విదేశీయనావలు

అమెరికా రేవులలో చిక్కువడియున్న అక్షరాజ్యాల నావలను పరాజిత రాజ్యాల నావలను అమెరికా ప్రభుత్వం వశపరచుకొనవలెను విషయమై అమెరికా సెనెటు సభలో చర్చింపబడును. ఈబిల్లు చర్చను బట్టి అమెరికా యొక్క వ్యవహార విధానం విమర్శింపబడును.

జర్మనీ అధిక్షేపణ

అమెరికా రేవులలోనున్న జర్మనునావలను అమెరికా ప్రభుత్వం వశపరచుకొనుట అక్రమమని అధిక్షేపించుచు జర్మను ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి మరొకమారు తెలియజేసినది. అమెరికాలోని నిర్లిప్తపక్షమువారు యుద్ధప్రసక్తి అమెరికాకుకూడదని అమెరికా ప్రభుత్వంతో వాదించుచున్న యీ తరుణములో హిట్లరు యీ అధిక్షేపణను తిర్గి సాగించెను.

బ్రిటిషు నావలకు తైనాతీగా అమెరికను యుద్ధనావలను పంపించడం పద్ధతిలోకి దిగవలెనంటే, అట్లాంటిక్కు సముద్రమార్గములలో అమెరికను యుద్ధనావలు కాపలాకాయడం పద్ధతి పనికిరాదు. కాపలాపద్ధతి తైనాతీ పద్ధతిలోనికి మారకుండా ఉంటుందా అనే విషయమై రూజువెల్టుకంకు స్థిరాభిప్రాయం ఏర్పడలేదు.

అమెరికాప్రభుత్వ శాసనసభయందు అత్యధికసంఖ్యాకులు తైనాతీ నావలను పంపవలెననే యెడల అందుకు రూజువెల్టు తప్పక పూనుకొనగలడు.

కార్డెలుహుల్లుగారి అభిప్రాయం

వాషింగటను, మే 12:—

అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెలుహుల్లుగారు సెనెటుసభకు సంబంధించిన వ్యాపారశాఖాకమిటీకి యీక్రిందిరీతిగా ఒకలేఖ వ్రాసిరి.

అమెరికా రేవులలో ఉన్న పరాజిత రాజ్యాల నావలను అక్షరాజ్యాల నావలను అమెరికా ప్రభుత్వం వశపరచుకొని వినియోగించుకొనుటలో ఎట్టి ప్రతిబంధక నియమములను ఉండరాదు.

రియరు అడ్మిరలు లాండుగారు సదరు కమిటీముందట గతవారం సాక్ష్యమొసంగుచు ఇట్లు చెప్పిరి:—

ఈ నావలలో సరుకు వేసి ఇంగ్లాండుకు రవాణా చేయవలెను. యుద్ధరంగమైన సముద్రప్రాంతాలలో ప్రయాణం చేయునప్పుడు అమెరికా ప్రభుత్వపు జెండాతో సదరునావలు ప్రయాణం చేయవలెను. అట్టి ప్రాంతాలు ఏవో అమెరికా తాత్కాలిక నిర్ణయచట్టములో పేర్కొనబడినవి.



బ్రిటిషు పార్లమెంటు భవనం ఛాయాపటం. నాజీ బాంబులచే యీ భవనం కొంతభాగము నాశనమైనది.

అమెరికా యుద్ధములో దిగును

జపానుపత్రిక అభిప్రాయము

టోకియో, మే 12:—

యూరోపుయుద్ధము మరికొంతకాలము కొనసాగునో అమెరికా సంయుక్తరాష్ట్రములు ఇంగ్లాండు పక్షమున తప్పక యుద్ధములో దిగునని చెప్పగలమో అను ప్రముఖము జపాను పత్రికలో సుప్రసిద్ధులగు కియోసావాగారు వ్రాసిరి.

అమెరికాకు గత్యంతరంలేదు

కర్నలు నాక్సుగారి యుపన్యాసం

వాషింగటను, మే 13:—

అమెరికాలో వాషింగటను నగర మందు మిలిటరీ ఇంజనీర్ల స్కూలు సొసైటీలో సోమవారం రాత్రి అమెరికా నౌకాశాఖా కార్యదర్శియగు కర్నలు నాక్సుగారిట్లుపన్యసించిరి:—

అమెరికా ఏమిచేయదలంచినదో ఇప్పుడు నిర్ణయం కావాలి. అక్రమదండయాత్రలను సాగించే రాజ్యాన్ని ఎదిరించి పోరాడవలెను. లేదా, బాహ్యప్రపంచంతో మనకు సంబంధంలేదని అమెరికా విడిపోవాలి. లేదా, జర్మనుల బలానికి అమెరికా లొంగిపోవాలి ఈ మూడు మార్గాలలోను మొట్ట మొదటి మార్గమే నిర్బంధవిధిగా మన కర్తవ్యముగా కన్పించుచున్నది. శత్రువును తగినంత బలంతో ఎదిరించాలి. శత్రువును పారద్రోలవలెను ఓడించవలెను.

ఇంగ్లాండుకు పంపబడే సరకుల నావలకు అమెరికను యుద్ధనావలను తైనాతీగా పంపించడంవల్ల ప్రయోజనం లేదు. అంతకన్న క్రొత్తరకపు సంరక్షణో పాయములను మనము అవలంబించి ఇంగ్లాండుకు భద్రంగా ఆయుధ సాగనములను చేర్చవలెను.

రష్యాను నమ్మరాదు

జపానుపత్రిక హెచ్చరిక

ఆసియా ఆక్రమణకు రష్యాకు జర్మనీ హక్కునగునని భయము

టోకియో, మే 12:—

జపాను సైనికాధికారులు ప్రచురించు కోకుమిన్ అనుపత్రిక యిట్లు వ్రాసినది:—

"జర్మనీకి రష్యా ఇప్పటికన్న ఎక్కువగా సప్లయిలు పంపునట్లును, అందుకు ప్రతిఫలముగా ఆసియాదేశములను ఆక్రమించుకొనుటకు జర్మనీ, రష్యాకు హక్కునగునట్లును, ఆ రెండు దేశములు ఒడంబడికకుదుర్చుకొనుచో జపాను అందుకు సమ్మతింపజాలదు. కొన్నిలాభములు సంపాదించుకొను నిమిత్తం ఒకదేశ మింకొకదేశమునకు కొంత ప్రదేశము దానము చేయదలచినను, కొన్ని దేశముల నాక్రమించుకొనుటకు హక్కునగదలచినను జపాను అన్నుచెప్పకుండ నుండజాలదు!"

జపాను విజయములు

పోర్టార్థర్ చోలను పట్టుకొనుట

చైనాకు విదేశములనప్లయిలు చేరకుండ అరికట్టుటకు

టోకియో, మే 12:—

జపాను సైనికదళములు నౌకాదళములు కలసి కాంటనుకు ఆగ్నేయమునవున్న పోర్టార్థర్ చోలను పట్టుకొనెనని జపాను సైనిక ప్రకటనలో కలదు. పైచో రెండునదులు కలియుచోటనున్నది. పోర్టోను ఇదివర కొకమారు జపానువారు పట్టుకొనినను అంతముఖ్యము లేనస్థలముకానదని భావించేసిరి. మరల ఇప్పుడు పట్టుకొనిరి.

దక్షిణ పసిఫిక్ రాజ్యములమీద జపాను దండయాత్రకు ఫార్మోసా కేంద్రముగానుండునని ఫార్మోసా వైస్రాయి చెప్పెను.

పార్లమెంటుకు వేరేభవనం సిద్ధం

(ఆ)

కామన్సు, ప్రభువులసభ మావసాలుగానే జరుగును

సప్టమును చర్చిల, గ్రీన్‌వుడ్ గార్లు పరిశీలించుట

పోలిషు ఉపప్రధాని శనివారంరాత్రి గాయపడెను

లండను, మే 12:—

నడిరాత్రికి ముందు లండను ప్రాంతంలో విమానదాడి హెచ్చరిక మ్రోగెను. కాని తర్వాత కొంతసేపటివరకుకూడా దాడి విమానముల శబ్దము వినిపించలేదు.

ఆదివారంరాత్రి 9 విమానములు కూల్చబడినవి

నిన్నరాత్రి ఈ దేశంపైకి వచ్చిన శత్రువిమానాలలో మొత్తము తొమ్మిది నాశన మొనర్చబడినవని ఇప్పుడు తెలిసింది అని నేటిరాత్రి విమాన మంత్రివర్గంవారు ప్రకటించారు. నేటిపగలు బ్రిటనుపై శత్రువిమాన సంచలనము అత్యల్పంగా నుండినది. ఇవాళ వేకువన ఆగ్నేయ కోస్తాలో ఒకచోట బాంబులు వేయబడినవి కాని నష్టం అల్పం, జనహానిలేదు.

ఈ 11 రాత్రులలో 132 శత్రువిమానాలు కూల్చబడినవని.

ఆదివారం చీకటి పడేలోపల దక్షిణ ఇంగ్లాండుపై దాడివచ్చిన శత్రువిమానాలలో నాలుగింటిని బ్రిటిషుపోరాట విమానములున్నూ, ఒక విమానమును శతఘ్నులున్నూ కూల్చినవని ఇప్పుడు తెలిసింది.

ఆదివారం రాత్రినాడులలో ఒక శత్రు బాంబరును కూల్చినపైలటు అందరికంటె ఎక్కువ శత్రువిమానములను కూల్చెను. ప్రఖ్యాతి పైలట్ల పేరు బయటపెట్ట కూడదుగాబట్టి అతని పేరు చెప్పలేదు.

పోలిషు ఉపప్రధాని గాయపడెను

శనివారంరాత్రి లండనుపై దాడిలో పోలండు ఉపప్రధాని సాస్నుకో విస్కీ సేనానికి ప్రమాదకరంగా గాయములైనవి. అతడు తోడివారితో ఒక స్నేహితునియింటికి నడచుచుండెను. తక్షణమే లోపలికి పోకుండా, దాడిజరుగుటను చూడడానికి వీధిలోనుండెను. ఒకబాంబు ఆ యింటిదగ్గర పడెను. బాంబుముక్కలు వీపు, మెడ, చేతులలోనుచొచ్చుకొన్నవి. రక్తనాళములనుండి ఒకముక్క తీయడానికి శస్త్రచికిత్స జరుగుచున్నది. అతడు పూర్వం యుద్ధాలలో అనేక మార్లు గాయపడెను. ఈ గాయాలు ఏమీ లెక్కకావని అన్నాడు.

పార్లమెంటు నష్టాన్ని చర్చిలుగారు చూచుట

ప్రధాని చర్చిలుగారు నీవర్కుగారు ప్రభువుగారితో లండన్, వర్కున్ మంత్రితో కలసి, కామన్సు సభామందిర శిథిలములను నేడు పరిశీలించారు. యుద్ధానంతరం బ్రిటను పునర్నిర్మాణ బాధ్యతగల మంత్రి ఆర్థర్ గ్రీన్‌వుడ్ గారు అంతకుముందే వచ్చెను. క్రొత్తగోటు ఇప్పటికే సిద్ధంగా నున్నది గాబట్టి ఈ సభామందిరము నాశనమైనందున కామన్సుసభా సమావేశమునకు ఆటంకం ఉండేదని తెలిసింది.

క్రొత్త పార్లమెంటుస్థలము

రాయిటరు పార్లమెంటరీవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

కామన్సుసభకు అమితనష్టం కలిగినందున, మరొకచోట సిద్ధమై, అశేషమార్లు కామన్సు సభాసమావేశములు జరిగిన అలాంటి మందిరమున సభలు జరపవచ్చును. ఈ క్రొత్తమందిరము అసలు కామన్సుసభ కంటె చిన్నది. స్పీకరు ఆసనము, ఆకుపచ్చ బెంచీలు ప్రాంగణములు అంతా అదే విధముగ నున్నవి. కాని, ఆకుపచ్చ తోలుకు బదులు, ఆకుపచ్చ గుడ్డ వేయబడియున్నది. సభామందిరమున పూర్వం ఉన్నచోటికి ఎదురుగా పత్రికా ప్రతినిధులు కూర్చుంటారు. ఇన్నాళ్లు ఇతర రాజ్య ప్రతినిధులకు వేరే గాలరీ ఉండేది. ఇప్పుడు వారు పత్రికా ప్రతినిధులు కలిసి ఉన్నచోట్లో సర్దుకోవాలి. కామన్సు సభ నాశనమైందని ఏదో ఒడుకుదుడుకు ఏర్పాటు అవసరం లేకుండా ముందుగానే ఈ ఏర్పాటు జరిగింది. ఆ విధంగానే ప్రభువులసభామందిరము వేరే ఉన్నది. సభ అక్కడ జరిగిందికూడ.

వెస్టుమిన్‌స్టరు ఆబీకి సప్టము

వెస్టుమిన్‌స్టరు ఆబీ దుట్టూ శిథిలములే అయినా అసలుకట్టడంమాత్రం అలాగేనిలిచియున్నది. కప్పుబాగుచేయ వీలు వంతేగా పాడుకాలేదు. దేశంలో కెల్ల చక్కటిదైన ఆర్గన్ చెడిపోలేదు. చిన్నక్లోయిస్టరు లోని నాలుగు పురాతన స్తంభముల ఆర్చీలు మంటలవల్ల పాడయినవి. అబీ సంగీతగ్రంథములు, గ్రంథాలయము అమూల్యమైన లిఖిత పత్రములు, ప్రఖ్యాతమైన పట్టాభిషేక శిలకొంతకాలక్రిందటనే మరొకచోటికి చేర్చబడినవి.

పట్టాభిషేక వార్షికము

నేడు రాజుగారి పట్టాభిషేక నాల్గవ వార్షికోత్సవము. పట్టాభిషేకం జరిగిన ఆ ఆబీలో కప్పులోపడిన కన్నాన్ని కార్మికులు తాత్కాలికంగా కప్పుచున్నారు. రాజు, రాణి, ఆనాడు పట్టాభిషేక దుస్తులతో దీపంక్రింద కూర్చున్న ఆనాటి ఇప్పటి అంతా శిథిలములతో నిండియున్నది. పైన ఆకాశం కనపడుతున్నది. ఆనాడు రంగులరంగుల దుస్తులతో ప్రభువులు, వారి భార్యలు, గొప్ప ప్రభుత్వోద్యోగులు కూర్చున్న స్థలము నేడు దుమ్ముతో నిండియున్నది. అంతటారుమ్మే. నాలుగు సంవత్సరాల ఆనాటికి నేటికి ఎంత తేడా!

హాంబర్గును మళ్ళీ ధ్వంసంచేయుట

బ్రెమెకుకూడ అపార మైన నష్టం కలిగింది

ఆదివారం రాత్రి బ్రిటిషు విమానముల దాడి

లండను, మే 12:—

శనివారంరాత్రి దెబ్బనుండి హాంబర్గు కోలుకొనకముందే, మరొక బలిష్ఠమైన బ్రిటిషు బాంబరు దళము ఆదివారంరాత్రి ఆ సముద్రరేవును మరింత నాశనంచేసి, తారుమారొనర్చుటకు పంపబడెను. ఎల్బనదీ తీరమున తొమ్మిదిమైళ్లవరకు ఉన్న రాకాసులు కాకానిర్మాణశాలలు మంటలతో నిండిపోయినవి. గత మహాసంగ్రామంలో పెద్ద జర్మను నావలు నిర్మింపబడిన బ్లోహం,వాస్ నిర్మాణశాలలకు అనేక చిచ్చుబాంబులు, పెద్ద ప్రేలుడు బాంబులు తగిలి, మరింత పాడయినవి. వీటి ఎదుటభాగమునకూడ మంటలు చాలా యెత్తుకు లేచినవి. హాంబర్గు నగర పారిశ్రామికభాగములపైన కూడ చురుకుగా దెబ్బతీయబడినది.

బ్రెమెన్ కూడ ముఖ్యలక్ష్యంగా నుండినది. వాతావరణం చక్కగానుండినది. "సరిపడితే బాంబులు వేసేవానిదే పొరపాటు" అని ఒకపైలటు అన్నాడు. బ్రెమెన్‌పైన దాడి హాంబర్గుపైదాడి యంత తీవ్రంగా, అంత జయప్రదంగా జరిగిన దని విమానమంత్రి కర్దంవారు తెలిపారు.

రెండుపట్టణాలలోఎక్కువగా ప్రేలుడు, చిచ్చుబాంబులు వేయబడినవి.

ఇతరచోట్లపై దాడి

అదేసమయమున ఎడెన్, రాటర్డాంలోని డాకులు మొదలగు లక్ష్యములపై కొద్ది పాటి దాడులు జరుపబడినవి.

ఈచర్యలకు వెళ్లినవాటిలో నాలుగు బాంబర్లు తిరిగిరాలేదు.

తెక్సలులంకలో యిమూడెనులో సి జలవిమాన స్థానముపై నిన్నరాత్రి దాడిజరుపబడినది. వెళ్లిన విమానాలన్నీ భద్రంగా తిరిగి వచ్చినవి.

బ్రిటిషుబాంబు లెక్కువగుట

లండను, మే 12:—

రష్యాసైన్య పత్రికయైన "రెడ్ స్టార్" లో ఒక వ్యాసకర్త "స్టర్లింగు" లాంటి కొత్త బ్రిటిషు విమానాలు ఎక్కువగా బాంబులను ఎత్తుకొనిపోయివేయుటను గురించి ప్రస్తావిస్తూ, బ్రిటను సమీపంగా స్థావరములుండి జర్మనీకి అనుకూలమేగాని, అందుకు ప్రత్యామ్నాయముగా ఒక్క బ్రిటిషు విమానము చాలా యెక్కువ బాంబులు తీసుకొని పోగలుగుచున్నందున అది ఎక్కువ పనికి రాదు. గత యుద్ధంలో యూబోట్లు ముంచిన నావలకు సమానముగా యనైదేడు టన్నుల బ్రిటిషు నిర్మాతలు నిర్మించగలిగిరని అతడు వ్రాసాడు.

ఆఫ్రికాయుద్ధం

బెంఘాజీపై బ్రిటిషు నౌకాఫిరంగి ప్రయోగం

టోబ్రూకు, సోలుంవద్ద స్థానిక పోరాటము

అబిసీనియాలో భారతీయసైన్య పురోగమనము

లండను, మే 12:—

శనివారంరాత్రి బ్రిటిషు యుద్ధనావలు కొన్ని బెఘాజీపై చాలా దగ్గరనుండి ఫిరంగులను తీవ్రంగా ప్రయోగించినవని అడ్మిరాల్టీ ప్రకటిన తెలుపుచున్నది. శత్రునావలకు సైన్యస్థావరములకు నష్టం కలిగించబడినది. తీరము నుండి శత్రుఫిరంగులు పనిచేసినవి కాని ప్రయోజనం లేకపోయెను. శత్రుపైవుబాంబర్లు పదేపదే దెబ్బతీసినా లాభంలేకపోయెను. బ్రిటిషు నావలలో దేనికి నష్టంగాని జననష్టంగాని కలుగలేదు.

బెంఘాజీపై బ్రిటిషు నావలు, ఫిరంగులు ప్రయోగించిన సంగతి ఇటాలియనులు, జర్మనులుకూడ చెప్పినారు. శనివారం, ఆదివారం రాత్రులన్నీ గూడ నౌకాశ్రయంపై శతఘ్నులు ప్రయోగింపబడినవని జర్మనులు చెప్పారు.

టోబ్రూకు సోలుంవద్ద స్థానిక పోరాటములు

కెయిరో, మే 12:—

ఎండవేడి విపరీతంగాఉన్నా, పడమటి యెడారిలో సామ్రాజ్య సైన్యములు తామే ముందుకుదూకి, శత్రువుపై బడుచున్నవని కెయిరోలోని సైనికబృందము లంటున్నారు. ఏర్ కండిషను చేయబడిన టాంకులను వినియోగించి, జర్మనులు ఎండవేడి సమస్యను పరిష్కారంచేసారని వదంతులు కలిగాయి. కాని ఇది అసంభవమంటున్నారు. టెబ్రూకు, సోలుంపట్టణాలు, పోరాటములు చురుకుగా జరుగుచున్నా, స్థానికముగానే యున్నవి.

బెంఘాజీపై బ్రిటిషువిమానదాడి

బెంఘాజీపై నిన్న తీవ్రమైనదాడి జరిపి, బ్రిటిషు విమానములు నిన్న మూడువావలపై దెబ్బతీసినవి. కొన్ని మంటలు రేవులో కల్పించినవి. అని మధ్యప్రాచ్య విమానశాఖవారు తెలిపిరి.

జెనినాలో మూడు జర్మను విమానములు మరొకవిమానం తగులబెట్టబడినవి. టెర్కాలో భవనములపై నూటిగా బాంబులువేయబడినవి. డెర్నాలో శత్రువిమానములు నేలమీదనుండినచోట బాంబులు వేయబడినవి. దగ్గరనున్న లారీలపై బాంబులు, మరఫిరంగులు ప్రయోగింపబడినవి. టోబ్రూకు డెర్నా మధ్య అనేకచోట్ల శత్రుయంత్రదళములను విస్తారమైననష్టం కలిగించబడెను. ఒక జర్మను విమానము నాశనం చేయబడెను.

అబిసీనియాలో జిమ్మా, సియసియమన్నా, ఉవాదారా, అలాగేదగ్గర ఇటాలియనులను శీఘ్రకాపరచడమైనది.

ఒక్క బ్రిటిషు విమానం తిరిగిరాలేదు.

అబిసీనియా యుద్ధం

కైరో, మే 12:—

వాతావరణం బాగాలేకున్నా, అబిసీనియా దక్షిణభాగంలో నున్న బ్రిటిషు సేనలు ముందుకు నడుస్తున్నవి. శత్రువుల ధృతి చెడిపోయున్నది. అనేక దేశభక్తిదళములు ఇటాలియనులను పక్కనుండి వెనకనుండి దెబ్బతీయుచున్నారు.

అంబా అలాగీ పరిస్థితి

కెయిరో, మే 12:—

అంబా అలాగీ చుట్టు పరిస్థితి తృప్తికరంగానే ఉన్నది. ప్రదేశం కొండమయంగా బట్టి పురోగమనము మందంగానే ఉంటుంది. ఉత్తరదక్షిణములనుండి బ్రిటిషుసైన్యం నడవకవల్ల, శత్రువు కదలడానికి ఎక్కువవీలులేదు.

భారతీయ సైనికుల పురోగమనం

ఉత్తరమునుండి అంబా అలాగీ వైపు నడచుచున్న భారతీయ సైనికులు చాలా ముఖ్యమైన స్థలాలకు ముందుకు నడిచారు. నుంసా పట్టుకొన్నారు. నాలుగుసంవత్సరాలు యుద్ధసామగ్రి పట్టుకొన్నారు.

వాడాలానుండి శత్రువు వెళ్లిపోవుట

లండను, మే 12:—

దక్షిణ అబిసీనియాలో వాడాలాకు ఉత్తరమున రస్తా మధ్యస్థానముల నుండి శత్రువు వెళ్లిపోయెను. శత్రుసైన్యపు జవకభాగము రక్షిస్తున్న స్థానములను బ్రిటిషుసైనికులు చుట్టివేయుచున్నారు.

టోబ్రూకులో 32 మంది శత్రుసైనికులు బైదుచేయబడిరి.

ఇద్దరుమేయర్లు హతులైరి

లండను, మే 12:—

శనివారంరాత్రి లండనుపై శత్రువిమాన దాడి జరుగుచుండినప్పుడు ఒక రక్షణాశ్రయమును చూచుచుండిన వెస్టు మినిస్టరు మేయరు హతుడయ్యెను. ఆ ఆశ్రయమునకు సూటిగా బాంబుతగిలెను.

ఇటీవల ఒకదాడిలో మంటలార్పుటలో తోడ్పడుచుండిన బెర్మాండ్సీ మేయరు హతుడైనాడు.

వ్రతాచారుల తర్పీయతు మకాం

శ్రీ ఒ. పుల్లారెడ్డిగారు ప్రారంభోత్సవము సలుపుట

సర్ మహమ్మదు ఉస్మానుగారి అధ్యక్షత

మద్రాసు కాస్మోపాలిటన్ కమిషనరగు శ్రీ ఒ. పుల్లారెడ్డిగారు నిన్న సాయంత్రము 6 గం॥లకు మద్రాసుకు 13½ మైళ్ళ దూరమున ఉన్న పూనమల్లి గ్రామమున వెంగల్పట్టు జిల్లాబోర్డు హైస్కూలులో ఏర్పాటు గావింపబడిన వ్రతాచారి ఉద్యమ తర్పీయతు మకాము ప్రారంభోత్సవము సలిపిరి. మద్రాసు విశ్వవిద్యాలయపు వైస్ఛాన్సలరు సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు అధ్యక్షత వహించిరి.

మకాములో శిక్షణ పొందుచున్నవారినే భారతమాత ప్రార్థన గావింపబడినమీదట పూనమల్లి గ్రామపంచాయతీ బోర్డు అధ్యక్షులైన శ్రీ ఎం. శేషాచారిగారు స్వాగతవచనముల పలికిరి.

మకాములోనందు శిక్షణ జయప్రదముగ జరుగునని ఆశించుచున్నామని సర్ ఎస్. రాధాకృష్ణ పండితులును, అనారోగ్య కారణముచే హాజరు కావలసినందులకు సంతాపము తెలుపుచు మకాము పూర్తి అగులోపున రానాశించుచున్నామని ఉద్యమ అధినేతలైన శ్రీ జి. ఎస్. దస్తూరుగారును సందేశముల పంపిరి.

మకాం విశేషములు

కార్యదర్శి అగు శ్రీ సంజీవ కామత్ గారు నివేదికను సమర్పించుచు, 1940 డిసెంబరు మాసాంతమున ఇరువురు యువకులు కలకత్తా పంపి తర్పీదు చేయించితిమనియు, ఈ మకాము నందు తర్పీదునిచ్చుటకు 7 గురు తర్పీదునిచ్చువారిని దస్తూరు పంపిరనియు, అందు ఒక స్త్రీ గలదనియు, మకామునందు తమిళ, ఆంధ్ర, మైసూరు మండలములనుండి సుమారు 80మంది తర్పీదునొందుటకు వచ్చియుండిరనియు, ఇందుకు తగినపాటలు తెలుగులో వ్రాయుటకు శ్రీగరికిపాటి సత్యనారాయణగారిని నియమించితిమనియు, శ్రీ ఎం. నరసింహంపంతులుగారు వీటి విషయమై సలహాలు నివ్వగలరనియు, తమిళమునందు గూడా అట్టివారినే నియమించితిమనియు, దక్షిణభారతమునకు అనువగువిధమున తర్పీయతు ఒసంగబడునని యు జెప్పిరి.

పురపాలక సంఘములు, స్థానికసంస్థలు తమతమ ఖర్చులపై ఉపాధ్యాయులను పంపుటకు ప్రభుత్వము ఉత్సాహ పడుచుండుటయు, స్థానికసంస్థలు ఈయుద్యమమునకు తోడ్పడుచుండగ ప్రభుత్వమైతే ఇచ్చుట ఆశ్చర్యకరముగనున్నదనిరి. పూనమల్లిలో ప్రభుత్వ ఆరోగ్య శాఖవారు గ్రామస్థుల సమస్యల పరిశీలనలు గావించుచున్నారనియు, ఆరోగ్య శాఖకు యీ ఉద్యమమునకు గల సన్నిహిత సంబంధమువల్లనే యీ మకాం ఇచ్చట స్థాపింపబడెననియు, శ్రీ పుల్లారెడ్డిగారు, సి. పి. నటరాజగారు తమ కులతేయో తోడ్పడుచున్నారనియు, కలకత్తా విశ్వవిద్యాలయము వారివలె, మదరాసు విశ్వవిద్యాలయమువారు గూడా యీ ఉద్యమమునకు పూనుకొనవలెననియు, ఈ మకాము ఫిబ్రవరి 10 తేదితో యెత్తివేయబడుననిరి.

మకాము నిర్మాణ సంఘ ఉపాధ్యక్షులగు సందవేలు జమీందారు శ్రీ కె. ఎస్. ముసుస్వామిగారు పుల్లారెడ్డిగారిని మకాము ప్రారంభింపవలసినదిగ కోరిరి.

వ్రతాచరణము

శ్రీ, ఒ. పుల్లారెడ్డిగారు ప్రారంభోత్సవము సేయుచూ వ్రతాచారులకు పూనమల్లి గ్రామము బొగ్గులకు సారనాథమువలె పవిత్రయాత్రా స్థలము గావలెననియు, విజ్ఞానము, కృషి, సత్యము, ధైర్యము, ఆనందము అనునవి వ్రతాచారుల పంచవ్రతములనియు, అయిన ఉద్యమ అధినేతలు దీనివలన భారత సంస్కృతి ధ్యేయ సాధించుట తమ లక్ష్యమని చెప్పుచూటలు ఎంతవరకు విజయవంతము గాగలవో తమకు సందేహముగ నున్నదనియు బాధ్య ప్రతులలో వ్రతాచారులను ఉత్సాహ సందర్భమునమాత్రము సామ్యము బాగు దెలిపితి మనియు, ఈ ఉద్యమమును ఆయా భాషామండలములకు తగినటుల తీర్చి దిద్దుకొనవలెననియు, వంగదేశమందున్న ఘాటు తమిళ భాషయందు గానమనియు, కాస్మోపాలిటన్ పాఠశాలలలో దీనిని ఏర్పరచుటకు ఈ చిక్కే కనుపించుచున్నదని విద్యాశాఖాధికారి దెలిపియుండెననియు, ఎట్లయినను ఈ ఉద్యమము ప్రజలలో ఉత్సాహమును, ఆనందమును కలుగజేయగలదని తలంచుచున్నామనిరి.

విభేదముబుంచరాదు

స్కౌటు ఉద్యమమునందుపలె కలతలు విభేదములు బయలుదేరనివ్వక ఉద్యమలక్ష్యమైన ఐకమత్యసాధనకు నిరాటంకముగ వ్రతులు గడంగవలెననియు జానపదగీతములు వ్రతోద్యమ కీర్తనలు కష్టమెరుంగి అలసి పాలసినవారికి ఆనందమును గూర్చునవనిరి. వంగదేశపరిస్థితులకు అజానపదుల కష్టములను, రోగములను పోగొట్టుటకు పాటలు వ్రాయబడినటుల ఇచ్చటగూడా ప్రజల కష్టనిష్ఠురములు బాపుటకు అనువుగ రచింపవలెననిరి. వివిధజాతులను కులములను రేగలను ఐక్యమునర్చుట దీని మరియొక ఉద్దేశ్యమని అధినేత దస్తూరు దెలిపినది దుర్ఘటము. ఇట్టి ఐక్యత సాధించుట వేగ యత్నములు జేయవలసి ఉన్నది. ప్రజాసేవయే లక్ష్యముగా నున్న ఈ వ్రతాచారులు విమానదాడి రక్షణకార్యములందును, తదితర ప్రజాసేవకార్యములందును పాల్గొనవలెను. శిక్షణ పొందుచున్నవారిపైనే దక్షిణభారతమందు ఈ ఉద్యమ న్యాయస్థితి సంపూర్ణముగ ఆధారపడియున్నది అందువల్ల వర్తనమందును, వాక్యములందును జాగ్రత్తతో, ఆదర్శప్రాయులుగనుండి, తాత్కాలికోత్సాహముతో సంతృప్తిచెందక నిరంతర ఉత్సాహముతో యీ ఉద్యమాభివృద్ధి కృషిచేసెదరని ఆశించుచున్నాను.

మతసామరస్యము

సర్ మహమ్మదు ఉస్మాన్ గారు ఉత్తరాదిని ఒక ఐ. సి. ఎస్. ఉద్యోగి దీనికి అధినాయకుడుగ దక్షిణాదిని యింకొక ఐ. సి. ఎస్. ఉద్యోగి దీనియందు శ్రద్ధ గన పరచుట ముదావహమనియు, ఈ ఉద్యమము విద్య సంస్కృతి సాధనమాట అట్లుంచి మతి సామరస్యమునకు తోడ్పడిన అంతకన్న కావలసినది లేదనియు రాజకీయములతో దీనికి సంబంధ ముండరాదనిరి.

శ్రీ ముత్తురంగ మొదల్యారు మొదల్యారుగారు తాము నిర్మాణసంఘములో లేని విషయమే దీనికి రాజకీయములతో సంబంధము లేదని వ్యక్తమగుచున్నదనియు, ప్రభుత్వము దీనికి గ్రాంటునిచ్చుటకు ఇది పరాయి దేశపుదని సాకుచూపుటహాస్యాస్పదమనియు, ఇది దేశీయముగానిచో దేశీయమైనదిఇంకొకటి ఏదియనియు యుద్ధనిధికి విరాళము లిచ్చుచున్న స్థానిక సంస్థలు దీనికి విరాళమిచ్చుటకు స్వతంత్రము లేకున్నవనియు, హిందూస్థాన్ సేవాదళము లేకున్న పుల్లారెడ్డిగారు ఈవిధానమును కాస్మోపాలిటన్ పాఠశాలలలో ప్రవేశపెట్టవలెనని, కామత్ గారి కృషిని ప్రశంసించిరి.

అభినందనములతో సభ ముగిసెను.

యుద్ధసంఘ కార్యవర్గం

మదరాసు, మే 13:—

గవర్నరుగారి అధ్యక్షతను నిన్నను మదరాసు యుద్ధసంఘ కార్యవర్గ సమావేశము కోటలో జరిగెను. మూడు ఉపసంఘముల అధ్యక్షులు తమ సంఘములు చేసిన పనిగూర్చి దెలిపిరి. 94 లక్షలు బ్రిటిషు విమానమంత్రికి పంపబడెననియు, 70 పైబరు విమానాలు కొంటిరనియు, యింకను 70,000 ప్రత్యేక ప్రయోజనం తెలుపని మొత్తం గలదనియు డెనిస్టనుగారు తెలిపిరి.

1700 మంది ప్రాంతసైనికులపేర్లను నేకరించి తెలిపితిమనియు, వారు జిల్లాలలో పనిచేయుటకు సిద్ధంగా ఉన్నారనియు సర్ కె. వి. రెడ్డిగారు తెలిపిరి.

మూడు మద్రాసు విమానాల స్క్వాడ్రనులను కొన్నట్లు ఇండియామంత్రి 8 వ తేదీన తెలిపినారనిగవర్నరుగారు రాసందేశించదివిరి. రూ 16000 ఖర్చుతో ఇన్ట్రన్చిక్టరులకు శిక్షణ యొసంగుటకు తీర్మానించబడెను.

జర్మను బాంబుల విమానం ఒకటి కూలిపోయినది. బెంగుళూరులో ఎవరో ఒకరు కొన్నారు కనుక, బొంబాయి నుండి అదే సరాసరి బెంగుళూరునకు పోవుచున్నది, మదరాసులో ప్రదర్శించుటకు వీలులేదని కార్యదర్శి తెలిపెను.

ప్రచారపు మోటారులపై ఫిల్ములు కొనుటకు కార్యదర్శికి అధికార మొసంగబడెను. కేంద్ర ఫిల్ము సలహా సంఘంవారిని ఉచితంగా ఫిల్ములు కోరుటకు నిశ్చయించబడెను.

జిల్లాలయందు సినిమా తియేటరులవారు వార్తాచిత్రములను కొనకుండా ఉన్నారు. కనుక, యుద్ధవార్తా చిత్రపటములనువారికి ఒసంగుట గూర్చి కమిటీవారు ఎట్టి నిర్ణయం గావించలేదు. వచ్చేసమావేశం మదరాసులో జూను 13 తేదీ జరుగును.

ఉద్యోగుల మార్పులు

రా. సా., జె. వెంకటేశం చౌదరిగారు డిప్యూటీ కలక్టరు పింగళి గైకొనుటకు పూర్వ మే 15 నుండి 4 నెలలు సెలవొసంగబడిరి.

రావుసాహేబు ఎస్. ఆర్. కృష్ణయ్యంగారు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు 4 నెలలు శలవొసంగబడిరి.

కె. హరిహరయ్యరు గారు జాయింటరీ డిప్యూటీ ఇంజనీరు 3 నెలలు శలవొసంగబడిరి.

డా॥ కె. సి. చక్కోగారు, గిండి ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాలు జులయి 5 వ తేదీ నుండి 4 నెలలు శలవొసంగబడిరి.

రాకపోకలు

మదరాసు, మే 13:—

కూచిబిహారు మహారాణిగారు నిన్నరాత్రి కొడయికనాలుకి, సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టిగారు, కొచినకి జనవరి.



పూనమల్లి వ్రతాచారుల తర్పీయతు మకాం: శిక్షణగఱపువారు, శిక్షణపొందువారు.

పూనమల్లి వ్రతాచారులు తర్పీయతు మకామును 11 వ తేదీ సాయంత్రం కమిషనరు పుల్లారెడ్డిగారు ప్రారంభించిరి. సర్ మహమ్మదు ఉస్మాన్ గారధ్యక్షత వహించిరి. వారిరువురు ఇందు కానవగుదురు. వ్యవస్థాపకులు సంజీవకామత్ గారు పుల్లారెడ్డి కుడిప్రక్కన కూర్చునియున్నారు.



పూనమల్లి వ్రతాచారుల తర్పీయతు మకాం: శిక్షణగఱపువారు, శిక్షణపొందువారు.

సెలవల కోర్టు:

గోపన్న కేసులో హైకోర్టు తీర్పు

అప్పీలు కొట్టివేయబడెను

(న్యా. వాడ్డు వర్తుగారి ఎదుట)

చెన్నపురి, మే 13:—

గుంటూరు ఆడిషనల్ జిల్లా జడ్జిచే నరజాల, బ్యాంకు దగాకేసు సందర్భమున ఎం. ఎస్. గోపన్నమరి ముద్దరు శిక్షవిధింపబడిన సందర్భమున దాఖలు ఛేయబడిన క్రిమినల్ అప్పీళ్ల సందర్భమున న్యాయమూర్తి నేడు తీర్పునిచ్చిరి.

ఎం. ఎస్. గోపన్నయు, మరి 19 గురును 1937-5-9 తేదీ 1938-4-10 తేదీల మధ్య మారుతీ మ్యూచుయల్ బెనిఫిట్ పాలసీ బ్యాంకు కంపెనీ, మారుతీ మ్యూచుయల్ బాంకింగ్ కంపెనీ లిమిటెడ్ (సరజాల) అను రెండు కంపెనీలను స్థాపించి, ప్రజలను మోసగించుటకు క్రిమినల్ కాన్స్పిరెసీ చేసిరను నేరము మోపబడెను. ప్రజలను మోసపుచ్చి పాలసీలను డిపాజిట్లను కొనునట్లుచేసి అసత్యపు వ్రాతలు, మోసపుచ్చు ప్రాస్పెక్టస్‌లను తయారుచేసి ప్రజలను ఇతరవిధములగగూడా మోసపుచ్చిరను నేరము ప్రాసిక్యూషను వారిచే మోపబడెను. సెషన్సుజడ్జి కేసును విచారించినతరువాత మొదటి నలుగురు ముద్దాయిలను నేరస్థులుగ ఎంచి, వివిధవిధముల శిక్ష విధించి, మిగిలిన పదునారుగురను వదలివేసిరి.

దానిపై శిక్షవిధింపబడిన నలుగురు హైకోర్టుకు అప్పీలుచేసుకొనిరి. క్రిందికోర్టులో విడుదలబడిన 16 మందిలో గాదెసింహాచలం మరి 8 గురి పైనను చర్చగై కొనవలసిన దశ క్రిందికోర్టువారి తీర్పుపై క్రాస్ అప్పీలు దాఖలు చేయబడెను.

హైకోర్టువారి తీర్పు

న్యాయమూర్తి పాలసీకంపెనీ స్థాపించుటకు 1 మొ 4 వరకు ముద్దాయిలు కారకులనిరి. తరువాత వారు బ్యాంకింగు లిమిటెడ్ కంపెనీని స్థాపించిరి. చదరు కంపెనీలు ప్రాస్పెక్టస్‌లలో అసత్యపు మోసపుచ్చు వ్రాతల తయారుచేసిరి. ఒక మాయ చేసి, ప్రభుత్వ అనుమతి లేనిచే బ్యాంకింగు కంపెనీ ప్రభుత్వమునే అనుమతింపబడినదని ఆర్డరైజస్లు మోపపుచ్చిరి. ప్రజాశ్రేయమునకు విరుద్ధముగ నున్నదను కారణముపై పాలసీ కంపెనీకి అధికారులు రిజిస్ట్రేషనుకు అంగీకరించి యుండలేదు. కడపటి ఫక్షన్ బ్యాంకింగు సంస్థ అని మోసపుచ్చి రిజిస్ట్రేషను పొందగలిగిరి. వర్కింగ్ స్కీము సరిగ తెలుపలేదు. ఎట్లయినను ఇందుకు ప్రభుత్వ అనుమతి పొందకిగావున మొదటి ముద్దాయికి కంపెనీల చట్టము క్రింద విధించిన 6 మాసములు శిక్ష నిలువజాలదు. అతడు అఫిడవిట్ దాఖలు చేయుటలో ఈ సందర్భమున రినిజము దాఖలు చేయలేదు. మిగిలిన నేరములకు ముద్దాయిలకు క్రిందికోర్టు శిక్ష ఖాయపరుపబడెను.

సింహాచలం, మరి 8 గురి విడుదలపై క్రాస్ అప్పీలు గూడా కొట్టివేయబడెను.

మొదటి ముద్దాయికి మూడేండ్లు శిక్షయను రూ 1000 జరిమానాయు 2, 3 ముద్దాయిలకు రెండేండ్లు శిక్ష రూ 1000 జరిమానాయు 4 ముద్దాయికి 1 సం॥ శిక్ష రూ 100 జరిమానాయి క్రిందికోర్టువారిచే విధింపబడిన సంగతి పాఠకులకు విశదమే.

శ్రీ వి. టి. రంగస్వాము అయ్యంగార్ మొదటి ముద్దాయితరపునను ఎ. శివకామినాథన్ ఎ. ఎస్. వెంకటాచలం రెండు మొదలు నాలుగు ముద్దాయిల తరపునను కె. రఘురామయ్య, పి. చంద్రారెడ్డి, పి. బాలిరెడ్డిగారలు మిగిలిన ముద్దాయి తరపునను, పబ్లిక్ ప్రాసిక్యూటరును, ఎస్. సోమసుందరం గారలు క్రాస్ తరపునను వాదించిరి.

వ్యవసాయ ఋణముల చట్టం

మదరాసు, మే 11:—

వ్యవసాయ ఋణపరిష్కార చట్టం 1941 మార్చితో అంతమయ్యే మూడు నెల లందును, అంతకు ముందు ఏడు నెలలును ఎట్లు అమలు జరిగినది తెల్పు సంఖ్యలను ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—

1941 మార్చితో అంతమయ్యే మూడు మాసములలో రూ 2898212-8-6 విలువగల ఋణములు పరిష్కరింప దరఖాస్తులు వచ్చినవి. ఈమొత్తం రూ 16, 30, 457-6-7 వరకు తగించబడినది. అంటే నూటికి 43.2 చొప్పున తగ్గించబడినది. 6,212 కేసులు పరిష్కరింపబడినవి.

1941 మార్చితో అంతమయ్యే 37 నెలలలో రూ 6,67,79,096-6-0 ఋణములు తగ్గింపు దరఖాస్తులు వచ్చెను. అవి రూ 3,21,13,792 15-8 వరకు చట్టం ప్రకారం తగ్గించబడెను. అంటే, నూటికి రూ 47.2 చొప్పున ఋణం తగ్గినది. మొత్తం 1,59,212 కేసులు పరిష్కరించబడినవి. 5506 కేసులు మిగిలియున్నవి.

కోర్టుకు పోకుండా పార్టీలు తమలో తామే పరిష్కరించుకొన్నవి యిందులో చేరవు.

ప్రభుత్వోద్యోగులు ఎ. ఆర్. పి. పనులు

(ఆ)

క్రొత్త జి. ఓ. ను గవర్నరుగారు చదువుట

ఈపని ప్రభుత్వపనిగనే ఎంచబడును

మదరాసు, మే 13:—

నిన్న సాయంకాలం బాంక్వెటింగు హాలులో జరిగిన సభయందు ఒకరు ప్రభుత్వోద్యోగులు ఎ. ఆర్. పి. పనులందు చేరి పని చేయుచున్నచో ఆలస్యమయి కచేరీలకు రాకున్న యెట్టి నిర్బంధము లుండవాయని అడుగ దానికి సమాధానంగా యీదినమున ఉత్తరువును గవర్నరుగారే స్వయంగా చదివిరి. ఈ ఉత్తరువు వేడే గావింపబడి కార్యాలయము లన్నింటికి అందజేయబడునని చెప్పిరి:

జి. ఒ. యిట్లుగలదు:—ప్రభుత్వోద్యోగులు తమ కార్యాలయములకు సంబంధించిన ఎ. ఆర్. పి. స్కీములందు పాల్గొనుటయే గాక యితర రక్షణకార్యము లందుగూడచేరి ప్రజలకు మార్గదర్శకులుగ నుండవలెనని ప్రభుత్వంవారు కోరుచున్నారు. కావున మదరాసులో వివిధప్రభుత్వ కార్యాలయములందు పనిచేయుచున్న ఉద్యోగులు ఎ. ఆర్. పి. కార్యములందు స్వచ్ఛికముగా పాల్గొని పనిచేయవచ్చుననియు, ఆ పనియందుండు కాలము ప్రభుత్వం డ్యూటీలో ఉన్నట్లే ఎంచబడుననియు తెలియజేయబడినది.

సత్యమూర్తిగారి జవాబు

తమ కార్యాలేమను సభ్యత్వం గోల్పోయినట్లు తెల్పుచు కమిషనరుగారు వ్రాసిన ఉత్తరమునకు జవాబుగ ఎస్. సత్యమూర్తిగారు, ఆవాదమును అంగీకరింపక, తాము యింకను సభ్యులుగనే ఉన్నట్లు ఎంచుచున్నానని తెలియజేసిరి.

వైదాపేటి మునిసిపాలిటీ

మదరాసు, మే 13:—

వైదాపేటి మునిసిపాలిటీ ప్రెయినేస్కీము త్వరగ ఆమోదించవలెనని కోరుచు మునిసిపలుసంఘం తరపున నేడు యీ దినపత్రికలకు అడ్వైజరు అప్లీనుగారినద్దకు రాయబారంపచ్చి ప్రణాళికను దాఖలుచేసిరి:—

ఆర్. వి. రామస్వామిశెట్టి, యం. పట్టాభిరామయ్యగారు, పి. చంద్రారెడ్డి, పి. బాలిరెడ్డిగారలు మిగిలిన ముద్దాయి తరపునను, పబ్లిక్ ప్రాసిక్యూటరును, ఎస్. సోమసుందరం గారలు క్రాస్ తరపునను వాదించిరి.

ప్రకటన

అత్తిలి, లేలంగి, వేల్పూరు, మరియు పరిసర గ్రామములందు మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించునట్లు లేలంగి కాపుగస్తులైన శ్రీ నడింపల్లి తిరుపతిరాజుగారిని మా న్యూస్ ఏజంటుగా 12-5-'41 తేదినుండి నియమించితిమి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక

వాతావరణస్థితి

1941-వ సం॥ మేనెల 13-వ తేది మంగళవారము ఉదయము 8 గం॥కు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	శ్రీలంక 1-వ తేదినుండి వర్షము లోటు	మామూలు కన్న ఎక్కువ, తక్కువ
గోపాలపురం	89	80	0	0.6	—1.0
విశాఖపట్టణము	92	83	0	0	—1.2
కాకినాడ	89	82	0	0.8	—0.8
మచిలీపట్టణము	96	84	0	0	—0.9
కర్నూలు	104	85	0	0.7	—0.4
బళ్లారి	101	82	0	2.6	+0.9
కడప	0	0	0	0	+ 0
నెల్లూరు	99	82	0	0	—0.7
మద్రాసు	92	81	0	1.2	+0.4
చిత్తూరు	0	0		0	+ 0
సేలము	99	91	0	4.1	+0.3
కోయంబత్తూరు	96	78	0	2.9	+0.5
తిరుచినాపల్లి	99	81	—	1.5	—1.3
నాగపట్టణము	89	83	0	0.9	—0.2
మధుర	96	77	0.8	8.0	+ 0
పాంబన్	94	82	0.1	0.7	—1.2
పాలంకోట	0		0.1	5.3	+2.0
తిరువేంద్రము	91	77	0.5	4.3	—2.8
కొచ్చిన్	91	77	0.8	3.7	—3.7
కుంగుళూరు	91	77	0	2.2	+ 0
మెర్కారా	84	66	0.1	5.0	+0.9
మద్రాసు	93	82	0	0.2	—0.6
బెంగుళూరు	90	73	0	6.2	+3.4
మంగళూరు	0		0	0	— 0
కోడైకెనాల్	71	54	0.8	4.3	—2.4
కాలికట్టు	90	82	0	5.3	—0.7
కొలంబో	0	0	0	0	— 0
బొంబాయి	92	81	0	0	—0.1
కలకత్తా	98	72	0.1	3.3	—1.0
కాన్పూరు	105	67	0.3	0.3	— 0
ఢిల్లీ	80	67	0.2	0.7	+0.1
కరాచీ	88	80	0	0	—0.2
లాహోరు	91	70	0.1	0.6	—0.3
లక్నో	101	68	0.6	0.6	—0.1
మైసూరు	0	73	0	9.3	+4.7
నాగపూర్	107	83	0	0.1	—0.6
పెషావర్	96	73	0	0.9	—1.4
రంగూన్	102	80	0	4.4	—0.8
సిమ్లా	59	45	1.1	2.5	—0.4
అనంతపూరు	0	0	0.2	0.9	— 0
కుర్రి	65	50	0.1	2.9	—2.6
ఉదకమండల్	0	0	0	0	+ 0
హైదరాబాదు	100	81	—	0.7	—0.8
పూనా	103	70	0	0.2	—0.5
అహమదబాదు	102	81	0	0	—0.2
గ్వాలియర్	101	73	0	0	— 0

పూనా, మే 13:—

నులబారునందు కొన్నిచోట్ల ఉరుములతో వానవచ్చెను. మదరాసు ఆగ్నేయదిక్కునను మదరాసు దక్కనునందు గూడ వర్షించెను. కొచిను, కొడయికెనాలు లందు 0.8" తిరువాంద్రములో 0. 5" మధుర 0.8" అనంతపురంలో 0-2" వర్షించెను. ఈ చోట్లయందే తిరిగి రేపు సాయంత్రంలోగా వర్షించును. (అ. ప్రె)

గోండాలో యిల్లుసోదా

గోండా, మే 12:—

నగరకాంగ్రెసు కమిటి మాజీ అధ్యక్షుడు పండిత రామకృష్ణ త్రివేదిగారి ఇంటిని పోలీసులు సోదాచేసి కొన్ని పత్రములనవశపరచుకొన్నారని తెలుపబడుచున్నది. (అ. ప్రె)

గవర్నరుగారు

మదరాసు గవర్నరుగారు నేడు ఎం. సి. రాజాగారికి కోటలో దర్బారు మొసంగిరి. నేడు మధ్యాహ్నము 3-30 గం॥ మీనంబాకంలో విమానం ఎక్కి కోయంబతూరు పోయిరి. అటనుండి ఉదకమండలం పోయెదరు. ఈ రెండురోజులు గవర్నరుగారు మదరాసు క్లబులో బసచేసిరి.

మద్రాసులో సైనిక పాఠశాల

హిందూమహాసభ విన్నపము

గవర్నరునద్దకు రాయబారం

మదరాసు, మే 13:—

రా. బ., ఎం. వెంకట్రామయ్యరుగారు, రి. బ., కె. ఎస్. రామస్వామిశాస్త్రిగారల్లు హిందూ మహాసభ రాష్ట్రీయ మిలిటరైజేషనుబోర్డు తరపున గవర్నరువద్దకు నేడు దయం రాయబారం పంపగా, యీరాష్ట్రమునందు సైనిక శిక్షణ పాఠశాలలను స్థాపించుట అవసరమని దెల్పుచు ఒక ప్రణాళికను దాఖలుచేసిరి. తగినంత మంది సైనికులను తయారు చేయుటకు యీపాఠశాలలు అవసరమనియు, రెండు విశ్వవిద్యాలయములు నిర్బంధ సైనిక శిక్షణ యొసంగవలెనని తీర్మానించినను ప్రభుత్వమువారు గమనించకుండుట విచారకరమనియు, వెంటనే అందరు విద్యార్థులకు సైనిక శిక్షణ యొసంగజాలకపోయినను సైన్యంలో విద్యావంతులనే ఎక్కువ చేర్చుకొనవలెననియు, బోర్డువారు కోరిరి.

యుద్ధపు ఆయుధాలు ప్రయివేటు ఫాక్టరీలలోకూడ తయారు చేయించుచుండవలెననియు, అవి శిక్షణ తరగతులకు ఒసంగుచుండవలెననియు కోరిరి. యుద్ధ ఆయుధ పరిశ్రమలయందు ఆర్డినెన్సు ఫాక్టరీలలోను తగినంత మందికి శిక్షణ యొసంగవలెను. ఈ దేశంలో ముడిపదార్థాలు పూర్తిగ యుండగ ఆయుధాలకై విదేశాలపై ఆధారపడియుండుట భావ్యంకాదు. కర్మాగారములందు శిక్షణమాత్రం తక్కువగనున్నది. కావున అట్టిశిక్షణ యొసంగ ఏర్పాటులను ప్రభుత్వమువారు ఆర్డినెన్సు ఫాక్టరీలలో ఒసంగవలెను.

సైనికులను క్రొత్తగ చేర్చుకొనుచున్నపుడు ఆంగ్లో ఇండియను, ముస్లిము సంఘములకు ప్రభుత్వంవారు ఎక్కువ అభిమానం చూపుతున్నారు. అది అనవసరం. ఇతర సంఘాలవారిని కూడ చేర్చుకోవలెను. ప్రజలలో యిట్టి అభిప్రాయం తొలగిపోవుటకు, అప్పుడపుడు రిక్రూటు చేసినవారి సంఖ్యలు గూడ ప్రకటించుచుండవలెను. ప్రజలకు గూడ దాడినుండి రక్షించుకొనుటకు తగు శిక్షణ యొసంగవలెనని బోర్డువారు కోరిరి.

నేత్ జమునలాలుబజాజుగారు

జబ్బుగా నుండుట

నాగపూరు, మే 12:—

నాగపూరు సెంట్రలు జెయిలులో 9 మాసాల శిక్ష అనుభవిస్తున్న శ్రీ నేత్ జమున్‌లాలు బజాజుగారు జ్వరముతో జబ్బుగా నున్నట్లు తెలిసెను. ఆదివారమునాడు వారికి 104 డిగ్రీల జ్వరముండెను. ఈవాళ ఉదయం 101 డిగ్రీలున్నది. వారి ఆరోగ్యముగూర్చి భయమేమీలేదని తెలుస్తున్నది. వలయుచో వైద్యసాహాయ్యము వారికిచ్చుటకు ఏర్పాట్లు చేయబడినట్లు తెలిసెను.

శ్రీ వి. ఆర్. కాళప్పగారు

నయము గాంచుచుండుట

కొలదికాలంనుండి పరిపూర్ణ ఆరోగ్యము లేకుండిన కారణమున నాగపూరు సెంట్రలు జెయిలునుండి విడుదలచేయబడిన అఖిలభారత ట్రేడుయూనియను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. కాళప్పగారు యిపుడు ఆరోగ్యాభివృద్ధి గాంచుచున్నారు. (అ. ప్రె.)

వార్తాపత్రికలకు కావలసిన కాగితాల దిగుమతి నిరోధాలు

—:0:—

పత్రికలవారి సూచనలనుగురించి దొరతనంవారాలోచిస్తూ వుండుట

(మా ప్రత్యేక విలేఖరి.)

సిమ్లా, మే 12:—

ప్రతిదినము వెలువడే వార్తాపత్రికలకు కావలసిన కాగితాలను యిండియాకు దిగుమతి చేయడం విషయంలో ఇండియా దొరతనంవారు కొన్ని నిరోధాలను యేర్పరిచారు. వీటిని తొలగించవలసిందని పత్రికలవారు దొరతనంవారిని కోరారు. వారిప్పుడు దీనిని గురించి ఆలోచిస్తున్నారు. 1. గత సంవత్సరంలో పత్రికలువారు కొన్ని కాగితాల మొత్తమునుబట్టి లైసెన్సులను యివ్వవలెను. 2. ఈకాగితాలను చిల్లరగా అమ్మేవర్తకులు ధరలను అన్యాయంగా హెచ్చిస్తున్నారని పత్రికలవారు దొరతనంవారికి తెలియజేస్తే దొరతనంవారు వర్తకులవిషయంలో శ్రద్ధ వహించవలెను. అనే రెండు విషయాలకు దొరతనంవారంగీకరిస్తారని తెలిసింది. 3. 12-4-41 వ తేదీకి పూర్వం యిండెంటు చేయబడినకాగితాలకు లైసెన్సువుండగూడదు అని పత్రికలవారు సూచించారు. క్రెడిటు వుత్తరాలను పొందినవారికి లైసెన్సుఅక్కరలేదనిదొరతనంవారు అంగీకరిస్తారని తెలిసింది

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, మే 12:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో బేరం తక్కువగా నుండినప్పటికిని ధరలు యథాప్రకారముగా నుండెను. గిల్టు ఎడ్జీలు నిలుకడలోనుండెను పారిశ్రామిక వాటాలు మార్పులేకుండెను. వాల్ స్ట్రీటువ్యాపారంమందముగా నుండెను.

విదేశధరలు

(యూటను ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు.

	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బంగారు బార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
యుద్ధపత్రములు 8½% పా	69¾	69¾
కాన్సోల్స్ 2½% పా	78⅝	78⅝
కన్వర్షనులోను 3½% 1961	104½	104¼
యుద్ధపత్రములు 3½ 1952 పా	108⅞	108⅞
ఫండింగులోను 4% 1960/90	113⅛	113⅛
విక్టరీబాండ్లు 4% పా	111⅞	111⅞
వార్టర్టుబ్యాంకి వి. ఎ. అండ్. సి.	8-3/4	8-3/4
ఈస్టరను బ్యాంకు పా	4¾	4¾
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	71½	72/-
రేమనల్ బ్యాంకుఆఫ్ఇండియా	3½	80½

లండను మారకము

	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
రంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు 4.03½	టు 4.03½
లండను - ప్యారిసుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, ఆమ్స్టర్డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బరట్కు	17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)	1/5-15/16	1/5-15/16
,, బొంబాయి (వి)	1/6	1/6

న్యూయార్కు దూది

	న్యూయార్కు, మే 12:— కడపటిధర	నేటిధర
మే	12.39	12.29
జూలయి	12.42	12.30
అక్టోబరు	12.56	12.46
డిసంబరు	12.64	12.51
మన్నరకము హోజరు	12.59	12.63

July (Highest) 12.47 at 10.00 A. M.
,, (Lowest) 12.38 at 11.01 A. M.

న్యూయార్కు మారకం

	న్యూయార్కు, మే 12:— వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండను మీద	4.03¼	4.03¼

వేరుసెనగ

	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
కోరమాండల్ తీరపు		
వేరుసెనగ టన్ను 1-కి		
పా.	17-5-0	మే 17-5-0
	Quoted	Quoted
	17-5-0	జూన్ 17-5-0
	Quoted	Quoted

లండన్ ధాన్యాదులు

	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
టన్ను, టోరియా		
కడపటిధర నేటిధర		
కెనడా 15-10-0	మే-జూన్	15-10-0
	Quoted	Quoted
అముదపుగింజలు బొంబాయి టన్ను		
పా॥	17-15-0	.....
	Quoted	
ప్రత్తిగింజలు		
ఈజిప్టునల్లనివి	8-2-6	.....
	Quoted	
అవిసెనూనె		
	లండను, మే 12:— కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్ హండ్రెడ్ వైటు		
అవిశనూనె	41¼	41¼

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మే 12:—

స్టాక్ ఎక్స్ఛేంజిధరలు తక్కువలో నిలుకడతోనుండి వ్యాపారం సామాన్యంగా జరిగెను. నారమరలు బాగున్నవి లేయాకులు, దూది వెలలు నిలుకడలో నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలవెల కొద్దిగా తగ్గెను. ఇంజనీరింగు, పారిశ్రామిక వాటాలు మాత్రము లేకుండెను. షేర్ మార్కెటు సభ్యుడొకడు చనిపోవుటచేత మార్కెటు మధ్యా 2 గంటలకు మూయబడెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 12:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
జూన్ (ఏప్రిల్-మే 1941)	261-8-0
,, (జూలై-ఆగస్టు)	229-0-0
,, (క్రొత్త ఏప్రిల్-మే 1942)	214-8-0
తుమ్రా మే	162-1-0
,, జూలై	164-4-0
,, (డిసంబరు-జనవరి)	169-4-0
తుంగాల్ మే	125-8-0
,, జూలై	127-12-0
,, (డిసంబరు-జనవరి)	134-4-0
జూన్ (జూలై-ఆగస్టు)అత్యధికధర	229-8-0
,, (జూలై-ఆగస్టు)అత్యల్ప ధర	225-8-0

దూదిధర అనుకొన్నదానికంటె తక్కువగా ప్రారంభమై స్వల్పవృద్ధి అమ్మకం వల్ల మరింత నుండగలెను. తరువాత బేరం బాగా జరిగినందున వెలకొంత అభివృద్ధిగాంచెను. ముగింపువేళకు నిలుకడతో నుండెను.

బొంబాయిపంటలు

	బొంబాయి, మే 12:—	
గోధుమలు	(సెప్టెం)	రూ. 4-0-6
అవిసెగింజలు	(సెప్టెం)	5-5-0
తేకుచెనగలు	(మే)	27-7-0

(అ. ప్రె.)

కొలంబో రబ్బరు

	కొలంబో, మే 12:—
నేడు రబ్బరు వెలచాప, క్రేప్	
రెండూ 61 సెంట్లు.	
శనివారంనాటి ముగింపుధర	
చాప, క్రేప్ రెండూ 60¾ సెంట్లు.	

సింహళపు పంటలు

కొబ్బెర మార్కెటు మూయబడెను.

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఎం. టి. టన్ను 1-కి) రూ 190/00 (నామకం)

(అ. ప్రె.)

మదరాసు లోహపు మార్కెటు

(స్వకీయవిలేఖరి)

మదరాసు, మే 13:—

గాల్వనైజులు ముళ్లతీగె (డబులు నైన్) చుట్ట రూ. 22-8-0

కంకుమలాముతేకులు:— డోరియా తేకులు

24 గేజి హండ్రెడు వెయిటు కట్ట		24-0-0
26 ,, ,, బండలు		36-0-0
సాదాతేకులు:—	26 గేజి హండ్రెడ్ వెయిటు	రూ 33-0-0
,,	24 గేజి	రూ 30-0-0

మెటల్ షీట్సు గుండ్రనివిచదరమైనవి

(హండ్రెడ్ వెయిట్)

యం. యస్. గుండ్రనివి 3/16	31-0-0
డిటో 1/4	27-0-0
డిటో 5/16	26-0-0
డిటో 3/8	24-0-0
డిటో 1/2" టు 1"	23-8-0

యం. యస్. చదరమైనవి:—

(హండ్రెడు వెయిట్)

డిటో 3/16	31-0-0
డిటో ¼	27-0-0
డిటో 5/16	26-0-0
డిటో 3/8 టు 1"	24-0-0
డిటో ½" టు 1"	23-8-0

కడ్డీలు (హండ్రెడు వెయిట్)

పలకకడ్డీలు ¾ × ¼	24-8-0
డిటో ¾ టు 1 × 3/16	23-0-0
డిటో 1/4 నుండి ¾ × 1"	
గూరువంతున నుండి 3	21-0-0
స్క్వేడుకడ్డీలు ¼" టు ½" × 1"టు3"	42-0-0
అక్సిల్ కడ్డీలు 1½" నుండి 2	24-0-0

(ఉక్కు రేకులు బారువెల)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి	25-8-0
డిటో 3 రేకులు	26-0-0
డిటో 4 రేకులు	26-8-0
డిటో 5	26-0-0
డిటో 6 రేకులు	26-8-0
డిటో 7, రేకులు	28-0-0
డిటో 8 ,,	28-8-0
డిటో 9, రేకులు	28-0-0
డిటో 10 ,,	29-8-0
డిటో 11 నుండి	30-0-0
డిటో 12 రేకులు	30-8-0
డిటో 13 రేకులు	31-0-0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు) 1/16" టు ¼"	35-8-0
యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2"	26-0-0
,, ⅛ × 1" టు 1¾"	22-8-0
ముళ్లచీలలు 1" టు 6" పెట్టెలలో	42-0-0
,, పీపాలలో	41-0-0
యం. యస్. కోణములు	
,, ⅛" 23-0-0	3/16" 27-0-0
,, ¼" టు ½"	23-0-0
సిమెంటు (ఒక హండ్రెడ్ వెయిటు)	
"డాల్మియా"	2-2-0

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 12:—

వ్యాపారపరిష్కారమువల్ల బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి ఫార్వర్డుసెక్షను యీదినం మూయబడెను.

చెన్నపురి ధరలు

మదరాసు, మే 13:—

మారకము

టి. సి. రేటు తంతి పై	17-7/8
టి. సి. రేటు దర్శనము	17-7/8
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు డిటా డిటా	14-3/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల వాయిదా	18¼ పెన్నీలు
స్ట్రెయిట్సు డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు	
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు	
షాంఘై బ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 20 లు 100 డాలరులకు	
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి, రు 81½ లు ఎన్నులు (నామకము) 100	
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55¼ గిల్డర్సు 100 రూపాయలకు	
లండన్ న్యూయార్కు 4.03¼ నుండి 4.03¼ డాలర్సు స్టర్లింగుకు	
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 8%	
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%	

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

	రు. అ. పై
2½% ఋణము 1948-52	97-7-0
3% ,, 1941	100-6-0
3% ,, 1951-54	99-10-0
3% డిఫన్సుఋణ 1946	101-10-0
3% ,, 1968-65	94-6-0
3½% జి. పి.	95-6-0
3½% ఋణము 1947-50	102-9-0
4% ,, 1943	104-4-0
4% ,, 1960-70	108-6-0
4½% ,, 1955-60	112-14-0
5% ,, 1945-55	110-13-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952	97-14-0
3% ,, 1958	97-12-0
3% ,, 1959	95-14-0

మైసూరు ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-0-0
3½% ,, 1951-58	107-12-0
4% ,, 1958-68	115-5-0
5% ,, 1955	125-12-0
3½% ,, 1941-51 102-0-0	102-2-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-0-0
5% ,, 1948-58	105-8-0
3½% ,, 1956	104-0-0

వేరుసెనగలు

చెన్నపురి, మే 13:—

(351 బా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొపిరాపప్పు ఆఫీసురకం	23-0-0 23-4-0
స్థానిక రకం గ్రామకొనుగోలు	21-0-0 21-8-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల	
చెక్కురకం	46-8-0 47-0-0
ఎక్స్ పెల్లర్	48-8-0 49-0-0
టింకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల	61-8-0
కొలంబో	62-0-0 62-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపిల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	
1-వ రకం	66-0-0
2-వ రకం	57-0-0
3-వ రకం	49-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మే 13:—

బ్యారీ	27-4-9
కూండియా బస్తా 1-కి స్టాకులేదు	
ఇయ్యూరు చక్కెర 2 మణుగుల	26-14-9
కాన్పూరు	27-2-9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మే 13:—

బరసు 1-కి (టోకుధర)	28-10-6
బరసు 1-కి (చిల్లరధర)	28-11-0
పంటుబార్ గోల్డు తులం 1-కి (రెడి)	41-15-6
,, ,, (వా)	42-2-3
గోల్డుమూసా తులము 1-కి	41-8-6
పీతుపెండి తులము 100-1 (రెడి)	63-8-0
పెండి ,, (వాయి)	62-11-0
పెండితులము 1-కి	0-10-6

ఆర్జెంటైను భావములు

మాజీ అధ్యక్షుని ప్రసంగము

బుయినాస్ ఐరస్, మే 12:—

"స్వాతంత్ర్యము" అనే పాటను జాతీయ గీతం ఆర్జెంటైను అసెంబ్లీ అంగీకరించినదానికి 137 వ వార్షికోత్సవ సందర్భమున రాడికల్ పార్టీ సమావేశం జరిగింది. అప్పుడు ఆర్జెంటైను రిపబ్లిక్ మాజీ అధ్యక్షుడు లిబరలుపక్షనాయకుడు అయిన డా॥ అల్వియర్ ఉపన్యసిస్తూ "స్వాతంత్ర్యానికి మానవగౌరవానికి, క్రైస్తవుకు విరుద్ధంగాఉండే కొత్తహయాములు మాకక్కరలేదు. ఇప్పుడు కొంతమంది తాటస్థ్యమని అరుస్తున్నారు. వీరే కొంతకాలం ముందు ఫాశిస్టులంకలసరించి అల్లరికలుగజేయదలచినారు. కాని ఆ వ్యవహారము ఆంగ్ల-ఆర్జెంటైను సంబంధాలను కలతపెట్టజాలదు. అది స్నేహపూర్వకంగానే ఒకనాడు పరిష్కరింపబడును." అని చెప్పెను.

మద్రాసు రేడియో

(14-5-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు), 7-35గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీమతి టి. సులోచన కుమారి (వీణ) 8-25 గం. టాకీపాటల రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి టి. సులోచన కుమారి (వీణ) 2-0 గం. తమిళవార్తలు. 2-5 గం. తెలుగువార్తలు 2-10 గం.ఆంగ్ల మునాటిక 2-30 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5 గం. షేక్ చిన్నపీరు సాహేబు (నాగస్వరం) 5-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం క్రోతలనుండి లేఖలు. 6-15 గం. తెలుగునాటిక. 6-30 గం. శ్రీమతులు లీలా, సరోజని (గాత్రం) 7-0 గం. ప్రజాభిప్రాయాలు (ఆల్బర్టు జేసుదాసన్) 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమునవార్తలు. 7-50 గం షేక్ చిన్నపీరు సాహేబు (నాగస్వరం) 8-30 గం. శ్రీమతులు లీలా సరోజని(గాత్రం) 9-0 గం. జపానుగూర్చి ఆంగ్లమున హెచ్. యస్. టవుసుగారిచే ప్రసంగం. 9-10 గం గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. వర్తమాన విశేషాలు, (బి. బి. సి. ప్రసారం) 10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

(41-27 మీటర్లు.) సాయంకాలం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో రేడి. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-30 గం. వరకు 211 మీటర్లలో వలె 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె 9-30 గం. "బలిప్రదాత" శ్రీ వి. వి. రమణయ్యభాగవతులచే తెలుగులో హరికథ. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం : 7-30 గం. సంగీతం. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (వీణ) 8-30 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. ముసిరి, ప్రదీప్, శిరుకళత్తూరు శామ, నాసంతి రికార్డులు. 1-15 గం.టి. చౌడయ్య ఫిడేలు రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ పి. యస్. రత్నం పిళ్లై (గాత్రం) 2.0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. వేసంగిపాఠశాల. 2-30 ముగింపు.

3 వ ప్రసారం : సాయం. 5-0 గం వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ పి. యస్. రత్నంపిళ్లై (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి యస్. పి. చంద్రవదన (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7.0 గం.హాలండుగూర్చి ప్రసంగం. 7-15 గం. హిందూస్థానీపాటల రికార్డులు. 7-30 గం. ప్రకటనలు. 7-35గం. గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి యస్. పి. చంద్రవదన (గాత్రం) 8-30 గం. పల్లెటూరి పాటలు (ఏ. ఐ. ఆర్. విద్వాంసులు) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం ముగింపు.

విమానదాడి రక్షణ కార్యములు

(౫)

యుద్ధప్రయత్నానికి, రాజకీయపక్షాలకు సంబంధించినవి కావు

మదరాసు గవర్నరుగారి విన్నపము

ఇండ్లు బిడ్డలను రక్షించుకొనే విధానం

మదరాసు, మే 13:—

గవర్నరుగారి బాంక్వెటింగు హాలులో వారి అధ్యక్షతను నిన్న బహిరంగసభ జరిగెను. విమానదాడి రక్షణకార్యము లెంతవరకు జరిగినవో యికముందు యేమి జరుపవెంచిరో తెల్పుచు, ప్రత్యేకోద్యోగి వార్ని లీగా రుపన్యసించిరి. సభకు అడ్వైజరులు కోసు, ఆస్టిన్‌గార్లు, ఆర్కాటు నవాబుగారు వేదికనలంకరించిరి. పురప్రెద్దలు బిరుదాంకితులు, పెద్దఉద్యోగులు, పింఛను ఉద్యోగులు సభకు పెక్కండ్రు వచ్చియుండిరి.

గవర్నరుగారు ముందుగ ఉపన్యసించుచు యిట్లు తెలిపిరి:—విమానదాడి రక్షణకార్యముల గురించి ప్రజలకు తెలియజేయుటకు యీ సభ యేర్పాటు చేయబడెను. గత నవంబరులో దీపాలకు ముసుగులు వేయించినపుడే కొందరు యిష్టపడక ప్రతికూలంగా లేవి పేరు. అది పొరబాటే. ఓమూల యుద్ధం జరుగుచున్నా కష్టాలకు ఎవ్వరు సులభంగా అంగీకరించరు. మదరాసు ప్రభుత్వం వారుగాని, ఇండియా ప్రభుత్వంవారుగాని అనవసరంగా, యెట్టి అసౌకర్యములు కలిగించరు.

"ఇంతవరకు ఇండియాలో ఒక గుండు పేలలేదు. ఒక బాంబు పడలేదు. యుద్ధం ఇండియాకు రాలేదు. అంతమాత్రమున మన కెట్టి ప్రమాదం లేకుండానే ముగియనను కోడానికి వీలు లేదు. హిందూ మహాసముద్రంలో జర్మను యుద్ధనౌక ముంచబడిందను వార్త చదివియేయుంటారు. అది ముంచబడలేదనుకోండి.అపు డది మన దేశంపై పండ్లు ప్రేల్చేదేకదా? గత యుద్ధంలో ఎంతమ చేసినంతపని చేసియుండును కదా?

ప్రమాదం లేకపోలేదు

యుద్ధం కొనసాగినకొద్ది ఎట్లా పరిణమిస్తుందో యెవ్వరు ముందుగ చెప్పలేరు. శత్రుయుద్ధనౌకలు ఇండియాతీరపు నగరాలపై పండ్లు ప్రేల్చుటకుగాని, ఆ యుద్ధనౌకలపై నుండే విమానాలు బాంబులు వేయుటకుగాని అవకాశం లేకపోలేదు. అంతేకాక విమానాలపై నుండి కొద్దిమంది దిగి కొలది ఘంటలపిపు నానాబీభత్సంచేసి ప్రజలకు భయం కలిగించవచ్చు. ఇవన్నీ నేను ప్రజలకుభయం కలిగించడానికి చెపుతున్నానను కోవద్దు. నామాచలన్ని జరుగకనే పోవాలనియే ఆశిస్తున్నాము. అయినా, సముద్రంనుండిగండ్లు, ఆకాశంనుండి బాంబులు పడితే రక్షించుకొనే యేర్పాటులు చేయడం అవసరమని మిలిటరీ అధికారులు, మదరాసు ప్రభుత్వంవారు, ఇండియా ప్రభుత్వంవారు తలంచిరి. ఏలనంటే, శత్రువిమానాలేవచ్చి, మదరాసువంటి క్రిక్కిరిసియున్న నగరంలో బాంబులు వేస్తే అపారమగునష్టం కలిగి, ప్రజలు చాల భీతిచెందెదరు. మనపై ఎపుడు దెబ్బపడునో చెప్పజాలం. కావున అన్ని రక్షణకార్యములు చేయుటమంచిది. మనం సిద్ధంగా ఉండాలి. దాడివలన కలిగేనష్టం అత్యంతస్వల్పంగా ఉండేటట్లు చూచుకోవాలి.

మంటల బాంబులుపడితే వాటిని వెంటనే ఆర్పకుంటే చాల నష్టంకలుగుతుంది కావున విమానదాడి రక్షణకార్యములందు అందరు పాల్గొనాలి. ఏపనిలోఉన్న వారయినాసరే, యీ పనికి తోడ్పడాలి.

రక్షణ పరికరాలు

ప్రభుత్వోద్యోగులు ఎ. ఆర్. పి. (విమానదాడి రక్షణ) కార్యములందు పాల్గొనలేదని విమర్శలు బయలుదేరుచున్నవి. వారు గూడ యీ కార్యములందు పాల్గొనవచ్చునని యిపుడు ఉత్తరువు చేయబడినది. పెద్ద యిండ్లు యజమానులు రక్షణపరికరములు స్వంతంగా సంపాదించి ఉంచుకోవాలి క్రిక్కిరిసియున్న యిండ్లలోనుండి పేదవారు స్వంతంగా సేకరింపలేరు కనుక ప్రభుత్వంవారే జరపవలెదరు. నిజంగా మనవారికి ప్రమాదం ఉందనే నమ్ముచున్నాను. కావున అన్ని తరగతులవారు యీ కార్యములందు తోడ్పడి రక్షణవిధానం జయప్రదంగా కొనసాగజేయవలెనని కోరుచున్నానని.

చార్ల్లిగారు, నగరంలో జరుగుచున్న రక్షణకార్యములగూర్చి వివరంగా తెలిపిరి. నగరమంతా ఆరు భాగాలుగా విభజించి, వార్డులను నియమించి, వారిక్రింద కొందరు ప్రచారకులనునియమించి, వారు యింటింటికి పోయి రక్షణకార్యములందు శ్రద్ధవహించవలసినఅవసరం బోధింపజేతురుమనిరి. ఈపనికి నడుంకట్టుకొన్నవారు గౌరవంగల వారుండాలనిరి. మొత్తం పదివేలమందికి ట్రెయినింగు యిస్తామనియు, ముందుగ ఆరువేలమందిని చేర్చుకొందుమనియు చెప్పిరి. వైద్యులు నర్సులు ఎక్కువమంది యీకార్యములందు పాల్గొనుటలేదని చెప్పిరి. స్త్రీలుకూడ యీపనిలో చేరవచ్చునని.

ఉపన్యాసానంతరం కొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు చార్ల్లిగారు జవాబులు చెప్పిరి. మంటలార్పుదళం, సహాయదళం, యిండ్లుఆర్పుదళంలో చేరేవారికి 0-8-0 చొ॥ ప్రభుత్వంవారు యిచ్చి ప్రోత్సహింపదలచిరనియు, ప్రస్తుతం ప్రజలు దానోనుటకు షెల్టరు గుహలు పెద్దని కట్టించదలచుకోలేదుగాని, పార్కులలో చిన్నసమోనా గోతులు త్రవ్వించుచున్నారనియు, విమానదాడి సమయమున బయట వీధులలోకి పారిపోవుటకన్న యిండ్లలో ఉండుటయే మంచిదనియు, బయటనున్నవారు 15 గురు చనిపోయినపుడు ఇండ్లలోవారు 1 చనిపోయినట్లు లండను సంఖ్యలు తెల్పుచున్నవనియు కొందరి ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా తెలిపిరి. జిల్లాలలో యీ రక్షణ కార్యములు యింకా ప్రారంభించ లేదనిరి. 3000 ఉక్కు తలకవచము లున్నవనియు. ఎ. ఆర్. పి. వార్డనులకు శిక్షణ పూర్తి కాగానే ఒప్పగింపబడునవనియు చెప్పిరి.

3000 మంది వార్డనులు అవసరమనియు, ఇపుడు 248 మంది శిక్షణ పొందియున్నారు, యింకను 259 మంది శిక్షణ పొందుచున్నారనియు ఇంకా 404 మంది క్రొత్తగ చేరియున్నారు. వీరిలో కొందరు అసమర్థులై మొదటి పరీక్ష కాగానే తిరిగి రాలేదనియు చెప్పిరి.

ఆర్. డి. డెనిస్టనుగారు గవర్నరుగారికి వందనము లర్పించిరి.

బాంబులకు పక్షపాతంలేదు

గవర్నరుగారు సభను ముగించుటలోపున, ఎ. ఆర్. పి. పని యుద్ధ ప్రయత్నములతో సంబంధించినదికాదనియు, యుద్ధవిధివంటిదికాదనియు, అందుచే అన్ని రాజకీయపక్షాలవారు, అన్ని తరగతులవారు యింపహాల్గొనవచ్చునని యు తెలిపిరి. రక్షణ కార్యములకు రాజకీయములు లేవు. అవి అందరికి సంబంధించినవి, 50.000 అడుగుల ఎత్తునుండి పడేబాంబు క్రిందనున్నవారి రాజకీయాభిప్రాయము లెట్టివో అని ఆలోచించక అందరిని ఒక్కలాగే బాధించును. (హర్షము) అందుచే ఏ ఆర్.పి. కార్యములందు అందరు చేరి, ప్రతివారియిండ్లు కుటుంబాలు ఆస్తులు రక్షించుకొనుటకు తోడ్పడవలెనని కోరుచున్నానని గవర్నరుగారు తెలిపిరి.

సౌఖ్యమునకు రెక్సోనా

ఇరువిధముల మంచిచేయు అందమైన సబ్బు.

రుద్దినప్పుడల్లా ముచ్చటైనదురుగు, దానితో అయ్యేపనులు రెండువిధాలు. ఒకటి నిరామయంగా శుభ్రపరుస్తుంది. చర్మాన్ని తరుచుగా వేధించే క్రిములన్ని తొలగిస్తుంది. ఇందుగల పుష్టికరమైన నూనెలు చర్మానికి

నోరూరచేస్తవి. చర్మం స్వచ్ఛంగాను, మిలమిలమంటూ తేజరిల్లుతూ ఉంటుంది. మీ చర్మస్వాస్థ్యాన్ని సంరక్షించి, మీ చర్మ లావణ్యాన్ని కాపాడుతుంది. కనుక నేమీరు రెక్సోనాసబ్బుని అనుస్థానంగా వాడండి.

రెక్సోనాలో ప్రత్యేక వస్తువు కాడిల్-మీపాలిటి పరప్రసాదం

ఆరోగ్య వస్తువులలో ప్రత్యేక పదార్థం కాడిల్ రెక్సోనాలో చేరిఉంది. చర్మాన్ని సూక్ష్మంగాను, మృదువుగాను చేసే శక్తి దీనికేకద్దు. ఇది చర్మంలోపలికి పోతుంది. మీ అశుభ్రతలనన్ని పరిశుద్ధం చేస్తుంది.

Rexona

సబ్బు, లేపం:— తెనూలావణ్యాన్ని సంరక్షించి, శోభను పెంపొందిస్తవి.

REXONA PROPRIETARY LIMITED.

రెక్సోనా లేపము లేకుండా ఏకుటుంబము యుండకూడదు. కురుపులని, చాకలి అంటును, వేడి దద్దుర్లను, చల్లపరిచి శీఘ్రంగా నయంచేస్తుంది.



RP 16—169 TL

జనరలు ఆస్పత్రిలో ఖైదీలు

ఆరోగ్యం నయంకాలేదు

మదరాసు, మే 13:—

మదరాసు జనరలు ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదుగురు రాజకీయ ఖైదీలు చికిత్సనొందుచున్నారు. వారి ఆరోగ్యము నయం కాలేదని తెలియుచున్నది.

ఎస్. సత్యమూర్తిగారికి నిద్రకు మందు లేనిది నిద్రపట్టకుండా ఉంది. వేడి భరించలేకున్నారు.

పి. రత్నవేలు లేవరుగారు కడుపునొప్పి చికిత్సకై రప్పించబడిరి. ఆపరేషను అవసరమని తెలుస్తున్నది. వీరు తన వ్యవహారాలు చక్కబెట్టుకొనుటకు బంధువులు మదరాసునకు మార్చుటకై మూడు నెలలు పెరోలుపై సెలవొసంగకోరగా ప్రభుత్వంవారు ఆపరేషనుఅయినపిమ్మట ఒకనెల కావలిస్తే వెళ్లవచ్చునని సేవరికి లేవరుగారు ఆ సూచన నిరాకరించిరి.

సోమయాజులుగారు కడుపులో గాస్ట్రిటిసుచే బాధపడుచున్నారు. వీరును తన యింటియందే నిర్బంధమునం దుంచవలెనని కోరిరి. వారి బంధువులుకూడ ఆ ప్రకారం దరఖాస్తుపెట్టిరని తెలియుచున్నది. ఎస్. ఆర్. రాజు, అప్పాస్వామిగార్లు మరి యిరువురు రాజకీయఖైదీలు జనరలు ఆస్పత్రిలో కలరు.

ఉద్యోగుల మార్పులు

డబ్ల్యు. ఇ. మిడిలుటనుగారు,జిల్లా సూపర్నెంటు మే 15 నుండి ఆరువారాలు సెలవొసంగబడిరి. సెలవనంతరం కడప జిల్లా సూపర్నెంటుగ నియమింపబడిరి.

పి. వి. సుబ్బరావుగారు కృష్ణాజిల్లాఆక్టింగు కలక్టరు జులయి 31 వరకు సెలవొసంగబడిరి.

మేజరు ఎఫ్. ఎం. మాస్టరుగారు మదరాసు జనరలు ఆస్పత్రిసూపర్నెంటుగ నియమింపబడిరి.

పైదాపేటవద్ద ఎలక్ట్రిసు వైర్లుక్రిందపడి కాలులేగిన శేషాచలం అను దేశీయ వైద్యవిద్యార్థి జనరలు ఆస్పత్రిలో ఆదివారం రాత్రి చనిపోయెను.

రుడాల్ఫు హెస్ స్కాట్లాండులో పట్టుబడుట

ఆంధ్రపత్రిక

1941 సం. మే 13 తేది మంగళవారము

పార్లమెంటు సమావేశమునకు నిరభ్యంతరము

రుడాల్ఫు హెస్ పట్టువడెను

నాజీపక్షనాయకుడు స్కాట్లాండులో దిగెను

మితిచెడి విమానంలో వెళ్లి మరణించెనని బర్లిను ప్రకటన

కాలు విరిగి గ్లాస్గో ఆసుపత్రిలో నున్నాడు

లండను, మే 12:—

వీడోక్కలులేఖను వ్రాసిపెట్టి, హిట్లరుతర్వాత జర్మనీనాయకుడైన రుడాల్ఫు హెస్ జర్మనీనుంచి పారిపోయివచ్చి, ఇప్పుడు స్కాట్లాండులో ఉన్నాడు. అతడు ఒక జర్మను పోరాటవిమానమునుంచి పడెను. ఆ విమానమునకు తిరిగి జర్మనీకి వెళ్లుటకు కావలసిన పెట్రోలు ఉండజాలకుండుట గమనింపదగిన సంగతి.

ఈ యుద్ధంలో నెల్ల ఇది అత్యద్భుతమైన సంగతి. దీనినిగురించి బర్లినువారు తామే వార్త ముందు తెలుపుటకుగా ప్రకటించారు. మతిభ్రమణమును సూచించునట్లు ఒక ఉత్తరమును వ్రాసిపెట్టి హెస్ వెళ్లినాడు. అతడు ఆత్మహత్యయినా చేసుకొని ఉంటాడు. లేదా విమానమునుండి పడియుంటాడు, అని బర్లిన్ప్రకటన.

ఆతర్వాత కొన్నిఘంటలకు బ్రిటిషుప్రధాని నివాసమైన 10, డౌనింగువీధిలో అధికార ప్రకటనయందు ఈ అద్భుతమైన సంఘటన తెలుపబడినది.

కాలు విరిగెను

రుడాల్ఫు హెస్ నేలకు దిగినప్పుడు కాలిమడిమ విరిగెను. తానెవరో గుర్తుతెలియడానికిగాను అతడు వివిధనయస్సు లప్పుడు తీసుకొన్న తన ఫోటోగ్రాఫులను తెచ్చినాడు. అతనిని బాగా తెలిసిన చాలామంది అతనిని గుర్తించారు. అతడు ఇప్పుడు గ్లాస్గో ఆస్పత్రిలో నున్నాడు. అతనిని చూడడానికి బ్రిటిషు విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకడు గ్లాస్గోకు విమానంమీద వెళ్లినాడు.

ఈ విచిత్రమైన సంఘటనగురించిన ప్రకటనను ప్రపంచ పత్రికాప్రతినిధులందరికి గుక్కిరి బిక్కిరి మనకుండా వినిపించినప్పుడు ప్రచారమంత్రి డఫ్ కూపరుగారు ఉండిరి.

జర్మను రేడియో ప్రకటన

లండను, మే 12:—

హిట్లరు తర్వాత జర్మనీనాయకుడైన రుడాల్ఫు హెస్ మే 10 వ ఆస్సుబర్గునుండి విమానంలో బయలుదేరాడు. అప్పటినుండి అతనివార్త ఏమీ తెలియదు. అతనికి ప్రమాదమైనా సంభవించిఉంటుంది లేదా అతడు బుద్ధిపూర్వకముగా విమానమునుండి దూకి ఉంటాడని జర్మనురేడియో తెలిపింది.

చనిపోయినాడా?

బర్లిను, మే 12:—

మే 10 వ తేదీని ఆస్సుబర్గునుండి విమానంతో వెళ్లిన రుడాల్ఫు హెస్ అంతు తెలియని సందర్భాలలో అకస్మాత్తుగ మరణించారు. అతనికి మతిభ్రమణకలిగెను. అతడు విమానమునుండిదూకెను, లేదా ప్రమాదానికి లోనయ్యెను. అతని అంగరక్షకులను అరెస్టు చేయవలసినదని హిట్లరు ఆజ్ఞాపించెను, అని అధికార జర్మను వార్తాసంఘం నేడు తెలిపినది.

పార్టీ ప్రకటన

రుడాల్ఫు హెస్ వయస్సు 45. నాజీలలో అతడు మూడోవాడు. హిట్లరు, గోరింగ అనంతరం అతడు జర్మనీఆధిపత్యానికి నియమింపబడి యుండెను. నేమనల్ సోషలిస్టు పార్టీవారి ప్రకటనను జర్మను వార్తా సంఘం ఇట్లు తెలిపినది:—"పార్టి సభ్యుడైన రుడాల్ఫు హెస్ అనేక సంవత్సరాలనుండి జబ్బుగా నున్నందున, అతనిని ఇకమీద విమాన ప్రయాణం చేయవద్దని హిట్లరు కఠినంగా ఉత్తరువు చేసియుండెను. అయినా ఉత్తరువులకు వ్యతిరేకంగా హెస్ ఇటీవల ఒక విమానాన్ని సంపాదించగలిగెను. అతడు ఆస్సుబర్గునుండి మే 10 సాయంత్రం 6 ఘంటలకు విమానంలో బయలుదేరినాడు. ఇంతవరకు తిరిగి రాలేదు. అతడు ఒక జాబు వ్రాసిపెట్టి పోయినాడు. అందులోని విచ్చిమాటల బట్టి, మతి చెడిపోయిందనిన్నీ, ఏవో భ్రమలతో బాధపడుతున్నాడనిన్నీ తోస్తుంది. అతడు విమానం మీద వెళ్లేసంగతి హెస్ అంగరక్షకులకు తెలిసే ఉంటుంది. అలా వెళ్లగూడదని హిట్లరు నిషేధించిన సంగతి కూడా వారికి బాగా తెలుసు. హిట్లరు ఉత్తరువులకు వ్యతిరేకంగా వర్తించి, వారు అతనిని విమానంమీద వెళ్లకుండ జేయకపోయినందుకును, అతని విమానయాత్రల గురించి తెలుపనందుకును వారిని అరెస్టుచేయ వలసినదని ఫూరర్ (హిట్లరు) ఆజ్ఞాపించాడు. ఈ సందర్భములో, పార్టీ సభ్యుడైన హెస్ విమానము నుండి దూకైనా ఉండాడు, లేదా అతనికి ప్రమాదం సంభవించి ఉంటుందని అనుకోవాలి."

స్కాట్లాండులో దిగుట

లండను, మే 12:—

హెస్ స్కాట్లాండులో దిగాడని అధికారికత్వ తెలుపబడినది.

డౌనింగు స్ట్రీటు ప్రకటన

లండను, మే 12:—

10 డౌనింగు వీధినుండి రాత్రి 11-20 ఘంటలప్పుడు ఇట్లు ప్రకటింపబడినది:—

"జర్మనీ ఉపనాయకుడును, నేమనల్ సోషలిస్టు పార్టి నాయకుడైన రుడాల్ఫు హెస్ ఈక్రింది సందర్భాలలో స్కాట్లాండులో దిగాడు:—

శనివారం (మే 10) రాత్రి ఒక మెస్సర్ష్మిట్ 110 రకం విమానం స్కాట్లాండు కోస్తా దాటి గ్లాస్గో వైపుగా ఎగురుచుండెనని మన గస్తీ విమానములు తెలిపినవి. మెస్సరుష్మిట్ విమానానికి, జర్మనీకి తిరిగి వెళ్లడానికి పెట్రోలు ఉండదు గాబట్టి, ఈవార్తను మొదట నమ్మలేదు. తర్వాత గ్లాస్గో సమీపమున ఒక మెస్సర్ష్మిట్ 110 విమానము కూలినది. అందులోని ఫిరంగులలో గుండ్లులేవు. కొంతసేపైనతర్వాత ఒక జర్మను ఉద్యోగి అందులోనుండి దూకెను. అతడు తన పారాచూట్‌తోసహా ఆ ప్రాంతాన నడిమంచిరిగి పడియుండగా కనబడెను. అతనిని గ్లాస్గోలో ఒక ఆసుపత్రికి తీసుకొనివెళ్లిరి. మొదట అతడు తన పేరు హేరక్ అని చెప్పాడు. కాని తర్వాత తాను రుడాల్ఫు హెస్ అని తెలుపుకొన్నాడు. తానెవరో గుర్తుతెలుపుటకుగాను వివిధవయస్సులప్పుడు తీయబడిన తన పోటోలను అతడు తనవెంట తెచ్చినాడు. రుడాల్ఫు హెస్‌ను స్వయంగా తెలిసిన అనేకమంది ఆ ఫోటోలు హెస్‌వే అని అన్నారు. అందువల్ల యుద్ధానికి ముందు హెస్‌తోబాగా పరిచయమున్న ఒక విదేశాంగ కార్యాలయోద్యోగిని ఆస్పత్రిలో అతనిని చూడడానికిగాను గ్లాస్గోకు విమానంమీదం పంపడమైనది."

స్కాట్లాండులో అధికారులు తీసుకొనిపోవుట

లండను, మే 13:—

రుడాల్ఫు హెసు స్కాట్లాండులో గ్లాస్గోలో డేవిడు మెక్సీను అనే వ్యవసాయదారుని పొలంలో మెక్సీను కుటీరానికి చేరువగ విమానంలోనుంచి పారాచూట్ సహాయంతో కిందికి దుమికాడు. అతనికి గాయాలు తగిలాయి అతడు పొలంలో పడిపోయాడు. మెక్సీను అతనిని లేవదీసి తనయింటికి తీసికెళ్లాడు. అక్కడ హెరు హెసు మెక్సీను తల్లితోను బంధువులతోను వకగంటసేపు మాట్లాడాడు. అవతల అధికారులువచ్చి హెరు హెసును తీసుకొనిపోయారు. అతడు హెరు రుడాల్ఫు హెస్సే అని బాగా గుర్తుపట్టారు, అని ప్రచారణశాఖ మంత్రులు ప్రకటించారు

కొడుకుకోసం విచారం

హెరు హెసు జర్మనీలో నేమనలు సోషలిస్టుపార్టీ నాయకుడు. జర్మనీ పార్లమెంటుసభకు ఉపనాయకుడు. ఇతడు జర్మనీనుంచి స్కాట్లాండుకు యుద్ధవిమానంలో వచ్చాడు. ఇతడు పారాచూట్‌లోనుంచి దుమకడంలో కాలిసీలిపండ బెణికింది. మెక్సీను కుటుంబవారు హెరు హెసుకు టీ నిస్తే అతడు తాగలేదు. "ఇంతపొద్దుపోయి టీ తాగడం నాకలవాటులేదు. ఇది నా కొడుకు ఫోటో. వానికి నాలుగోయేడు. ఈవాళ పొద్దున్న వానిని నేను జర్మనీలో చూశాను. నేను మళ్లీ నాకొడుకును యెన్నడు చూస్తానో తెలియదు." అని హెరు హెసు అన్నాడు.

హిట్లరుతో సంబంధమును వదులుకొనుట

హెరుహెసు 18 యేళ్లనుంచి హిట్లరుకు తోడునీడగావున్నాడు. అందువల్లనే యితనికి నీడ (షాడో) అనేపేరుకూడా వచ్చింది. గోరింగు, గోయబెలు, హెసు, వీరు ముగ్గురు హిట్లరుకు ముఖ్యాంతరంగికులు. వీరిలో హెసుమీదనే హిట్లరుకు యెక్కువ నమ్మకం. అటువంటి హిట్లరును హెసు యీవాళ వదిలేశాడు. దక్షిణ జర్మనీనుంచి హెసు విమానంమీద యీవాళపొద్దున్న బయలుదేరి 700 మైళ్లు వంటరిగా ప్రయాణంచేసి స్కాట్లాండులో దిగాడు.

ఇతడు హిట్లరు ప్రయివేటుశాఖ కార్యదర్శి

హెరుహెసు హిట్లరుకు ఆంతరంగిక కార్యదర్శి. హిట్లరు తరువాత గోరింగు, గోరింగుతరువాత హెసు జర్మనీకి డిక్టేటరులు కావాలని హిట్లరే నిశ్చయించాడు. హిట్లరు యొక్క శుక్రవారమనిషి అని కూడా హెస్సునుపిలుస్తారు. హిమ్లరు, గోయబెల్సు, రిబన్‌ట్రాపు గోరింగు వీరందరికంటే హెస్సు హిట్లరుకు ముఖ్యతముడు. పాతబీరుగార్డెరోజులలో హిట్లరుతోపాటు హెస్సును కూడా లాండ్సుబెర్గుకోటలో నిర్బంధంలో వుంచారు. అప్పటి దొరతనంవారు వీరికి అన్ని సౌకర్యాలను సమకూర్చేవారు. హిట్లరు డిక్టేటరు అయిన తరువాత హెస్సు లెయిజనుస్టాఫుకు ముఖ్యనాయకుడైనాడు. అన్ని రహస్యవార్తలను యితడు హిట్లరుకు తెలియజేసేవాడు.

రుడాల్ఫు హెస్ గారు

పూర్వచరిత్ర

హెస్సు తన బాల్యమును యీజిప్టులో గడిపాడు. అలజ్జాండ్రియాలో ఇంగ్లీషు స్కూలులో విద్యాభ్యాసంచేశాడు. 1914లో యుద్ధం ప్రారంభమయినందున యితడొక ఇంగ్లీషు విశ్వవిద్యాలయంలో చేరడానికి వీలులేకపోయింది. ఇతనికి పార్టీ అభిమానం అత్యధికంగావుంది. స్టార్మ్‌ట్రూపీరులు ధరించే బూడిదరంగుమర్టను, హిట్లరుబ్లాకుగార్డు ధరించే నల్లకోటును తప్ప మరే యూనిఫారమును యితడు ధరించడు. యితడు సౌమ్యస్వభావం కలవాడు, మితభాషి. అతిదురుకుగా పనిచేస్తాడు.

నాజీ నాయకులందరిలోను హిట్లరుతరువాత యితడే నిరాడంబరంగా జీవించడంలో మొదటి వాడు.

నాజీ నాయకులలో విభేదాలు కలిగాయా? అమెరికావారి అభిప్రాయం

హెసు జర్మనునుంచి పారిపోయి రావడంవల్ల నాజీనాయకులలో అభిప్రాయ భేదాలు కలిగాయా? అని అమెరికాలో వాషింగ్టనులో చాలామంది అడుగుతున్నారు. హెసు 'యీలాగు చేయడంవల్ల జర్మనీ దేశీయులకు అధికమైన ఆందోళనం కలుగుతుంది. 1934 జూను 30 వ తేదీని జర్మనీలో హిట్లరు చాలామందికి రక్తస్నానం చేయించాడు. అటువంటి ఘోరం మళ్లీ యిపుడు జరుగుతుందేమో? అందువల్లనే హెసు పారిపోయి వచ్చాడేమో? అని మరికొందరంటున్నారు. "హెసు బాగా ఆలోచించే యీలాగు చేశాడు" అని అమెరికాలో ఒక మానసిక శాస్త్రజ్ఞుడన్నాడు. "హెసుకు దెబ్బ నసాళం అంటింది. ప్రపంచం అంతరించిపోతుందని అతడు భయపడ్డాడు. ఈసమయంలో జర్మనీలోవుంటే చావు తప్పదు. బ్రిటనకుపోతే అక్కడ యింటరును చేస్తారేగాని చంపరు గనుక యిదే మంచిది అని హెస్సు నిదానంగా ఆలోచించాడు. ఖంగారు పడకుండాను తన లోగుట్టును యెవరికీ తెలుపకుండాను ఒంటరిగా విమానంలో స్కాట్లాండులో దిగాడు" అని అమెరికా దొరతనంవారి ఉన్మాదవైద్యశాల ప్రధానాధికారి చెప్పాడు.

హెస్సుకు బదులుగా మార్టిను బోరుమనును నియమించుట

బర్లిను, మే 18:—

హెసు పారిపోయినంగున హిట్లరు తనకు డిప్యూటీగా మరెవరిని నియమించదలచుకోలేదు. హెస్సుకు బదులుగా మార్టిను బోరుమనును నియమించాడు. డిప్యూటీ పదవిని రద్దుచేశాడు. బోరుమను 1933 నుంచి హెస్సు సిబ్బందికి ప్రధానోద్యోగిగా పని చేస్తున్నాడు.—అని బెర్లినుంచి వార్త వచ్చింది.

మెక్లీన్ చెప్పిన సంగతి

లండను, మే 18:—

మెక్లీను స్వయంగాచెప్పిన కథ యిది:—

నేను ఇంట్లోవుంటిని. ఇంట్లోని తక్కిన వారంతా నిద్రబోవుచుండిరి. పైన విమాన శబ్దం వినిపించింది. పొలంవెనకకుపరిగెత్తాను. అక్కడికి విమానం కూలినశబ్దం వినిపించింది. రెండువందల గజాలదూరమున విమానంమండుచుండగా చూచినాను. నాకు ఆశ్చర్యం వేసింది. చీకట్లో గాలినుమ్మటం దిగుచుండుటనుచూచి నాకు కొంచెం భయంకలిగింది. జర్మను వైమానికుడు విమానమునుండి దూకినాడనుకొని, ఇంటికి పరుగెత్తాను. అక్కడ అందరూ నిద్రబోవుచుండిరి. ఏదైనా ఆయుధం దొరుకుతుందేమోనని వెదికానుగాని, గడ్డిలాగేకర్ర తప్ప వేరేమీ కనిపించలేదు. ఇంటివెనుకనుండి పొలానికివెళ్ళగా, అక్కడ ఒకడు నేలమీద పండుకొని యుండెను. దగ్గరగాలినుమ్మటం పడియుండెను. అతనికాలికి దెబ్బతగిలినట్లు నేను గ్రహించి, ఇంట్లోకి తోడుకుబట్టి, తీసుకొని వెళ్లాను. అప్పటికి మా అమ్మ, చెల్లెలు లేచారు. టీ తయారు చేసారు. ఇంతఆలస్యంగా నేను ఎప్పుడూ తాగనంటూ, అతడు టీ పట్టన్నాడు. మంచి నీళ్లు కావాలన్నాడు. పైనికాధికారులకు ఈ సంగతి తెలుపబడినది. ఇంతలో అతడు మాతో స్వేచ్ఛగా మాట్లాడుచుండెను. తన చిన్నకొడుకుబొమ్మలు చూపించి, అతనిని గురించి, సగర్వంగా చెప్పుచుండెను. నాలుగు ఘంటలముందు జర్మనీనుండి బయలుదేరాను, చీకటిపడుచుండెను గాబట్టి దిగానని అతడన్నాడు. అతడు మాట్లాడినవిధం బట్టి అతడు నాగరకుడని నాకు బోధపడినది. ఇంగ్లీషును విదేశీయులు మాట్లాడినట్లు అతడు మాట్లాడినా, స్పష్టంగా ఉండెను. మేము చెప్పిన ప్రతిమాటా అతనికి బోధపడినది. ఆరడుగుల గంభీరమైన మనిషి. అద్భుతమైన విమానదుస్తులు ధరించియుండెను. తనను గౌరవంగా చూస్తారని అతడికి పూర్తినమ్మకం ఉండినట్లుండెను. ప్రమాదం లేకుండ దిగడం అదృష్టం అని అతడు మాటిమాటికి అనేవాడు. మా అమ్మ, చెల్లెలితో అతడు పెద్దమనిషిగానే ప్రవర్తించాడు. లోపలికివచ్చునప్పుడు వెళ్లునప్పుడు శిరస్సుగా శిరఃకంపము చేస్తాడు. మేము తనకుచేసిన సహాయానికి పలుమారు వందనములర్పించాడు. తన గాలిసుమ్మటమును గురించి అతడు చాలా ఆదుర్దాగానుండెను. "నా ప్రాణం దానివల్ల దక్కినది. అది నాదగ్గర ఉంచుకోవాలని ఉంది" అని అన్నాడు. అధికారులు వచ్చినప్పుడు అతడు మందహాసంచేసి, తానునిరాయుధుడనని వారికి నమ్మకంగా చెప్పి, వారుచూచుకోడానికి చేతులెత్తినాడు. ఆతర్వాత అతనిని తీసుకొనివెళ్లిరి.

హెస్ విమానంలో మాయమైనాడని జర్మనీనుండి వార్తలురాగానే ఆతనిఫోటోలు మెక్లీనుకు అతనికుటుంబీకులకు చూపబడినవి. మెక్లీను కుటుంబంవారు రేడియోలో ఆసంగతి వినినందున శనివారంరాత్రివచ్చిన క్రొత్తవాడు హెస్సనే నిర్ధారణచేసుకొన్నారు.

హెస్ హిట్లరుకు సలాంచేస్తున్న బొమ్మ చూపగానే "వాడే, ఏమాత్రం సందేహం లేదు" అని మెక్లీను అన్నాడు.

హెస్సును ఆసుపత్రి నుంచి పంపివేయుట

లండను, మే 13:—

హెస్సుగారిని గ్లాస్గో ఆసుపత్రినుంచి మరొకచోటికి పంపివేసిరి. ఎక్కడికి పంపిరో తెలియదు.

32 వేల క్రొత్త సైనికులు

కనడా మంత్రిప్రకటన

ఒటావా, మే 12:—

రెండు నెలలో 32 వేల మంది క్రొత్తగా సైన్యములో చేరవలెనని కనడా రక్షణ మంత్రి విజ్ఞప్తిచేసెను.

సైన్యంలోను మార్పులు

స్పెయిను నియంతచర్య

జర్మను సేనలను రానిచ్చుటకు ఆత డొప్పుకొనెనని ఒకవార్త

అనాక్రమిత ఫ్రాన్సు ఆటంకము?

మాడ్రిడ్, మే 12:—

స్పెయినులో తనమాటతెప్ప ఇతరుల ఎవ్వరి మాట చెలామణిగాకుండుటకై స్పెయిను నియంతయగు ఫ్రాంకోగారు ముఖ్యమగు ప్రభుత్వోద్యోగములలో ఇప్పుడున్నవారిని తొలగించి తనవారిని ప్రతిష్ఠించెను. సైన్యములో గూడ అట్టి మార్పులు చేయుచున్నాడు. సైనికాధికార పదవులలో గూడ ఇప్పుడున్నవారికి బదులు క్రొత్తవారిని నియమించుచున్నాడు. స్పానిష్ మొరాకోకు హైకమిషనరుగానున్న జనరలు అసీనియో కాబనిల్లాస్ గారిని సర్వసైన్యాధికారికా నియమించెను. బాలరిక్ దీవులలోనున్న స్పెయినుసైన్యమునకు క్రొత్తసైన్యాధిపతిని నియమించెను. జనరల్ కిండెలిన్ గారి స్థానమును జనరల్ గాన్జెలస్ గారు ఆక్రమించుచున్నారు. కిండెలన్ గారు స్పెయినులో 4 వ ప్రాంతమునకు సేనాధిపతిగాను, స్పానిష్ మొరాకోలో ఇంతవరకు గవర్నరుగా పనిచేయుచున్న జనరల్ మిసరెల్ పాంటీగారు స్పెయినులో రెండవప్రాంతమునకు సైన్యాధిపతిగా నియమింపబడిరి.

ఫ్రాంకో తన పలుకుబడిని అధికారమును విస్తరించుకొని, జర్మనీ ఇటలీలతో స్పెయిను చేరి అని చెప్పినట్లు వినవలెనను సూనరుగారి మాట బదులు తనమాట స్పెయిను వినునట్లు చేయవలెనని ఊహించుచున్నారనియు, క్రొత్తనియామకముల ప్రయోజనమదియేననియు వార్తలు వచ్చెను.

జర్మనీ కోరికను ఫ్రాంకో అంగీకరించెనా?

కాని స్వతంత్ర ఫ్రెంచివార్తాసంఘము ఈక్రిందివార్తను ప్రకటించినది:—

"జర్మనీ ఆక్రమించిన ఫ్రాన్సుభాగములలో బోర్డో-సెంటు సెబాస్టియను రైలు మార్గముమీదుగా స్పెయినుకు ఎక్కువమంది జర్మను సైనికులను జేరవేయుటకు వీలులేదు. కనుక అనాక్రమిత ఫ్రాన్సుద్వారా పాన్ సెరగోసా రైలుమార్గము మీదుగా స్పెయినుకు జర్మనుసేనలను పంపనీయ వలసినదని జర్మనీ కొరెనని తెలియుచున్నది. అనాక్రమిత ఫ్రాన్సు ఇందు కొప్పుకొననిన వెంటనే స్పెయినుకు సేనలను పంపు నుద్దేశ్యము జర్మనీకున్నట్టు లేదు. జర్మను సేనలను రానిచ్చుటకు స్పెయిను ఒప్పుకొన్నదని అనాక్రమిత ఫ్రాన్సుకు నమ్మజెప్పుటకే జర్మనీ ఈ కోరిక తెలిపినది. పెటెయినుగారు జర్మనీ కోరికకు ఇంతవరకు ఒప్పుకొనలేదు.

పెటెయినుగారితో మాట్లాడి స్పెయినులో అనాక్రమిత ఫ్రాన్సు రాయబారియగు పియర్రేగారు స్పెయినుకు తిరిగివచ్చిరి.

ఫిలిప్పైను దీవులు జర్మనీకి రవాణా చేయరాదు

అమెరికా చట్టమును శాసించుట

వాషింగుటను, మే 12:—

ఫిలిప్పైను దీవులనుండి యుద్ధసామగ్రులను అక్షరాజ్యాలకు ఎగుమతిచేయరాదని నిషేధించుచు ఒకచట్టము అమెరికా ప్రభుత్వముచే తయారుచేయబడెను. అమెరికా శాసనసభ తాలూకు మిలిటరీ కమిటీ యీ చట్టమును ఆమోదించెను.

వాల్ పాపెక్ గారు

జర్మనీనుండి టర్కీకి వచ్చిరి

విచీ, మే 12:—

టర్కీలో జర్మను రాయబారియగు వాల్ పాపెక్ గారు జర్మనీ నుండి టర్కీకి తిరిగి వచ్చిరి.

ఇంగ్లండు ఓడల నష్టము

భర్తీచేయుటకు అమెరికా సహాయం

న్యూయార్కు, మే 12:—

ఇంతవరకు యింగ్లండు మిత్రదేశములు మొత్తం యెన్నిటన్నుల ఓడలను కోల్పోయెనో దానిలో నూటికి 80 వంతు టన్నుల ఓడలు అమెరికా సంయుక్తరాష్ట్రములలో తయారగుచున్నవి, తయారు కానున్నవి.

800 ఓడలు నిర్మితమగుచున్నవి.

వదివేల రూపాయల గడియారాలు ఉచితము.

ప్రతి సీసాతోగూడా రెండు ఫాన్సీ రిస్టువాచీల ఈనాము

"జాహరేహాన్సీ" అను పేరుగల మా ప్రసిద్ధమైన అసలు రిజిష్టర్డు ఔషధమును ఉపయోగించుటవల్ల శరీరము మీది వీప్రదేశముందలి వంద్రుకలైనా పరే బాధ లేశమాత్రమైన కలుగకుండానే ఎల్లప్పటికీ రాలిపోతాయి. సీసా ఖరీదు కేవలము రు 1-15-0 లు. ప్రతి సీసాతో గూడ రెండు ఫాన్సీ రిస్టువాచీలు ఈనాముగా పంపబడతాయి. పదియేండ్లు గ్యారంటీ. గారంటీపత్రములు ప్రతి సీసాతో గూడా పంపుతాము.

నోటు—వస్తువు పసందుకాకపోతే ఖరీదు వాపసుచేస్తాము. మూడు సీసాలమందు కొనేవారికి పోస్టుఖర్చులుండకపోవడమేకాక, 7 గడియారాలు ఉచితంగాపంపబడుతాయి.

SANYASI AYURVEDIC PHARMACY (A. P. M.) K. C. AMRITSAR.

ఇరాకు చర్య

రషియా తీవ్రవిమర్శ

హిట్లరుకు రషీదాలీగారిలో నమ్మకము పోయినది?

"ఇంగ్లండుతో కలహమునకు విదేశముల ప్రేరణయే కారణము"

లండన్, మే 12:—

ఇంగ్లండుతో పోట్లాటపెట్టుకొన్న ఇరాకు చర్యను రషియా రేడియో తీవ్రముగా నిరసించుచు, ఈచర్యకు కారణము విదేశముల ప్రేరణయే యని చెప్పెను.

ఇంగ్లండుకు ఇరాకుకు మధ్యవర్తిత్వము చేయుట కొప్పుకొన్న ఈజిప్టుకు, ఇరాకు ప్రధాని రషీదాలీగారు, అట్టి మధ్యవర్తిత్వము జరుగుటకు తామొప్పుకొనుచున్నట్లు ప్రత్యుత్తరము వ్రాయలేదు.

బ్రిటిషు విమానదాడులు

ఇరాకులో చాలా జిల్లాలలో రషీదాలీగారి సైనికులపై బ్రిటిషు విమానములు బాంబులు వేసినట్లు బ్రిటిషు విమానమంత్రి కార్యాలయము ప్రకటించెను.

టర్కీలో ఇరాకుమంత్రి

టర్కీలోనున్న ఇరాకుమంత్రి షయ్యూన్ షాకత్ గారు టర్కీలో మరి రెండు రోజులుండుటకు నిశ్చయించిరి.

రషీదాలీపట్ల హిట్లరుకోపము

జర్మనీ ముఖ్యపట్టణము బర్లినులోను పారీలోను ఉన్న జర్మను రేడియో స్టేషనులు గతవారము రషీదాలీగారిని పొగడుచు చాలా ప్రచారముచేసెను. కాని ఆదివారంరాత్రిమంచి వారిపేరెత్తుట గూడ మానివేసెను. విజయము సాధింపజాలని యతనిని తనకు సహాయకుడుగా చేర్చుకొనుట హిట్లరుకిష్టంలేదు. బ్రిటిషువారితో సాగించుచున్న పోరులో అపజయముల పాలగుచున్న రషీదాలీగారిపట్ల ఆకారణము చేతనే హిట్లరుకు గౌరవము తగ్గియుండును. జర్మనురేడియో ఆదివారమునుండి రషీదాలీగారి పేరెత్తకపోవుట కిదే కారణము.

బొంబాయి, మే 12:—

ఇరాకులో హబ్బానియా, బస్రాలనుండి బొంబాయికి కొనిరాబడిన బ్రిటిషుస్త్రీలు పిల్లలు, బాగ్దాదులోని భారతీయవర్తకులు క్షేమముగానున్నారని చెప్పిరి. బాగ్దాద్‌లో భారతీయవర్తకులు చాలమందియున్నారు.

డచ్ ఈస్టిండీస్ నిశ్చయము

ఆస్ట్రేలియాతో కలసి జపానుతో పోరును

సిడ్నీ, మే 12:—

లండను నుండి వచ్చిన హాలెండు విదేశాంగమంత్రి యగు డా॥ వాన్ క్లేఫెన్సుగారు ఆస్ట్రేలియాకు వచ్చిరి. వారిట్లు చెప్పిరి:—

"పసిఫిక్ ప్రాంతములో పోరాటము వచ్చుచో హాలెండు వలసరాజ్యమగు డచ్ ఈస్టిండీసు ఆస్ట్రేలియాతో కలసి యుద్ధము చేయును. ఆస్ట్రేలియా, డచ్ ఈస్టిండీస్, సమీపముననున్న దేశములు. జపాను ఈ రెంటిలో ఏదేశముపై దండెత్తినను రెండవ దేశమునకు గూడ ముప్పు కలుగును. బ్రిటిషు ప్రజల ధైర్యసాహసములను చూచిన తర్వాత ఇంగ్లండు యుద్ధములో విజయమందితీరునను విషయములో ఎవ్వరికి సందేహముండదు."

జర్మను విమానదాడి

లండను, మే 13:—

సోమవారం రాత్రి ఇంగ్లాండుపై జర్మనుల విమానదాడి అంత ఎక్కువగలేదు. కొద్ది బాంబులేపడినవి. తూర్పు ఆంగ్లియాయందు నగరాలలో పడినవి, ఎక్కువనష్టం కలుగలేదు. లండనులో కొంతసేపు హెచ్చరిక చేయబడెను. కాని బాంబులు పడలేదు.

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

(ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు)

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవని)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును.స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:— ఆయుర్వేదభూషణ సం. 6.

వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

12-5-41 సోమవారం

మొదలు

ఫాక్సుఫిలింస్‌వారి ఆంగ్లటాకీ

అకటావికటం

THE GORILLA

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు వార్తా ఫిల్ము చూపబడును.

నెరసిన వెంద్రుకలు

(గవర్నమెంటు రిజిష్టర్డు)

హానిలేని సువాసనగల "బిలేంద్రవెహాని" తలనూనె నెరసిన వెంద్రుకలను పోగొట్టి నలుపురంగుగా మార్చును. నమ్మకలేనిచో, రెట్టింపువెల వాపసు. కొద్దిగా నెరసిన జుట్టునకు వెల రు 2/- అధికముగా నుండిన రు 3/- అంతా నెరసిన రు 5/-లు. ఇది మెదడునకు, కండ్లకు టానిక్.

End Grey Hair Store, Po. Katrisarai, No. 40, (Gaya.)

తిరుచునాపల్లి జెయిలు

శ్రీ మంతెన వెంకట్రాజుగారు చూసివచ్చారు

మద్రాసు, మే 13:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులయిన శ్రీ మంతెన వెంకట్రాజుగారు తిరుచునాపల్లి వెళ్ళి శ్రీ ప్రకాశం, పట్టాభిరాజు, కల్లూరి సుబ్బారావు ప్రభృతులను చూచి నేటిఉదయం మద్రాసుకువచ్చారు. వారంతా అనారోగ్యంగా లేకపోయినా ఎండల మూలాన్ని కొంత సొక్కినట్లు కనిపిస్తున్నారనీ, అయినా సంతోషంగా, ఉత్సాహంగా ఉన్నారనీ చెప్పారు. నేటిరాత్రి మెయిలులో తెనాలి వెడుతున్నారు.

మదరాసు సత్యాగ్రహం

నేడు 21 మందికి శిక్షలు

మదరాసు, మే 13:—

నేడు మదరాసులో నిషిద్ధప్రాంతములందు 21 మంది సత్యాగ్రహంచేసిరి. వారిలో ఒకరు రెండవసారి సత్యాగ్రహంచేసినందున మూడు మాసములు కఠినశిక్ష ఒసంగబడెను. తక్కిన వారికి 1 నెల కఠినశిక్ష విధింపబడెను.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.